జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు
9440231967, 7989694528

రంగారెడ్డి | శుక్రవారం 17 అక్టోబర్ 2025 | సంపుటి : 15 | సంచిక : 263 | వెల: రూ.5 | పేజీలు: 08 | RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పుర్నిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

# దేశ ఆర్థిక విప్లవానికి
# ఏపీ కీలక ప్రాంతం



- కాంగ్రెస్ ప్రభుత్వాలు ఆంధ్రప్రదేశ్ ప్రగతిని నాశనం చేశాయి
- రైల్వే రంగంలో కొత్త యుగం ప్రారంభమైంది
- దేశపు తొలి అతిపెద్ద ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ కేంద్రం విశాఖలో ఏర్పాటు కాబోతోంది
- సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ నాయకత్వంలో అభివృద్ధి దిశగా రాష్ట్రం
- కర్నూలు బహిరంగ సభలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ

**కర్నూలు**

దేశ ఆర్థిక విప్లవానికి ఆంధ్రప్రదేశ్ ఓ కీలక ప్రాంతంగా ఉందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. కర్నూలు శివారులోని నన్నూరు వద్ద 'సూపర్ జీఎస్టీ.. సూపర్ సేవింగ్స్' పేరుతో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రధాని మాట్లాడుతూ.. శ్రీకాకుళం నుంచి అంగుల్ వరకూ గ్యాస్ పైప్ లైన్ ను జాతికి అంకితం చేశాం. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నాయకత్వంలో రాష్ట్రం వేగంగా అభివద్ధి దిశగా నడుస్తోంది. 20 వేల సిలిండర్ల సామర్థ్యంతో ఇండేన్ బాటిలింగ్ ప్లాంట్‌ను చిత్తూరులో ప్రారంభించాం. మల్టీమోడల్ ఇన్ఫ్రా ప్రాజెక్టులతో కనెక్టివిటీ పెంచుతున్నాం. సబ్బవరం నుంచి షీలా నగర్ వరకూ కొత్త హైవేతో కనెక్టివిటీ పెరిగింది. రైల్వే రంగంలో కొత్త యుగం ప్రారంభమైంది... ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు అందేలా ప్రాజెక్టులను ప్రారంభించుకున్నాం. వికసిత్ భారత్ 2047 - మిగతా3లో



## జిఎస్టీ సంస్కరణలతో రాష్ట్రప్రజలకు
## రూ.8వేల కోట్ల లబ్ధి

ఆంధ్రప్రదేశ్ కు అన్నివిధాలా ప్రధాని మోడీ సహకారం

డబుల్ ఇంజన్ బుల్లెట్ ట్రైన్ తో ఎపిలో అభివృద్ధి పరుగులు

కర్నూలు సూపర్ జిఎస్ టి - సూపర్ సేవింగ్స్ సభలో మంత్రి లోకేష్

**కర్నూలు**

ఆంధ్రప్రదేశ్ అన్నా, ఇక్కడి ప్రజలు అన్నా ప్రధాని మోడీజీకి అపారమైన ప్రేమ. 16నెలల్లో నాలుగుసార్లు రాష్ట్రానికి వచ్చారు, మనం అడిగిన అన్ని కోరికలు తీరుస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో నంబర్ 1 కావాలంటే ప్రభుత్వ కొనసాగింపు చాలా అవసరం. గుజరాత్ లో ప్రభుత్వ కొనసాగింపు వల్లే ఆ రాష్ట్రం అభివృద్ధి చెందిందని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ అన్నారు. సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్స్ వేడుకల్లో భాగంగా కర్నూలు జిల్లా ఓర్వకల్లు మండలం నన్నూరు చెక్ పోస్టు సమీపంలో జరిగిన బహిరంగ సభలో - మిగతా3లో



## మావోయిస్టు పార్టీకి
## మరో ఎదురుదెబ్బ

- మరో 140 మంది లొంగు'బాట'
- నక్సలైట్లందరూ లొంగిపోవడానికి 70కి పైగా ఆయుధాలను తీసుకువస్తున్నట్లు సమాచారం
- భైరామ్‌గఢ్ నుండి ఇంద్రావతి నదిపై ఉన్న ఉస్పారి ఘాట్ వరకు భద్రతా దళాలు గట్టి భద్రతను మోహరించాయి
- ఉస్పారి ఘాట్ మార్గంలో బయటి వ్యక్తులెవరినీ ప్రయాణించడానికి అనుమతించడం లేదు.



## లాలూకు రాహుల్ ఫోన్..
## సీట్ల ఒప్పందంపై మంతనాలు

- పోటీ విషయంలో ఒక ఒప్పందాన్ని ఖరారు చేయాలని ఇరు పార్టీలు లక్ష్యంగా పెట్టుకున్నాయని సమాచారం.
- బీహార్ ఎన్నికలకు సంబంధించి మొదటి దశ నామినేషన్లు ఇప్పటికే ప్రారంభమయ్యాయి
- అయినప్పటికీ కీలక మిత్రపక్షాలైన ఆర్జేడీ, కాంగ్రెస్ మధ్య ఇంతవరకూ సీట్ల కేటాయింపు విషయంలో ఏకాభిప్రాయం కుదరలేదు.



## వెనెజువెలాలో సీఐఏ రహస్య ఆపరేషన్‌కు ట్రంప్ గ్రీన్ సిగ్నల్!

- వెనెజువెలా నుంచి పెద్ద మొత్తంలో మాదకద్రవ్యాలు వస్తున్నాయి
- సముద్రం ద్వారా వస్తున్న వాటిని అడ్డుకోవడంతో పాటు ఆ దేశ ప్రజలు ఇక్కడ నేరాలకు పాల్పడి యూఎస్ జైళ్లలో ఉంటున్నారు
- మాదక ద్రవ్యాలు రావడంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మొదటి నుంచి ఆగ్రహం వ్యక్తంచేస్తున్న సంగతి తెలిసిందే.



## నక్సలిజంపై పోరులో
## ఇది గుర్తుంచుకోదగ్గ రోజు

- రెండు రోజుల వ్యవధిలో 258 మంది మావోయిస్టులు లొంగిపోయారు
- భారత రాజ్యాంగంపై తమ విశ్వాసాన్ని ప్రకటిస్తూ హింసను త్యజించాలనే వీరి నిర్ణయాన్ని అభినందిస్తున్నాం
- నక్సలిజం మార్గంలో ఇంకా కొనసాగుతున్న వారు తమ ఆయుధాలను విడిచిపెట్టి ప్రధాన స్రవంతిలో చేరాలి
- హోంమంత్రి అమిత్ షా

# రాయలసీమకు
# హైకోర్టు బెంచ్!

- కేంద్ర సహకారంతో రాష్ట్రానికి అత్యధిక పెట్టుబడులు
- సూపర్ జీఎస్టీ- సూపర్ సేవింగ్స్ బహిరంగ సభలో సీఎం చంద్రబాబు
- రూ.13,429 కోట్ల విలువైన ప్రాజెక్టులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు



**కర్నూలు**

రాయలసీమకు త్వరలో హైకోర్టు బెంచ్ రానుందని సీఎం చంద్రబాబు నాయుడు వెల్లడించారు. గురువారం కర్నూలులో ఏర్పాటు చేసిన సూపర్ జీఎస్టీ %-% సూపర్ సేవింగ్స్, బచత్ ఉత్సవ్ బహిరంగ సభలో సీఎం మాట్లాడుతూ.. జీఎస్టీ 2.0 సంస్కరణలతో దేశ ప్రగతి వేగాన్ని పెంచటంలో ప్రధాని మోదీ కీలక నిర్ణయం తీసుకున్నారని సీఎం ప్రశంసించారు. తాను చూసిన ప్రధానుల్లో మోదీ అత్యంత ప్రగతిశీల నేత అని అన్నారు. దేశ అభివద్ధి కోసం ఆయన కీలకమైన సంస్కరణలు తీసుకువచ్చారని తద్వారా ప్రపంచవ్యాప్తంగా భారత్ అగ్రస్థానానికి చేరుకుంటోందని అన్నారు. 11 ఏళ్ల క్రితం 11వ స్థానంలో ఉన్న భారతదేశం ప్రధాని మోదీ సంకల్పంతో ఇప్పుడు 4వ స్థానానికి చేరిందని... వికసిత్ భారత్ లక్ష్యంలో భాగంగా 2047కు దేశం సూపర్ పవర్ గా మారుతుందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. - మిగతా3లో

## కూటమి ప్రభుత్వం 15 ఏళ్లు
# స్థిరంగా కొనసాగాలి




ప్రధానమంత్రి మోదీ నిర్ణయంతో ప్రతి కుటుంబానికి ఏడాదికి రూ.20 వేల ప్రయోజనం

కర్నూలు బహిరంగ సభలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్

**కర్నూలు**

కూటమి ప్రభుత్వం 15 ఏళ్లు స్థిరంగా కొనసాగాలని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆకాంక్షించారు. గురువారం కర్నూలులో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ.. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గారి నిర్ణయంతో ప్రతి కుటుంబానికి ఏడాదికి రూ.20 వేల ప్రయోజనం కలిగింది. ఆత్మ నిర్భర భారత్ తో దేశాన్ని ప్రపంచ పటంలో నిలిపిన నాయకుడు మోదీ. పెట్టుబడులు రావాలంటే ప్రభుత్వాలపై నమ్మకం ఉండాలి. 'దేశంలో పన్నుల భారం పెరగడమే తప్ప ఎప్పుడూ తగ్గిన దాఖలాలు ఉండవు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తీసుకువచ్చిన జీఎస్టీ 2.0 సంస్కరణతో పేదలు, సామాన్యులకు పెద్ద ఎత్తున ప్రయోజనం కలుగుతుంది.




## భారత ఆర్థిక వ్యవస్థకు మా చమురు చాలా ముఖ్యం

- ట్రంప్ వ్యాఖ్యలపై రష్యా రెస్పాన్స్
- రష్యా డిస్కౌంట్‌పై భారత్‌కు చమురు ఎగుమతి చేస్తున్నది
- దాంతో ఆ దేశానికి ఆర్థికంగా ఎంతో ప్రయోజనం చేకూరుతున్నది
- రష్యా నుంచి భారత్ చమురు కొనుగోలు చేయడంతో ఉక్రెయిన్‌తో యుద్ధానికి రష్యా సాయపడినట్లు అవుతుంది


# గుజరాత్ మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణ

- గుజరాత్ మంత్రులంతా రాజీనామా..
- శుక్రవారం ఉదయం 11.30 గంటలకు గుజరాత్ కొత్త మంత్రివర్గం ఏర్పడనున్నది
- కేంద్ర హోంమంత్రి అమిత్ షా, బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా సమక్షంలో గాంధీనగర్‌లోని మహాత్మా మందిర్‌లో కొత్త మంత్రివర్గం ప్రమాణ స్వీకారం చేయనున్నది



# నక్సలిజంపై పోరులో ఇది గుర్తుంచుకోదగ్గ రోజు

నక్సలిజంపై పోరులో ఇది గుర్తుంచుకోదగిన రోజు అని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు. మావోయిస్టు పార్టీ కి దశాబ్దాలపాటు అత్యంత కీలకనేతగా వ్యవహరించిన మల్లోజుల వేణుగోపాల్‌రావు బుధవారం మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ ముందు లొంగిపోయిన మరుసటి రోజే మరో 170 మంది మావోయిస్టులు ఛత్తీస్‌గఢ్ లో సరెండర్ అయ్యారు. ఈ విషయాన్ని చెబుతూ అమిత్ షా పై వ్యాఖ్యలు చేశారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్'లో సుదీర్ఘ పోస్టు పెట్టారు. బుధవారం ఛత్తీస్‌గఢ్‌లో 27మంది, మహారాష్ట్రలో 61 మంది జనజీవన స్రవంతిలోకి వచ్చిన విషయాన్ని ప్రస్తావించారు. గత రెండు రోజుల వ్యవధిలో 258 మంది మావోయిస్టులు లొంగిపోయారని తెలిపారు. భారత రాజ్యాంగంపై తమ విశ్వాసాన్ని ప్రకటిస్తూ హింసను త్యజించాలనే వీరి నిర్ణయాన్ని అభినందిస్తున్నట్లు అమిత్ షా పేర్కొన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం వామపక్ష



తీవ్రవాదాన్ని అంతం చేసేందుకు చేస్తున్న ప్రయత్నాల ఫలితాలను ఇది ప్రతిబింబిస్తుందన్నారు. తమ విధానం స్పష్టంగా ఉందన్న అమిత్ షా.. లొంగిపోయేవారిని స్వాగతిస్తామని, ఇంకా తుపాకీ కొనసాగించాలనుకొనే వారు మాత్రం భద్రతా దళాల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. నక్సలిజం మార్గంలో ఇంకా కొనసాగుతున్న వారు తమ ఆయుధాలను విడిచిపెట్టి ప్రధాన స్రవంతిలో చేరాలని మరోసారి విజ్ఞప్తి చేశారు. 2026 మార్చి 31 నాటికి నక్సలిజాన్ని సమూలంగా నిర్మూలించేందుకు తాము కట్టుబడి ఉన్నామని అమిత్ షా పునరుద్ఘాటించారు. ఒకప్పుడు వామపక్ష తీవ్రవాద స్థావరాలుగా ఉన్న ఛత్తీస్‌గఢ్‌లోని అబూజ్‌మడ్, ఉత్తర బస్తర్‌లు విముక్తి పొందిన ప్రాంతాలుగా ప్రకటించడం సంతోషదాయకమని తెలిపారు. ఇప్పుడు దక్షిణ బస్తర్‌లో నక్సలిజం ఉందని, దాన్ని భద్రతాదళాలు త్వరలో తుడిచిపెడతాయని పేర్కొన్నారు. కాగా ఛత్తీస్‌గఢ్‌లో బీజేపీ సర్కార్ ఏర్పాడిన తర్వాత జనవరి 2024 నుంచి 2,100 మంది మావోయిస్టులు లొంగిపోగా.. 1785మందిని అరెస్టు చేసినట్లు తెలిపారు. మరో 477 మంది ఎన్‌కౌంటర్‌లలో మరణించారని చెప్పారు.

# లాలూకు రాహుల్ ఫోన్.. సీట్ల ఒప్పందంపై మంతనాలు

**న్యూఢిల్లీ:** బీహార్‌లో నవంబర్‌లో జరగనున్న ఎన్నికలకు సమయం సమీపిస్తుండటంతో రాజకీయపార్టీల్లో సందడి నెలకొంది. ఈ నేపథ్యంలో ప్రతిపక్ష కూటమిలో సీట్ల కేటాయింపు చర్చల్లో ప్రతిష్టంభన నెలకొంది. దీనిని పరిష్కరించేందుకు కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, మల్లికార్జున్ ఖర్గే గురువారం రాష్ట్రీయ జనతాదళ్ (ఆర్జేడీ) అధినేత లాలూ ప్రసాద్ యాదవ్‌తో నేరుగా మాట్లాడారని పార్టీ వర్గాలు తెలిపాయి. పోటీ విషయంలో ఒక ఒప్పందాన్ని ఖరారు చేయాలని ఇరు పార్టీలు లక్ష్యంగా పెట్టుకున్నాయని సమాచారం. బీహార్ ఎన్నికలకు సంబంధించి మొదటి దశ నామినేషన్లు ఇప్పటికే ప్రారంభమయ్యాయి. అయినప్పటికీ కీలక మిత్రపక్షాలైన ఆర్జేడీ, కాంగ్రెస్ మధ్య ఇంతవరకూ సీట్ల కేటాయింపు విషయంలో ఏకాభిప్రాయం కుదరలేదు. తొలుత ఆర్జేడీ తన మిత్రపక్షం కాంగ్రెస్‌కు 52 సీట్లు ఇచ్చింది. అయితే దానిని కాంగ్రెస్ తిరస్కరించింది. కనీసం 60 నియోజక వర్గాలు కావాలని పట్టుపట్టింది. ఈ నేపథ్యంలో రాష్ట్ర స్థాయి కాంగ్రెస్ నేతలు- ఆర్జేడీ మధ్య చర్చలు నిలిచిపోయినట్లు సమాచారం. దీంతో రెండు పార్టీల జాతీయ నాయకత్వం సీట్ల ప?త్రిష్టంభనను తొలగించేందుకు రంగంలోకి దిగింది.




అయితే ఆర్జేడీ నేతలు కాంగ్రెస్ 61 సీట్ల డిమాండ్‌ను నెరవేర్చడానికి ముందుకు వచ్చినప్పటికీ, కాంగ్రెస్ పట్టుబట్టిన కొన్ని కీలక నియోజకవర్గాలపై విభేదాలు మొదలయ్యాయని సమాచారం. నర్కటియగంజ్, వాసాలిగంజ్, కహల్గావ్ స్థానాలలో పోటీ విషయంలో ఆర్జేడీ, కాంగ్రెస్ మధ్య ఏకాభిప్రాయం కుదరలేదని తెలుస్తోంది. చైన్పూర్, బచ్వారాలలో ఇదే పరిస్థితి నెలకొన్నదని సమాచారం. కాగా రాహుల్ గాంధీ తాను చేపట్టిన ఓటరు అధికార్ యాత్ర రాష్ట్రంలో తమకు అవకాశాలను పెంచుతుందని నమ్ముతూ మరిన్ని సీట్లు కోరుతున్నారని తెలుస్తోంది. మీడియాకు ?ప్రాథమికంగా తెలిసిన సమాచారం ప్రకారం కాంగ్రెస్ 61 సీట్లతో సరిపెట్టుకునేందుకు అంగీకరించింది. ఇది 2020లో పోటీ చేసిన 70 సీట్ల కంటే తొమ్మిది సీట్లు తక్కువ. ఆ సమయంలో కాంగ్రెస్ 19 సీట్లను మాత్రమే గెలుచుకుంది. నాటి ఎ?న్నికల్లో ఆర్జేడీ 144 స్థానాల్లో పోటీ చేయగా, 75 మంది అభ్యర్థులు గెలిచారు. ఇదిలా ఉండగా సీట్ల కేటాయింపు ఇంకా జరగకముందే బుధవారం రాత్రి కాంగ్రెస్ తమ అభ్యర్థుల తొలి జాబితాను ప్రకటించిది. ఆర్జేడీ నేత తేజస్వీ యాదవ్ బుధవారం రాఘోపూర్ అసెంబ్లీ స్థానం నుండి నామినేషన్ దాఖలు చేసిన అనంతరం కాంగ్రెస్ తమ అభ్యర్థులను తొలి జాబితాను ప్రకటించడం గమనార్హం.

## భారత ఆర్థిక వ్యవస్థకు మా చమురు చాలా ముఖ్యం..



భారతదేశం ఇంకా ఎంతోకాలం రష్యా నుంచి చమురు దిగుమతి చేసుకోబోదని, ఈ విషయంలో భారత ప్రధాని నరేంద్ర మోదీ తనకు హామీ ఇచ్చారని తాజాగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన వ్యాఖ్యలపై రష్యా స్పందించింది. భారత ఆర్థిక వ్యవస్థకు రష్యా చమురు ఎంతో ముఖ్యమని రష్యా విదేశాంగ శాఖ వ్యాఖ్యానించింది. రష్యా డిస్కౌంట్‌పై భారత్‌కు చమురు ఎగుమతి చేస్తున్నదని, దాంతో ఆ దేశానికి ఆర్థికంగా ఎంతో ప్రయోజనం చేకూరుతున్నదని అన్నారు. కాగా రష్యా చమురు దిగుమతి చేసుకుంటుం దన్న కారణంగా ట్రంప్ భారత్‌పై భారీగా సుంకాలు విధించారు. రష్యా నుంచి భారత్ చమురు కొనుగోలు చేయడంతో ఉక్రెయిన్‌తో యుద్ధానికి రష్యా సాయపడినట్లు అవుతుందని, కాబట్టి రష్యా చమురును కొనుగోలు చేయడం మానుకోవాలని అమెరికా హెచ్చరిస్తూ వచ్చింది. అయితే అమెరికా హెచ్చరికలను భారత్ పట్టించుకోకపోవడంతో అదనపు సుంకాలు వేసింది. తాజాగా రష్యా నుంచి చమురు కొనుగోలు నిలిపేస్తానని మోదీ హామీ ఇచ్చినట్లు ట్రంప్ చెప్పడం చర్చనీయాంశమైంది.

# వెనెజువెలాలో సీఐఏ రహస్య ఆపరేషన్‌కు ట్రంప్ గ్రీన్ సిగ్నల్!

అమెరికాలోకి అక్రమంగా మాదక ద్రవ్యాలు రావడంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మొదటి నుంచి ఆగ్రహం వ్యక్తంచేస్తున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే కరేబియన్ సముద్రంలో మాదక ద్రవ్యాల అక్రమ రవాణా పడవలపై ఇటీవల అమెరికా సైన్యం పలుమార్లు దాడులు చేసింది. ఈ నేపథ్యంలో ట్రంప్ కీలక విషయం బయటపెట్టారు. వెనెజువెలా లో రహస్య కార్యకలాపాలు నిర్వహించేందుకు తాను సీఐఏకి అధికారికంగా అనుమతిచ్చినట్లు తెలిపారు. బుధవారం ఓవెల్ కార్యాలయంలో మాట్లాడుతూ ఈ నిర్ణయం ఎందుకు తీసుకున్నారనే దానిపై స్పష్టతనిచ్చారు. వెనెజువెలా నుంచి పెద్ద మొత్తంలో మాదకద్రవ్యాలు వస్తున్నాయన్నారు. సముద్రం ద్వారా వస్తున్న వాటిని అడ్డుకోవడంతో పాటు ఆ దేశ ప్రజలు ఇక్కడ నేరాలకు పాల్పడి యూఎస్ జైళ్లలో ఉంటున్నారన్నారు. ఈ క్రమంలో వారు మరిన్ని దాడులకు ప్రణాళికలు చేస్తున్నట్లు తెలిపారు. ఇక, వెనెజువెలా అధ్యక్షుడు నికోలస్ మదురోపై చర్యలు తీసుకొనే అధికారం సీఐఏకు ఉందా అనే ప్రశ్నకు స్పందించేందుకు ట్రంప్ నిరాకరించారు. ట్రంప్ ప్రకటనకు ముందే ది న్యూయార్క్ టైమ్స్ ఈ విషయాన్ని వెల్లడించింది. ట్రంప్ చర్యలను డెమోక్రటిక్ సెనెటర్ జీన్ షాహీన్ తప్పుబట్టారు. మాదక ద్రవ్యాలపై కఠిన చర్యలకు తాను మద్దతిస్తానన్నారు.



కానీ, కాంగ్రెస్ అనుమతి తీసుకోకుండా ఆ దేశంలో రహస్య కార్యకలాపాల కోసం సీఐఏకు అధికారం ఇవ్వడంతో పాటు పడవలపై దాడులు చేయించడం సరికాదన్నారు. ట్రంప్ పరిపాలన అమెరికాను మరొక సంఘర్షణలోకి నడిపిస్తోందని ఆందోళన వ్యక్తంచేశారు. వెనెజువెలా ముఠాల నుంచి మాదక ద్రవ్యాలు అమెరికాను ముంచెత్తుతున్నాయని ట్రంప్ మొదటినుంచి చెబుతున్నారు. ఆ ముఠాలను అంతం చేసేందుకు ఇటీవల సైన్యాన్ని రంగంలోకి దింపారు. కరేబియన్ సముద్రంలో భారీ యుద్ధ నౌకలు, జలాంతర్గాములు, అత్యాధునిక ఫైటర్‌జెట్‌లను మోహరించారు. ఇప్పటివరకు యూఎస్ దళాలు ఐదు పడవలను ధ్వంసం చేశాయి. తమ దళాలు జరిపిన దాడుల్లో పలువురు మరణించారంటూ ట్రంప్ స్వయంగా పేర్కొన్నారు.

## దెబ్బకు పరార్.. పాక్ సైనికుల దుస్తులను బహిరంగంగా ప్రదర్శించిన తాలిబన్లు

**న్యూఢిల్లీ :** అఫ్ఘానిస్థాన్‌లో తాలిబన్లు పాలనా పగ్గాలు చేపట్టిన తర్వాత ఆ దేశ విదేశాంగ మంత్రి తొలిసారిగా భారత్‌లో పర్యటించారు. దీంతో ఇరు దేశాల మధ్య సంబంధాలు మళ్లీ పునరుద్ధరించాయి. అయితే దీనిపై దాయాది పాకిస్థాన్ తన అక్కసును వెళ్లగక్కింది. తాలిబన్లు భారత్‌కు దగ్గరవుతుండటంతో ఆగ్రహించిన పాక్ పాలకులు తమ సైన్యాన్ని ఉసిగొల్పారు. అఫ్ఘాన్‌లోని కాందహార్ ప్రావిన్సు, పాక్‌లోని బలోచిస్థాన్ ప్రాంతం మధ్య ఉన్న కీలక సరిహద్దు జిల్లా స్పిన్ బోల్డక్‌లో మంగళవారం అర్ధరాత్రి పాక్ సైనికులు దాడులకు పాల్పడ్డారు. దీంతో 15 మంది మరణించగా, 100 మందికిపైగా గాయపడ్డారని అఫ్ఘాన్ పాలకులు ప్రకటించారు.దీనికి ప్రతిగా తాలిబన్ బలగాలు పాక్ సైనికులపై దాడులకు దిగాయి. పాకిస్థాన్‌లోని చమన్ జిల్లా, అఫ్ఘాన్‌లోని బోల్డక్ జిల్లాలో ఉభయ దేశాలకు చెందిన సైనిక దళాలు పరస్పరం కాల్పులు జరుపుకున్నారు. మరోవైపు స్పిన్ బోల్డక్‌లో తమ సైనిక స్థావరాలపై దాడి చేసేందుకు పాక్ సైన్యం ఉపయోగించిన యుద్ధ ట్యాంకును స్వాధీనం చేసుకున్న తాలిబన్ బలగాలు, పాక్ సైనిక ఔట్‌పోస్టుపై మెరుపు దాడి చేసినట్లు వార్తలు వచ్చాయి. ఈ సందర్భంగా పాక్ సైనికులు పరారైనట్లు, కొంత మందిని బంధించినట్లు, భారీగా ఆయుధాలు, ఆహార పదార్థాలను స్వాదీనం చేసుకున్నట్లు మీడియా కథనాలు పేర్కొన్నాయి.తాజాగా ఆ వార్తలు నిజమేనని, తమ దెబ్బకు పాక్ సైనికులు పరారయ్యారని తాలిబన్ సైన్యం నిరూపించింది. తాము స్వాధీనం చేసుకున్న ఆయుధాలు, ఆహార పదార్థాలు, పాక్ సైనికుల దుస్తులు, ఇతర సామాగ్రిని అఫ్ఘాన్ సైనికులు నంగర్‌హార్ ప్రావిన్స్‌లో బహిరంగంగా ప్రదర్శించారు. పాక్ సైనికుల ప్యాంట్లను ప్రదర్శిస్తూ.. ఆ దేశానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ దృష్యాలను అఫ్ఘానిస్థాన్‌లోని బీబీసీ జర్నలిస్టు దౌద్ జున్బిష్ సోషల్ మీడియాలో షేర్ చేశారు. ఈ సందర్భంగా పాక్ సైన్యం విడిచిపెట్టిన అవుట్‌పోస్టుల వద్ద నుంచి స్వాధీనం చేసుకున్న ప్యాంట్‌లను తాలిబాన్ ప్రదర్శిస్తున్నదని ఆయన రాసుకొచ్చారు.


## గుజరాత్‌లోని అహ్మదాబాద్ వేదికగా 2030 కామన్‌వెల్త్ క్రీడలు

### విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్

**న్యూఢిల్లీ :** గుజరాత్‌లోని అహ్మదాబాద్ వేదికగా 2030 కామన్‌వెల్త్ క్రీడలు జరగనున్నాయి. విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ ఇవాళ ఈ విషయాన్ని వెల్లడించారు. ఆయన తన ఎక్స్ అకౌంట్ వేదికగా ఈ అంశాన్ని ప్రకటించారు. 2030లో జరిగే కామన్‌వెల్త్ క్రీడలకు భారత్ ఆతిథ్యం ఇవ్వనున్నట్లు మంత్రి స్పష్టం చేశారు. ఇది భారత దేశానికి, గుజరాత్‌కు గర్వకారణమన్నారు. ప్రపంచ స్థాయి మౌళిక సదుపాయాల కల్పనకు, క్రీడా టాలెంట్‌ను వెలికి తీసేందుకు ప్రధాని మోదీ విజన్ నిదర్శనంగా పనిచేస్తుందన్నారు. అయితే 2036లో ఒలింపిక్స్ క్రీడలు నిర్వహించాలనుకుంటున్న భారత్‌కు.. కామన్‌వెల్త్ క్రీడల నిర్వహణ ఓ ప్లాట్‌ఫామ్‌గా నిలిచే అవకాశం ఉన్నది. నవంబర్ 26వ తేదీన స్కాట్‌లాండ్‌లోని గ్లాస్‌గోవ్‌లో జరగనున్న జనరల్ అసెంబ్లీ సమావేశాల్లో అహ్మదాబాద్ అంశాన్ని పరిశీలించనున్నారు.భారత్ 2010లో ఢిల్లీ వేదికగా కామన్‌వెల్త్ క్రీడలను నిర్వహించింది. అయితే ఆ క్రీడలపై తీవ్ర ఆరోపణలు వచ్చాయి. సరైన ప్లానింగ్ జరగలేదన్నారు. మౌళిక సదుపాయాల కల్పనలో జాప్యం జరిగిందన్నారు. అవినీతి ఆరోపణలు కూడా వచ్చాయి.

## గుజరాత్ మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణ

**అహ్మదాబాద్:** గుజరాత్ మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణ శుక్రవారం జరుగనున్నది. ఈ నేపథ్యంలో ఆ రాష్ట్ర మంత్రులంతా గురువారం రాజీనామా చేశారు. ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్ మాత్రమే రాజీమానా చేయలేదు. మంత్రివర్గంలో ఏకైక సభ్యుడిగా ఆయన కొనసాగుతున్నారు. గురువారం సాయంత్రం సీఎం నివాసంలో కీలక సమావేశం జరిగింది. బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి సునీల్ బన్సాల్, సీఎం భూపేంద్ర పటేల్ పాల్గొన్నారు. మంత్రులందరిని వ్యక్తిగతంగా వారు కలిశారు. కేంద్ర నాయకత్వం నిర్ణయాన్ని వివరించి వారి నుంచి రాజీనామాలు స్వీకరించారు. కాగా, సీఎం భూపేంద్ర పటేల్ ఈ రాత్రికి గవర్నర్ ఆచార్య దేవవ్రత్‌ను కలువనున్నారు. మంత్రుల రాజీనామాలను అధికారికంగా సమర్పిస్తారు. శుక్రవారం ఉదయం 11.30 గంటలకు గుజరాత్ కొత్త మంత్రివర్గం ఏర్పడనున్నది. కేంద్ర హోంమంత్రి అమిత్ షా, బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా సమక్షంలో గాంధీనగర్‌లోని మహాత్మా మందిర్‌లో కొత్త మంత్రివర్గం ప్రమాణ స్వీకారం చేయనున్నది. మరోవైపు ఐదారు మంది మంత్రులకు కొత్త మంత్రివర్గంలో చోటు దక్కనున్నట్లు తెలుస్తున్నది. మిగిలిన పదవులను కొత్తవారితో భర్తీ చేయనున్నారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికలకు ముందు కుల, ప్రాంతీయ ప్రాతినిధ్యాన్ని సమతుల్యం చేయడం, ప్రభుత్వంలో కొత్త శక్తిని నింపేందుకు బీజేపీ విస్తృత వ్యూహంలో భాగంగా మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణ చేపడుతున్నట్లు బీజేపీ వర్గాలు వెల్లడించాయి.




## మావోయిస్టు పార్టీకి మరో ఎదురుదెబ్బ



**బీజాపూర్:** మావోయిస్టుల లొంగుబాటు పరంపర కొనసాగుతోంది. ఆ పార్టీ అగ్రనేత మల్లోజుల వేణుగోపాల్ రావు అలియాస్ అభయ్ మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ ఎదుట బుధవారం లొంగిపోగా... అదే బాటలో మరో అగ్రనేత, కేంద్ర కమిటీ సభ్యుడు తక్కళ్లపల్లి వాసుదేవరావు అలియాస్ ఆశన్న కూడా ఇవాళ లొంగిపోయారు. ఈ క్రమంలో ఛత్తీస్‌గఢ్‌లో సీనియర్ నాయకులు రూపేష్, రనిత సహా 140 మంది మావోయిస్టులు లొంగిపోయేందుకు సిద్ధమయ్యారు. కేంద్ర కమిటీ సభ్యుడు రూపేష్, మాడ్ డివిజన్ కార్యదర్శి రనిత, ఇద్దరు %ణఖ్గాజ% సభ్యులు, 15 మంది %ణఎజ% సభ్యులు సహా మొత్తం 140 మంది మావోయిస్టులు లొంగిపోవడానికి భైరామ్‌గఢ్ వైపు వెళుతున్నారు. వారు ఇంద్రావతి నది అవతలి వైపుకు చేరుకుంటారు. నక్సలైట్లందరూ లొంగిపోవడానికి 70కి పైగా ఆయుధాలను తీసుకువస్తున్నట్లు సమాచారం. భైరామ్‌గఢ్ నుండి ఇంద్రావతి నదిపై ఉన్న ఉస్పారి ఘాట్ వరకు భద్రతా దళాలు గట్టి భద్రతను మోహరించాయి. ఉస్పారి ఘాట్ మార్గంలో బయటి వ్యక్తులెవరినీ ప్రయాణించడానికి అనుమతించడం లేదు. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన వరుస ఆపరేషన్‌లతో మావోయిస్టులకు దెబ్బ మీద దెబ్బ తగులుతోంది. లొంగుపోక తప్పడం లేదు. కేంద్రంతో చర్చలు జరపాలని పదే పదే యత్నించినా అది విఫలం కావడంతో ఇక లొంగుబాటు ఒక్కటే సరైన మార్గమని ఎంచుకున్న వందల సంఖ్యలో మావోయిస్టులు.. జన జీవన స్రవంతిలోకి వచ్చేస్తున్నారు. గత రెండు రోజులుగా అగ్రనేతలతో సహా 283 మంది మావోయిస్టులు తాము చేతపట్టిన తుపాకులను, నమ్ముకున్న అడవుల్ని వదిలి సాధారణ జీవితం గడపడానికి సిద్ధమవుతున్నారు.

## బావిలో చనిపోయిన పావురాలు.. కలుషిత నీరు తాగి 60 మందికి అస్వస్థత

**భోపాల్:** చనిపోయిన పావురాలు బావిలో కనిపించాయి. దీంతో కలుషితమైన ఆ బావిలోని నీటిని తాగి 60 మంది అస్వస్థతకు గురయ్యారు. ఈ నేపథ్యంలో ఆ గ్రామంలో ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు చేసి చికిత్స అందిస్తున్నారు. మధ్యప్రదేశ్‌లోని చింద్వారా జిల్లాలో ఈ సంఘటన జరిగింది. రాజోలా గ్రామంలోని బావిలో నాలుగు పావురాల కళేబరాలు కనిపించాయి. దీని వల్ల అందులోని నీరు కలుషితమైంది. కాగా, ఆ బావిలోని నీటిని రాజోలా గ్రామస్తులకు సరఫరా చేశారు. ఈ నేపథ్యంలో ఆ గ్రామంలోని 150 కుటుంబాల్లో 60 మంది వాంతులు, విరేచనాలతో అస్వస్థత చెందారు. ఈ విషయం తెలిసి అధికారులు వెంటనే స్పందించారు. ఆ గ్రామానికి చేరుకున్నారు. ప్రభుత్వ పాఠశాలలో ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. 120 మంది రోగులకు మందులు అందజేశారు. మరోవైపు ఆ బావిలో చనిపోయిన నాలుగు పావురాలను గుర్తించినట్లు సబ్ డివిజనల్ మేజిస్ట్రేట్ హేమకరణ్ ధ్రువే తెలిపారు. ఆ బావి నుంచి నీటి నమూనాలు సేకరించగా కలుషితమైనట్లు తేలిందని చెప్పారు. వెంటనే ఆ బావిని మూసివేసినట్లు తెలిపారు. బావిలోని నీటిని మారుస్తామని అన్నారు. నిర్లక్ష్యం వహించిన గ్రామ పంచాయతీ కార్యదర్శి, పంపు ఆపరేటర్లపై చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. వైద్య శిబిరాన్ని మరో రెండు రోజులు కొనసాగిస్తామని వెల్లడించారు. కాగా, ఇదే చింద్వారా జిల్లాలోని పలు గ్రామాల్లో ఇటీవల కోల్డ్‌రిఫ్ దగ్గు మందు వల్ల కిడ్నీలు పాడవటంతో 20 మందికిపైగా పిల్లలు మరణించారు. ఈ సంఘటన దేశవ్యాప్తంగా కలకలం రేపింది.



# చిత్తడి నేలల గుర్తింపు... సంరక్షణతో పర్యాటక అభివృద్ధికి శ్రీకారం

-మొదటిపేజీ తరువాయి

పరిరక్షణకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. దక్షిణ భారతదేశ చరిత్రలో ఒకేసారి ఇంత పెద్ద ఎత్తున చిత్తడి నేలలకు గుర్తించిన రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ చరిత్ర సృష్టించబోతోందని తెలిపారు. అందులో సోంపేట, తవిటి మండలాల పరిధిలో వేలాది ఎకరాల్లో విస్తరించి వున్న మూడు చిత్తడి నేలలను అనుసంధానిస్తూ భారీ పర్యాటక ప్రాజెక్టుకు రూపకల్పన చేయనున్నట్టు తెలిపారు. కొల్లేరు మాదిరిగా మరిన్ని చిత్తడి నేలలకు రాంసర్ గుర్తింపు దక్కేలా అటవీ శాఖ వన్యప్రాణి విభాగం ఆధ్వర్యంలో చర్యలు చేపడతామని చెప్పారు.

మంగళవారం మంగళగిరిలోని క్యాంపు కార్యాలయంలో పవన్ కళ్యాణ్ అధ్యక్షతన స్టేట్ వెట్ ల్యాండ్ అథారిటీ సమావేశం జరిగింది. సుప్రీంకోర్టు ఆదేశాలకు అనుగుణంగా చిత్తడి నేలల భౌగోళిక సరిహద్దుల గుర్తింపు, అభివృద్ధి తదితర అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ "సుప్రీం కోర్టు ఆదేశాలకు లోబడి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న చిత్తడి నేలల భౌగోళిక గుర్తింపు ప్రక్రియను వేగవంతం చేయాలి. రాష్ట్రవ్యాప్తంగా 23,450 చిత్తడి నేలలు ఉన్నాయి. అందులో 99.3 శాతం నేలలకు డిజిటల్ సరిహద్దుల గుర్తింపు ప్రక్రియ పూర్తయ్యింది. వీటికి ఈ నెల 28 లోపు భౌతిక సరిహద్దుల గుర్తింపు ప్రక్రియ పూర్తి చేయాల్సి ఉంది. అందుకోసం అటవీ శాఖ, రెవెన్యూ, సర్వే విభాగాల అధికారులు సమన్వయంతో పని చేసి ఆ ప్రక్రియను నిర్ణీత గడువులోపు పూర్తి చేయాలి. పోరాటయాత్రలో సోంపేట చిత్తడి నేలలను పరిశీలించానుచిత్తడి నేలల గుర్తింపు, అభివృద్ధి ప్రక్రియలో అన్ని రాష్ట్రాల కంటే మనం ముందున్నాం. రాష్ట్ర పరిధిలో ఒకేసారి 16 చిత్తడి నేలలకు టెక్నికల్, గ్రీవెన్స్ కమిటీ ఆమోదం లభించింది. వీటిని అధికారికంగా గుర్తిస్తూ నోటిఫై చేయబోతున్నాం. దక్షిణ భారత దేశ చరిత్రలో ఇంత పెద్ద ఎత్తున ఒకేసారి చిత్తడి నేలలకు గుర్తింపు ఇచ్చి చరిత్ర సృష్టించబోతున్నాం. అందులో సోంపేట, తవిటి మండలాల పరిధిలో 5 వేల ఎకరాల్లో విస్తరించి ఉన్న పెద్ద బీల, చిన బీల, తుంపర, చిత్తడి నేలలను ఒక కారిడార్ గా అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాం. 2018లో పోరాట యాత్ర సందర్భంగా సోంపేట



ప్రాంతంలో చిత్తడి నేలలను పరిశీలించాను. పర్యవేక్షణ లేక పేద బీల, చిన బీల ప్రాంతం ఆక్రమణలకు గురైన విషయం స్థానికులు నా దృష్టికి తీసుకువచ్చారు. అధికారంలోకి వస్తే ప్రకృతి ప్రసాదితమైన ఆ చిత్తడి నేలలకు రక్షణ కల్పించడంతోపాటు అభివృద్ధి చేయాలని భావించాము. అటవీ, పర్యావరణ శాఖ మంత్రిగా సోంపేట చిత్తడి నేలలకు అధికారిక గుర్తింపు తీసుకువచ్చే చర్యల్లో భాగస్వామి కావడం ఆనందంగా ఉంది. పెద బీల, చిన బీల, తుంపర కలిపి వేలాది ఎకరాల్లో విస్తరించి ఉన్న చిత్తడి నేలల గుర్తింపు ప్రక్రియ పూర్తయిన అనంతరం ఆ ప్రాంతంలో పర్యాటక అభివృద్ధికి ప్రణాళికలు రూపొందిస్తాం. ఎకో టూరిజం అభివృద్ధి చేయడం ద్వారా పర్యావరణ పరిరక్షణతో పాటు స్థానికులకు ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయి. అనంతపురం జిల్లా పరిధిలోని వీరాపురం, రాజమండ్రి సమీపంలోని పుణ్యక్షేత్రంలో విస్తరించి ఉన్న చిత్తడి నేలలు అరుదైన పక్షి జాతులకు నెలవుగా ఉన్నాయి. ఈ ప్రాంతాల్లో ప్రత్యేక పక్షుల సంరక్షణ కేంద్రాలు ఏర్పాటు చేసి పర్యాటకులను ఆకర్షించే విధంగా చర్యలు తీసుకుంటాం. రాష్ట్రంలోనే అతిపెద్ది చిత్తడినేలగా రాంసర్(అంతర్జాతీయ) గుర్తింపు పొందిన కొల్లేరు లాంటి సరస్సుల పరిరక్షణపై ప్రత్యేకంగా దృష్టి సారించాల్సిన అవసరం ఉంది. కొల్లేరు చిత్తడి నేల పరిరక్షణ కోసం అటవీశాఖ వన్యప్రాణి విభాగం ఆధ్వర్యంలో 'కొల్లేరు లేక్ మేనేజ్మెంట్ అథారిటీ ఏర్పాటు కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించాను. రాష్ట్రవ్యాప్తంగా గుర్తింపు పొందిన మిగిలిన చిత్తడి నేలలకు కూడా అంతర్జాతీయ గుర్తింపు లభించేందుకు కృషి చేయాలి" అని చెప్పారు. ఈ సమావేశంలో సీసీఎల్ఏ జయలక్ష్మి, పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శశిభూషణ్ కుమార్, పీసీసీఎఫ్ పి.వి. చలపతిరావు, అటవీశాఖ సలహాదారు మల్లికార్జునరావు, ఏపీసీసీఎఫ్ శాంతిప్రియ పాండే, అటవీ శాఖ ప్రత్యేక కార్యదర్శి ఎస్. శరవణన్, డబ్ల్యూడబ్ల్యూఎఫ్ ఇండియా రాష్ట్ర కార్యదర్శి ఫరిదా థంపాల్, ప్రముఖ శాస్త్రవేత్తలు రామ సుబ్రహ్మణ్యన్, డాక్టర్ గోల్డిన్ ఖుద్రోస్, ఇతర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# పరకామణి పాపం ఎవరిది...

**తిరుమల :** దేవ దేవుడి సన్నిధి. ఏడు కొండల వాడి ఖజానా. శేషాద్రివాసుడి హుండీ లెక్కించే అవకాశమే అదృష్టం. కానీ అందులో కూడా చేతివాటం ప్రదర్శించి పాపం అంటగట్టుకున్నారు కొందరు. తిరుమల తిరుపతి దేవస్థానం పరికామణి విభాగంలో జరిగిన దొంగతనం కేసు మళ్లీ లైమ్‌లైట్‌లోకి వచ్చింది. అప్పటి ఉద్యోగి రవికుమార్ 920 డాలర్లు కొట్టేశారని టీటీడీ విజిలెన్స్ అధికారులు ఏప్రిల్ 2023లో పోలీసులకు ఫిర్యాదు చేశారు. అదే ఏడాది సెప్టెంబర్‌లో లోక్ అదాలత్ ముందు రవికుమార్‌తో రాజీ కుదిరింది. ఈ రాజీ నిర్ణయం చట్టపరంగా ఎంతవరకు కరెక్ట్ అన్న వివాదం మొదలైంది. ఈ చోరీపై పూర్తిస్థాయి దర్యాప్తు జరగలేదని..ఓ జర్నలిస్టు హైకోర్టులో పిటిషన్ వేయడంతో మళ్లీ చర్చ స్టార్ట్ అయింది. పరకామణి చోరీ కేసుకు సంబంధించి..ఖజానా రికార్డులు, రాజీ ఒప్పంద పత్రాలు సీజ్ చేయాలని హైకోర్టు సూచించింది. అయితే పోలీస్ అధికారులు కోర్టు ఆదేశాలను పాటించలేదని లేటెస్ట్‌గా న్యాయస్థానం ఆగ్రహం వ్యక్తం చేసింది. ఏకంగా పోలీస్ స్టేషన్లనే మూసివేయండి అంటూ ఘాటుగా స్పందించింది. దీంతో వెంటనే సీఐడీ అధికారులు రంగంలోకి దిగారు. పరకామణి కేసుకు సంబంధించి టీటీడీ పాలక మండలి తీర్మానాలు.. లోక్ అదాలత్‌లో రాజీ చేసిన ఫైల్స్ అన్ని పరిశీలించారు సీఐడీ అధికారులు. ఆ డాక్యుమెంట్స్ అన్నీ సీజ్ చేశారు. సీసీ పుటేజీను కూడా పరిశీలిస్తున్నామని అధికారులు చెప్తున్నారు. పరకామణి చోరీ కేసు నమోదైన తిరుమల వన్ టౌన్ పీఎస్‌లో రికార్డుల పరిశీలించారు.లోక్ అదాలత్‌లో రాజీ తర్వాత..పరకామణి లెక్కింపులో చోరీ చేసిన రవికుమార్..టీటీడీకి రూ.14 కోట్ల విలువైన ఆస్తులను విరాళంగా ఇచ్చినట్లు గుర్తించారు. అయితే రాజీ ద్వారా నిందితుడిపై చర్యలు నిలిపివేయడమే పెద్ద వివాదం అవుతోంది. ఈ విషయంపై ఇప్పటికే టీటీడీ బోర్డు మెంబర్ భానుప్రకాశ్‌రెడ్డి ఈ మధ్యే ప్రెస్‌మీట్ పెట్టి మరీ అప్పటి టీటీడీ పెద్దలపై అలిగేషన్స్ చేశారు. స్వామివారి సొమ్మును స్వాహా చేస్తే చర్యలు తీసుకోకుండా..ప్రైవేటుగా సెటిల్ చేయడమేంటి..అలా చేయడానికి మీకు ఎవరు అధికారం ఇచ్చారని ప్రశ్నించారు.శ్రీవారి హుండీని దొంగతనం చేసిన రవికుమార్ అనే వ్యక్తిని కోర్టులో నిందితుడిగా ప్రవేశపెట్టకుండానే..లోక్ అదాలత్‌లో రాజీచేయడం, అతడు చోరీ చేస్తుండగా సీసీ పుటేజీకి చిక్కడం వంటి బలమైన ఆధారాలు ఉన్నా చర్యలు తీసుకోకపోవడంపై కూటమి పెద్దలు డౌట్స్ వ్యక్తం చేస్తున్నారు. దాదాపు రూ.వంద కోట్ల వరకు శ్రీవారి హుండీ నుంచి దోచేశారని, 40 కోట్ల రూపాయల విలువైన ఆస్తులను బినామీ పేర్లతో రాయించుకున్నారని.. భూమన కరుణాకర్‌రెడ్డి టార్గెట్‌గా అలిగేషన్స్ చేస్తున్నారు కూటమి నేతలుఆ మధ్య టీటీడీ బోర్డు మెంబర్ భానుప్రకాష్ రెడ్డి బయటపెట్టిన వీడియోతో తిరుమల వేదికగా రాజకీయం మరోసారి వేడెక్కింది. అయితే తన మీద వచ్చిన ఆరోపణలపై భూమన కరుణాకర్‌రెడ్డి కూడా సీరియస్‌గానే రియాక్ట్ అయ్యారు. తాను టీటీడీ ఛైర్మన్‌గా ఉన్నప్పుడు పరకామణిలో దొంగతనం జరిగినట్లు నిరూపిస్తే తల నరుక్కుంటానని సవాల్ చేశారు. చంద్రబాబు సీఎంగా ఉన్నప్పుడే రవికుమార్ శ్రీవారి హుండీ లెక్కింపులో దొంగతనం చేశారని భూమన అంటున్నారు.రవికుమార్ కుటుంబ సభ్యులు పాప పరిహారంగా తమ ఆస్తులను టీటీడీకి రాసిచ్చారని చెప్తున్నారు. వైసీపీ అధికారంలో ఉన్నప్పుడే పరకామణి చోరీ జరిగిందని.. రవికుమార్ అనే వ్యక్తి వెనుక వైసీపీ నేతల హస్తం ఉందని కూటమి ఆరోపిస్తోంది. ఒక ఉద్యోగి టీటీడీకి రూ.14కోట్లు రాసిచ్చారంటే..శ్రీవారి ఖజానా నుంచి ఎంత కొట్టేశారో అర్థం చేసుకోవచ్చంటున్నారు.పైగా రవికుమార్ నుంచి అప్పుడు టీటీడీలో కీలకంగా ఉన్న నేతలు ఆస్తులు రాయించుకున్నారని కూడా ఆరోపిస్తున్నారు. ఇప్పుడు సీఐడీ విచారణతో ఇది ఎవరికి మెడకు చుట్టుకుంటుందోనన్న టెన్షన్ మొదలైంది. ఇప్పటికే రోజుకో ఇష్యూ ఏపీ పాలిటిక్స్‌ను షేక్ చేస్తోంది. ఇప్పుడు పరకామణి ఎపిసోడ్ ఎటు దారితీయబోతోంతో.. ఎవరెవరు బుక్ అవుతారో వేచి చూడాలి మరి.

# రెగ్యులర్ ఎపిసోడ్‌లాగా రుషికొండ భవనాలు

**విశాఖపట్టణం :** ఎన్నికలకు ముందు అదే రచ్చ. ఎన్నికలు అయిపోయి..15 నెలలు అవుతున్నా..ఆ భవనాల చుట్టే ఏపీ పాలిటిక్స్ చక్కర్లు కొడుతున్నాయి. ఆ కట్టడాలు వైసీపీకి చేయాల్సినంత డ్యామేజ్ చేశాయి. కూటమికి కావాల్సిన ప్లస్ పాయింట్‌గా మారాయి. అయినా ఇప్పటివరకు రుషికొండ భవనాలు రెగ్యులర్ ఎపిసోడ్‌లాగా ఉండిపోతున్నాయి. ప్రతీ నెల రోజులకోసారి ఏదో విధంగా సాగరతీరంలో వైసీపీ హయాంలో కొండను తవ్వేసి కట్టిన కట్టడాల మీదే డిస్కషన్ నడుస్తోంది.ఇప్పుడు మరోసారిలైమ్‌లైట్‌లోకి వచ్చేసింది రుషికొండ ఇష్యూ. విశాఖ సాగర తీరాన వైసీపీ హయాంలో కట్టిన రుషికొండ భవనాల రచ్చ క్లైమాక్స్‌కు చేరేలా కనిపిస్తోంది. సర్కార్ క్యాబినెట్ సబ్‌కమిటీ చర్చలు స్టార్ట్ చేయడంతో..రుషికొండ నిర్మాణాలను దేనికి యూజ్ చేస్తారనే దానిపై ఆసక్తికర చర్చ నడుస్తోంది. రుషికొండ భవనాలను ఏపీ సర్కార్ ఏం చేయబోతోంది?ప్రభుత్వమే వాడుకుంటుందా? రిసార్టులు, హోటల్స్ కోసం రెంట్‌కు ఇస్తారా? సబ్ కమిటీ సూచనలు ఎలా ఉండబోతున్నాయి? అనేది ఉత్కంఠ రేపుతోంది. ఇదంతా ఇలా ఉండగానే రుషికొండ భవనాలను మెంటల్ హాస్పిటల్‌గా మార్చాలని గోవా గవర్నర్ అశోక్ గజపతి రాజు వంటి వాళ్లు ప్రతిపాదించడం హాట్ టాపిక్ అవుతోంది.మంత్రివర్గ ఉపసంఘం భేటీ అయ్యి.. రుషికొండ భవనాలను ఏ విధంగా వినియోగించుకోవాలనే దానిపై చర్చించింది. ఎలాంటి ఉపయోగం లేకుండా ఉన్న రుషికొండ కట్టడాలతో నెలకు రూ.25 లక్షలు విద్యుత్ ఛార్జీలు, మెయింటనెన్స్ ఖర్చులు భరించాల్సి వస్తోందని చెబుతోంది ప్రభుత్వం. గతంలో రూ.7 కోట్లు ఆదాయం వచ్చే చోట ఇప్పుడు ప్రభుత్వం ఎదురు చెల్లించాల్సి వస్తుందని వాపోతున్నారు మంత్రులు. రుషికొండ ప్యాలెస్ వినియోగంపై



ప్రజాభిప్రాయాలు కోరుతూ ప్రకటన ఇవ్వాలని, ప్రజల అభిప్రాయం ప్రకారం డెసిషన్ తీసుకోవాలి క్యాబినెట్ సబ్ కమిటీ నిర్ణయించింది. హోటల్స్ నిర్వహణ, మానసిక వికలాంగుల చికిత్సాలయ ఏర్పాటు చేయాలంటూ వచ్చిన ప్రతిపాదనలు, సలహాలను మంత్రివర్గ ఉపసంఘం పరిశీలిస్తోందట. అయితే ప్రజల నుంచి సలహాలు, సూచనలు తీసుకున్న తర్వాతే రుషికొండ భవనాలపై ఓ నిర్ణయానికి రావాలని భావిస్తున్నారట.రుషికొండ భవనాలను విషయంలో కూటమి టార్గెట్‌గా వైసీపీ. జగన్ ఫ్యామిలీ సాగర తీరంలో సేద తీరేందుకు..అద్భుతమైన ప్యాలెస్ కట్టారని ముందు నుంచి ఆరోపిస్తూ వస్తోంది కూటమి. అందులో బాత్ టబ్‌లు, లైటింగ్ అరేంజ్‌మెంట్స్..సీ వ్యూ..అంతా జగన్ ఇష్ట ప్రకారం.. అతని కుటుంబ సౌఖ్యం కోసం నిర్మించారని విమర్శిస్తున్నారు. ఈ అలిగేషన్స్‌ను తిప్పికొట్టడంతో వైసీపీ ఇప్పటికీ ఫెయిల్ అవుతూ వస్తూనే ఉంది. ఈ క్రమంలో అదే రుషికొండ భవనాలను అస్త్రంగా చేసుకుని జగన్‌ను, వైసీపీని సందర్భం దొరికినప్పుడల్లా ర్యాగింగ్ చేస్తున్నాయి కూటమి పార్టీలు. పైగా మెంటల్ హాస్పిటల్‌గా మారుస్తామన్న ప్రతిపాదనను తెరమీదకు తెచ్చి ఇండైరెక్టుగా జగన్‌ను టార్గెట్ చేస్తోంది. వైసీపీ హయాంలో తుగ్లక్ పాలన జరిగిందని.. టీడీపీ, బీజేపీ, జనసేన మొదటి నుంచి విమర్శిస్తూ వస్తున్నాయ్. కానీ ఇది రాజకీయ విమర్శగానే భావించారు జనం. కానీ ఇప్పుడు రుషికొండ భవనాలను మెంటల్ హాస్పిటల్‌గా మారుస్తామన్న టాక్‌తో..మళ్లీ జగన్‌ను ర్యాగింగ్ చేస్తోంది కూటమి. రుషికొండ భవనాలపై ప్రభుత్వం నిర్ణయం ఎలా ఉండబోతుందో..వైసీపీ రియాక్షన్ ఏంటో చూడాలి మరి.

## జిఎస్టీ సంస్కరణలతో రాష్ట్రప్రజలకు రూ.8వేల కోట్ల లబ్ధి

-మొదటిపేజీ తరువాయి

ప్రధాని మోడీ ముఖ్యఅతిధిగా హాజరుకాగా, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన సభలో మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ... స్థిరమైన అభివృద్ధి సాధించాలంటే ప్రభుత్వ కొనసాగింపు అనేది ముఖ్యం. ప్రధాని నరేంద్ర మోడీ వరుసగా మూడుసార్లు ప్రధాని కావడం వల్లే ప్రపంచంలో 10నుంచి 4వ అతి పెద్ద ఎకానమీగా అభివృద్ధి చెందింది. సంక్షేమం – అభివృద్ధి ప్రజా ప్రభుత్వానికి జోడెద్దుల బండి లాంటివి, కూటమి ప్రభుత్వాన్ని కొనసాగిస్తే ఏపీ అన్ని రంగాల్లో నంబర్ 1 కావడం గ్యారంటీ. పవర్ ఫుల్ పీపుల్ మేక్స్ పవర్ ప్లేసెస్. పౌరుషాల గడ్డ ఉమ్మడి కర్నూలు జిల్లా. బ్రిటిష్ వాళ్ళను గడగడ లాడించిన ఉయ్యాలవాడ నరసింహా రెడ్డి గారు, ముత్తుకూరు గౌడప్ప గారు జన్మించిన గొప్ప నేల ఉమ్మడి కర్నూలు జిల్లా. కర్నూలు జిల్లా ప్రజల రాజసం కొండారెడ్డి బురుజు. సూపర్ జిఎస్టీ %–% సూపర్ సేవింగ్స్ తో దసరా, దీపావళి కలిపి ఒకేసారి వచ్చినట్లుగా ఉంది. అలాంటి సూపర్ పండుగను 140 కోట్ల ప్రజలకు అందించారు మన ప్రధాని నమో. పేద, మధ్య తరగతి ప్రజల పై పన్నుల భారం తగ్గించారు. ట్యాక్స్ తగ్గడం వలన ఒక్కో పేద, మధ్య తరగతి కుటుంబానికి ఏడాదికి 15 వేలు మిగులుతుంది. జిఎస్టి తగ్గించాలని నిర్ణయం తీసుకున్నప్పుడు అధికారులు ప్రభుత్వానికి వేల కోట్ల నష్టం వస్తుందని చెప్పారు. ప్రభుత్వానికి నష్టం వచ్చినా పర్వాలేదు దేశానికి లాభం జరుగుతుందని నమో అన్నారు. నిత్యావసరాలు, విద్య, వైద్యం, వ్యవసాయం... ఇలా పేద, మధ్య తరగతి ప్రజలు ఉపయోగించే ప్రతి వస్తువు పై జీఎస్టీ తగ్గించారు. జీఎస్టీ తగ్గడంతో ప్రజలు పండగ చేసుకుంటున్నారు. పేద ప్రజల చిరునవ్వే మన నమో కి పండగ. పేద ప్రజల ఆనందమే మన నమో కి పండగ. పేదరికం లేని దేశమే మన నమో కల. జిఎస్టీ తగ్గించాలని ప్రధాని నిర్ణయం తీసుకున్న తరువాత మన ఫైనాన్స్ మంత్రి కేశవ్ వచ్చి దాదాపు 8 వేల కోట్లు నష్టపోతామని ముఖ్యమంత్రి చంద్రబాబు గారికి చెప్పారు. ప్రభుత్వానికి నష్టం వచ్చినా పర్వాలేదు ... పేద ప్రజలకు 8 వేల కోట్ల లాభం జరుగుతుంది కదా అని సిఎం అన్నారు. నమో ఏ నిర్ణయం తీసుకున్నా అది ప్రజల మంచి కోసమే, దానికి చంద్రబాబు గారు సంపూర్ణ మద్దతు ఇస్తున్నారు.

కేంద్రం లో మన నమో ... రాష్ట్రంలో మన సిబిఎన్. ఇది డబుల్ ఇంజిన్ సర్కార్ కాదు డబుల్ ఇంజిన్ బుల్లెట్ ట్రైన్. ప్రధాని సహాయంతో విశాఖ ఉక్కు ను కాపాడుకున్నాం. విశాఖ లో రైల్వే జోన్ ఏర్పాటు చేసుకున్నాం. పోలవరం పనులు వేగవంతం అయ్యాయి. అమరావతి పనులు వేగంగా జరగడానికి, కర్నూలు లో హై కోర్టు బెంచ్ ఏర్పాటుకు సహకరిస్తున్నారు. ఆర్సెల్లార్ మిట్టల్ స్టీల్ ప్లాంట్ రాష్ట్రం లో ఏర్పాటు చెయ్యమని కంపెనీ వాళ్లను కోరినప్పుడు వాళ్లు మాకు మూడు అంశాల్లో క్లారిటీ కావాలని అడిగారు. వెంటనే మన ముఖ్యమంత్రి ప్రధానిని కలిసి చెప్పిన వెంటనే ఆయన దానికి అంగీకరించారు. నమో సహకారం వల్లే భారత్ లో అతి పెద్ద స్టీల్ ప్లాంట్ ఆంధ్రప్రదేశ్ కు వచ్చింది. గూగుల్, స్పేస్ సిటీ , డ్రోన్ సిటీ, కొప్పర్తి, ఓర్వకల్ ఇండస్ట్రియల్ నోడ్, బల్క్ డ్రగ్ పార్క్ ఏర్పాటుకు కేంద్రం సహకరిస్తోంది. దట్ ఈజ్ ద పవర్ ఆఫ్ డబుల్ ఇంజన్ బుల్లెట్ సర్కార్. నమో అంటే విక్టరీ. ఆయన ఏ కార్యక్రమం ప్రారంభించినా విజయమే. గుజరాత్ ముఖ్యమంత్రిగా, భారత దేశానికి ప్రధానిగా నమో 25 ఏళ్ళు పూర్తి చేసుకున్నారు. కష్టపడి పనిచేయడానికి ప్రత్యామ్నాయం లేదు. 25 ఏళ్లు అధికారంలో ఉన్నా మన నమో మొదటి రోజు ఎంత కష్టపడ్డారో ఇప్పటికీ అంతే హార్డ్ వర్క్ చేస్తూనే ఉన్నారు. గుజరాత్ ను పవర్ ఫుల్ స్టేట్ గా మార్చారు. ఇప్పుడు భారత దేశాన్ని సూపర్ పవర్ గా మారుస్తున్నారు. గతంలో ఉగ్రవాద దాడులు జరిగినప్పుడు. మన దేశ ప్రభుత్వాలు యూఎన్ దగ్గరకో, ఇతర దేశాల దగ్గరకో వెళ్లి సాయం కోరేవారు. మన నమో రూటే సెపరేటు. పెహల్గావ్ లో నమో కొట్టిన దెబ్బకి పాకిస్థాన్ దిమ్మ తిరిగిపోయింది. అమెరికా ట్యాక్సులు పెంచితే పెద్ద పెద్ద దేశాలు కూడా వణికిపోయాయి. నమో ఆత్మనిర్భర్ భారత్ వంటి కార్యక్రమాలతో ధైర్యంగా ముందుకు సాగుతున్నారు. నమోకి దేశ ప్రజలు అంటే నమ్మకం.. మనకి నమో అంటే నమ్మకం. ఆ నమ్మకమే దేశాన్ని, రాష్ట్రాన్ని ప్రగతిపథంలో నడిపిస్తోందని మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు.

## రాయలసీమకు హైకోర్టు బెంచ్!

-మొదటిపేజీ తరువాయి

ఆపరేషన్ సింధూర్ ద్వారా సైనిక పరంగా భారతదేశ సత్తాను ప్రపంచానికి చాటేలా చేశారని ముఖ్యమంత్రి అన్నారు. ఒకే దేశం %–% ఒకే పన్ను %–% ఒకే మార్కెట్ నినాదంతో వచ్చిన జీఎస్టీ పన్ను విధానంలో ప్రస్తుత సంస్కరణల వల్ల 99 శాతం వస్తువులు సున్నా నుంచి 5 శాతం పన్ను పరిధిలోకి వచ్చాయని.. తద్వారా అన్ని వస్తువుల ధరలు తగ్గాయని సీఎం అన్నారు. జీఎస్టీ 2.0తో పన్నులు తగ్గి పేదలు, మధ్యతరగతికి గణనీయంగా ఉపశమనం కలిగిందని అటు వ్యాపారులు, ఎంఎస్ఎంఈ వర్గాలకూ ప్రయోజనం చేకూరుతోందని స్పష్టం చేశారు. విద్యార్థులు, రైతులు, చిరుద్యోగులు, చిరు వ్యాపారులు, వద్ధులు, కూలీలు, కార్మికులు ఇలా అన్ని వర్గాలకు లబ్ది కలిగించేలా సంస్కరణలు ఉన్నాయని సీఎం పేర్కొన్నారు. జీఎస్టీ తగ్గింపుతో ప్రతీ కుటుంబానికీ రూ.15 వేల వరకూ ఆదా అవుతుందని స్పష్టం చేశారు. దసరా నుంచి దీపావళి వరకూ జీఎస్టీ సంస్కరణల్ని పండుగలా నిర్వహిస్తున్నామని వెల్లడించారు. రాష్ట్రంలో ఇప్పటి వరకూ 98 వేల ఈవెంట్లు నిర్వహించి అవగాహన కల్పిస్తున్నట్టు వివరించారు. జీఎస్టీ బచత్ ఉత్సవ్ కాస్తా ఇవాళ భరోసా ఉత్సవ్ గా మారిందని చంద్రబాబు అన్నారు. డబుల్ ఇంజన్ సర్కార్ తో రాష్ట్రానికి డబుల్ ప్రయోజనాలు కలుగుతున్నాయని సీఎం అభిప్రాయం వ్యక్తం చేశారు. సూపర్ సిక్స్ పథకాలు, సూపర్ జీఎస్టీతో ప్రజలకు సూపర్ గా పొదుపు జరిగిందని సీఎం అన్నారు. ఆంధ్రప్రదేశ్ అత్యధిక పెట్టుబడులు సాధిస్తోందని విశాఖలో ఆర్సెల్లార్ మిట్టల్, 15 బిలియన్ డాలర్ల పెట్టుబడితో గూగుల్ ఏఐ డేటా హబ్ వస్తోందని, నెల్లూరులో భారత్ పెట్రోలియం కార్పోరేషన్ రిఫైనరీ వస్తోందని ముఖ్యమంత్రి అన్నారు. రాష్ట్రంలో విద్యుత్, రైల్వే, జాతీయ రహదారులు, పారిశ్రామిక, రక్షణ రంగాలకు చెందిన రూ. 13,429 కోట్ల విలువైన అభివద్ధి పనులకు ప్రధాని శ్రీకారం చుట్టారు. వర్చువల్ విధానం ద్వారా వివిధ ప్రాజెక్టులను మోదీ ప్రారంభించారని పేర్కొన్నారు.

### శ్రీశైల మల్లిఖార్జునుడ్ని దర్శించిన ప్రధాని, సీఎం, డిప్యూటీ సీఎం..

కర్నూలు విమానాశ్రయం నుంచి శ్రీశైల క్షేత్రానికి హెలికాప్టర్ లో వెళ్లిన ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ శ్రీశైల మల్లిఖార్జున స్వామిని దర్శించుకున్నారు. అనంతరం అక్కడే ఉన్న శక్తిపీఠంలోని భ్రమరాంబ అమ్మవారిని దర్శించి.. వేదపండితుల ఆశీర్వచనాలను తీసుకున్నారు. శ్రీశైలంలోని శివాజీ స్ఫూర్తి కేంద్రానికి వెళ్లిన ప్రధాని మోదీ సహా సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ వెళ్లారు. స్ఫూర్తి కేంద్రంలోని దర్బార్ హాల్, ధాన్య మందిరాన్ని ప్రధాని సందర్శించారు.

## దేశ ఆర్థిక విప్లవానికి ఏపీ కీలక ప్రాంతం

-మొదటిపేజీ తరువాయి

సాధన సంకల్పానికి స్వర్ణాంధ్ర లక్ష్యం మరింత బలం అందిస్తుంది. డబుల్ ఇంజన్ సర్కార్ ఆంధ్రప్రదేశ్ వేగాన్ని మరింతగా పెంచుతుంది. భారత్ దేశంతో పాటు ఆంధ్రప్రదేశ్ ప్రగతి వేగాన్ని ప్రపంచం గమనిస్తోంది. గూగుల్ లాంటి ఐటీ దిగ్గజం ఏపీలో అతిపెద్ద పెట్టుబడిని ప్రకటించింది. దేశపు తొలి అతిపెద్ద ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ కేంద్రం విశాఖలో ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. అమెరికా వెలుపల భారీ పెట్టుబడితో ఏపీలో ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ హబ్ పెడుతున్నట్టు గూగుల్ సీఈఓ చెప్పారు. డేటా సెంటర్,ఫైబర్ ఆప్టిక్ నెట్వర్క్ లాంటి అత్యాధునిక మౌలిక సదుపాయాలు ఈ కేంద్రంలో ఏర్పాటు కాబోతున్నాయి. ప్రపంచ దేశాలను కలుపుతూ వేయనున్న సబ్ సీ కేబుల్ ద్వారా తూర్పు తీరం బలోపేతం అవుతుంది. విశాఖలో ఏర్పాటు కానున్న కనెక్టివిటీ హబ్ భారత్ కే కాదు ప్రపంచానికి సేవలందిస్తుంది... సీఎం చంద్రబాబు విజన్ ను అభినందిస్తున్నాను. దేశ ప్రగతికి ఆంధ్రప్రదేశ్ అభివద్ధి చాలా కీలకం ఏపీ అభవద్ధి చెందాలంటే రాయలసీమ కూడా అభివద్ధి అంతే అవసరం. ౖ కర్నూలులో ప్రారంభించిన ప్రాజెక్టులు ఈ ప్రాంత ప్రగతికి సరికొత్త ద్వారాలు తెరుస్తాయి. పారిశ్రామిక అభివద్ధి వేగంగా జరుగుతుంది. ఏపీ వేగవంతమైన అభివద్ధి కోసం కొప్పర్తి %–%ఒర్వకల్ పారిశ్రామిక నోడ్ల ద్వారా పచ్చే పెట్టుబడులతో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెరుగుతాయి. ౖ కాంగ్రెస్ ప్రభుత్వాలు ఆంధ్రప్రదేశ్ ప్రగతిని నాశనం చేశాయి. కర్నూలులో భారత్ డ్రోన్ హబ్‌ను ఏర్పాటు చేయాలని ఏపీ నిర్ణయించటం సంతోషదాయకం అని అన్నారు. అంతకుముందు సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌తో కలిసి ప్రధాని నరేంద్రమోదీ శ్రీశైలంలోని శ్రీ భ్రమరాంబ మల్లిఖార్జున స్వామి వార్లను దర్శించుకొని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# కోటి సంతకాలతో కూటమి కుట్రలను తిప్పికొడదాం

**మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను అడ్డుకుందాం**
**కార్యకర్తల సంక్షేమం జగన్ 2.0లో ప్రధాన లక్ష్యం..**
**సమిష్టి కృషితో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసుకుందాం**
**రామాపురం మండలం చిట్లూరు గ్రామంలో జరిగిన రచ్చబండ కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో వైఎస్ఆర్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి**



**రామాపురం అక్టోబర్ 16 (ప్రజా జ్యోతి అన్నమయ్య జిల్లా బ్యూరో)** కోటి సంతకాలతో కూటమి ప్రభుత్వ కుట్రలను తిప్పికొడదామని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి అన్నారు.గురువారం రామాపురం మండలం చిట్లూరు గ్రామంలో నిర్వహించిన రచ్చబండ కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ వైయస్ జగన్ పాలనలో డెలివరీ సిస్టమ్, డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్‌లను ఏర్పాటు చేసి సంక్షేమాన్ని ప్రజల ముంగిట్లోకి తీసుకెళ్లారన్నారు. చంద్రబాబుది రివర్స్ పాలనగా మారిందన్నారు.మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పిలుపు మేరకు కోటి సంతకాల సేకరణకు పార్టీ శ్రేణులు నడుంబిగించాలని కోరారు. పేదలకు ఉచితంగా నాణ్యమైన వైద్యాన్ని, వైద్య విద్యను అందుబాటు లోకి తీసుకురావాలన్న లక్ష్యంతో వైఎస్ జగన్ 17 ప్రభుత్వ వైద్య కళాశాలల నిర్మాణానికి శ్రీకారం చుట్టారని తెలిపారు. ఈ కాలేజీల నిర్మాణాలను పూర్తి చేయలేక చంద్రబాబు ప్రభుత్వం పీపీపీ విధానంలో ప్రైవేట్‌పరం చేస్తూ వైద్యాన్ని పేదలకు దూరం చేసే కుట్ర చేస్తుందని మండిపడ్డారు. మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా అన్ని గ్రామాలు, అన్ని ప్రాంతాలలో రచ్చబండ కార్యక్రమం ఏర్పాటు చేసి సంతకాలు సేకరించాలని, తదనంతరం గవర్నర్ కు ఆ సంతకాల ప్రతులను అందచేయడం జరుగుతుంద న్నారు. పౌరసమాజంలో కీలక పాత్ర పోషిస్తున్న మేధావి వర్గాలు, ప్రజాసంఘాలు, వివిధ రాజకీయ పార్టీలను కలుపుకొని సంతకాలు సేకరించాలని సూచించారు.జగన్ 2. లో కార్యకర్తల సంక్షేమానికి పెద్దపీట వేయనున్నారన్నారు. సమిష్టి కృషితో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసుకుందామని శ్రీకాంత్ రెడ్డి కోరారు.

**శ్రీకాంత్ రెడ్డి కి ఘన స్వాగతం...**

రచ్చబండ కోటి సంతకాల సేకరణ కార్యక్రమానికి చిట్లూరు గ్రామానికి విచ్చేసిన శ్రీకాంత్ రెడ్డి కి వైఎస్ఆర్ సీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు గజామాలలు వేసి ఆత్మీయ,ఘన పలికారు.కార్యకర్తలు, నాయకులను ఆత్మీయ అనురాగాలతో పేరుపేరునా శ్రీకాంత్ రెడ్డి పలకరించి మమేకమయ్యారు.కార్యకర్తల కోసం నిరంతరం తోడుంటానని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ సీపీ మండల కన్వీనర్ గడికోట జనార్ధన్ రెడ్డి, వైస్ ఎంపిపి రవి శంకర్ రెడ్డి, సర్పంచ్ లు భూమారపు రామాంజనేయులు, మాజీ సర్పంచ్ మురళీ మోహన్ రెడ్డి,మాజీ ఎంపీటీసీ హరినాధ రెడ్డి, సర్పంచులు అయోధ్యాపురం నాగభూషన్ రెడ్డి, వెంకట రెడ్డి,మాజీ సింగల్ విండో అధ్యక్షులు పెద్దిరెడ్డి, పంచాయతీ రాజ్ విభాగపు రాష్ట్ర కార్యదర్శి గాలివీటి ప్రవీణ్ కుమార్ రెడ్డి, ఆదినారాయణ రెడ్డి, మాజీ ఎంపిటిసి సగినాల శివ శంకర్, నాయకులు నారాయణ రెడ్డి, పాల్ రెడ్డి, అవటల సుబ్బారెడ్డి,చలమారెడ్డి, సుబ్బారెడ్డి, ఆదిరెడ్డి, శంకరరెడ్డి, అమరనాధ రెడ్డి, సదిపిరాళ్ల బసిరెడ్డి,హరనాథ రెడ్డి, భద్రయ్య, ముమ్మసాని మహేష్ రెడ్డి,యూత్ లీడర్ అయోధ్యాపురం పవన్ కుమార్ రెడ్డి, మహిళా అధ్యక్షురాలు కొమ్మల నిర్మల, సాంబశివ, చెంద్రాయుడు, షబ్బీర్,ఆరీఫ్ ఖాన్, వీర, రామచంద్రా రెడ్డి,భూమారపు వెంకట రమణ,భాస్కర్ రెడ్డి, రాచరాయుడు, నరసింహులు, పోశాల సీతారాం,పవన్, సుబ్బరామయ్య, ఓబులేసు, గంగాధర్, హరికృష్ణ, భార్గవ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ వైద్యకళాశాలల కోసం కోటి సంతకాల ఉద్యమం







**కూటమి ప్రభుత్వ కుట్రలను బహిర్గతం చేద్దాం**
**పార్టీ కార్యకర్తలనుగుండెల్లో పెట్టుకుని చూసుకుంటా**
**సమిష్టి కృషితో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసుకుందాం**
**రామాపురం మండలం హసనాపురం గ్రామంలో జరిగిన రచ్చబండ- కోటి సంతకాల సేకరణ లో వైఎస్ఆర్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి**

**రామాపురం అక్టోబర్ 16 (ప్రజా జ్యోతి అన్నమయ్య జిల్లా బ్యూరో)** ప్రభుత్వ వైద్యశాలలనుప్రయివేటీకరించేందుకు కూటమి ప్రభుత్వం పన్నిన కుట్రలకు చెక్ పెట్టేందుకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రచ్చబండ కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని ఉద్యమం లా చేపడుతోందని వైఎస్ఆర్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి అన్నారు.గురువారం రామాపురం మండలంలోని హసనాపురం గ్రామం లో నిర్వహించిన రచ్చబండ కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి కార్యకర్తలు, నాయకులతో ఆత్మీయంగా మమేకమమై, పేరుపేరునా పలకరించారు. శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ కుట్రలను బహిర్గతం చేద్దామన్నారు .పార్టీ కార్యకర్తలను గుండెల్లో పెట్టుకుని చూసుకుంటానని భరోసా నిచ్చారు.సమిష్టి కృషితో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసుకుందామని ఆయన కోరారు.వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పిలుపుమేరకు పార్టీ కమిటీలన్నింటినీ పూర్తి చేసుకోవాలన్నారు. వైఎస్ఆర్ సిపి మండల కన్వీనర్ గడికోట జనార్ధన్ రెడ్డి, వైస్ ఎంపిపి రవి శంకర్ రెడ్డి, సర్పంచులు అయోధ్యాపురం నాగభూషన్ రెడ్డి, వెంకట రెడ్డి, మాజీ సింగల్ విండో అధ్యక్షులు పెద్దిరెడ్డి, ఆదినారాయణ రెడ్డి, మాజీ సర్పంచ్ రాజారెడ్డి, నాయకులు ఈశ్వర్ రెడ్డి,నాగేంద్ర రెడ్డి,పప్పిరెడ్డి అమరనాధ రెడ్డి,జరుగు చలమా రెడ్డి,వసంత పెంచల్ రెడ్డి, అయోధ్యాపురం వినోద్ కుమార్ రెడ్డి,మాజీ కో ఆప్షన్ షేక్ అజీముల్లా, మాజీ సర్పంచ్ గోపాల్ రెడ్డి, పప్పిరెడ్డి ప్రకాష్ రెడ్డి,నీలకంఠా రెడ్డి, చీకటి కోటేశ్వర నాయుడు, బాలకృష్ణ,తాండవ కృష్ణ,చీకటి సుధాకర్, ముమ్మసాని మహేశ్వర రెడ్డి, చంద్ర, యూత్ లీడర్ అయోధ్యాపురం పవన్ కుమార్ రెడ్డి, కుంచపు రవి, షేక్ వలీ, షేక్ మహబూబ్ బాష,అల్లా బక్స్, అరీఫుల్లా,తాజ హుసేన్, బాదేపల్లె కృష్ణారెడ్డి, రామిరెడ్డి, రాచపల్లె రెడ్డెప్ప రెడ్డి తదితరులు

# పోషకాహార లోపంతోనే అనారోగ్యం

ఈరోజుల్లో అన్నం విలువ కొంత మందికే తెలుస్తుంది. ఎందుకంటే అన్నం తినేవాడి కన్నా దానిని పండించే వారికే దాని యొక్క విలువ తెలుస్తుంది. ఆహారం పారేయడానికి ఒక్క నిమిషం చాలు, కాని ఆ ఆహారాన్ని పండించడానికి కనీసం మూడు నెలలు పడుతుంది. ఆ విషయం తెలియక చాలా మంది దానిని వృధా చేస్తారు. దీనికి సంబందించే అంటే ఆహార భద్రతను దృష్టిలో పెట్టుకొని ఈరోజున ప్రపంచ వ్యాప్తంగా ప్రపంచ ఆహార దినోత్సవం జరుపు కుంటారు. 1945 అక్టోబర్ 16న ఐరాస ఆహార మరియు వ్యవసాయక సంస్థ స్థాపించ బడింది. అయితే ఈ కార్యక్రమాన్ని మొదటిసారి 1981లో జరుపు కున్నారు. ఈ ప్రపంచ ఆహార దినోత్సవాన్ని పురస్కరించుకొని మనం చెయ్యాల్సిందల్లా ఒక్కటే ఆహారాన్ని వృధా చేయరాదు. ప్రజల్లో ఈ విషయంలో చైతన్యం నింపాలనే ఉద్దేశంతో ఐక్యరాజ్య సమితి 1945 అక్టోబర్ 16న 'ఆహార, వ్యవసాయ సంస్థ' ను ప్రారంభించారు. ఈ సంస్థను ఆంగ్లంలో %ఖీూూ% అంటారు. అంటే ఫుడ్ అండ్ అగ్రికల్చర్ ఆర్గనైజేషన్. ఈ సంస్థ గౌరవార్థం ఈ సంస్థ ఏర్పడిన అక్టోబరు 16 తేదిని ప్రపంచ ఆహార దినోత్సవంగా నిర్ణయించారు. అప్పటి నుంచి ఇదే రోజున ప్రతి సంవత్సరం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తూ వస్తున్నారు. ప్రతి ఏటా 150 కంటే ఎక్కువ దేశాలలో ఆహార దినం పాటిస్తున్నారు. ఒకరు రోజంతా కష్టపడి కూలి పనులు చేసి డబ్బు సంపాదిస్తారు. ఇంకొకరు రోజంతా ఏసీ గదుల్లో కంప్యూటర్ల ముందు కూర్చొని కుస్తీ పడతారు. ఎవరు ఎలా కష్టపడినా... కడుపు నింపు కోవడానికే. కోటి విద్యలు కూటి కోరకే... అని మన పెద్దలు ఎప్పుడో చెప్పారు. ముందు కడుపు నిండాకే మనిషి మరో దాని గురించి ఆలోచిస్తున్నాడు. ప్రస్తుతం కనీస అవసరాల కిందకి చాలా వచ్చాయి. ఎన్ని ఆ జాబితాలో చేరినా మొదటి స్థానంలో ఆహారమే ఉంటుంది. ఎందుకుంటే... ఆహారం లేకుండా సృష్టిలో ఏ ప్రాణి జీవించలేదు కాబట్టి. కానీ ప్రస్తుత రోజుల్లో మనుషులు లక్షల రూపాయలు సంపాదిస్తున్నా కూడా కడుపు నిండా భోజనం చేయడం లేదు. బరువు పెరుగు తామనో, లావు అయి పోతామనో ఇలా కారణాలు చెబుతున్నారు. కొందరేమో తినడానికి తిండి లేక అవస్తలు పడుతున్నారు. ఈ రెండు కారణాల వల్ల పోషకాహార లోపాన్ని ఎదురు కుంటున్న వారు చాలా మంది ఉన్నారు. ఈ రోజు ప్రపంచ ఆహార దినోత్సవం. ఈ సందర్భంగా ఎలాంటి ఆహారం తినాలనే విషయాలపై అవగాహన అవసరం. ప్రతి ఒక్కరికీ ఆరోగ్యకరమైన ఆహారాన్ని ఈ ఆహార దినోత్సవం సందర్భంగా ఎలాంటి జబ్బుల బారిన పడకుండా ఉండేందుకు అవసరమైన ఆహారం తీసుకోవాలి. పండ్లు, కూరగాయలు, పప్పు ధాన్యాలతో పాటు గింజలు, విత్తనాలు, పల్లీలు, శనగలు, ఉలవలు, బొబ్బర్లు, జీడిపప్పు, బాదం పప్పు, వాల్ నట్స్ వంటిని ప్రతి రోజూ తీసుకోవాలి. భారతీయులు రోజూ కనీసం 400గ్రాముల కూరగాయలు, పండ్లు తీసుకోవాలని భారత పోషకాహార సంస్థ చెబుతోంది. రాగులు, జొన్నలు, వరి, గోధుమ వంటి ధాన్యాన్ని కూడా ఎక్కువగా తీసుకోవాలి. మరీ ప్రత్యేకంగా కొవ్వులు, చెక్కర, ఉప్పు వాడకాన్ని చాలా తక్కువగా వాడటం ఉత్తమం. 50శాతం కేలరీలు అందిస్తున్న పంటలు 8 రకాలు ఉన్నాయి. బార్లీ, బీన్స్, వేరుశెనగ, మొక్కజొన్న, వరి, జొన్న, గోధుమలు వీలైనంత ఎక్కువగా ఆహారంలో భాగం చేసుకోవాలి. బయట లభించే ఆహారాలకు ఎంత దూరంగా ఉంటే అంత మంచిదని నిపుణులు చెబుతున్నారు. ఫాస్ట్ ఫుడ్ అసలు తినకపోవడం చాలా మంచిది. చిన్నారులకు కనీసం 9నెలల వరకు తల్లిపాలు ఇవ్వాలి. పుట్టగానే డబ్బా పాలను అలవాటు చేస్తే.. అప్పటి నుంచే వారిలో పోషకాహార లోపం తలెత్తే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు. పోషకాహారం తీసుకోవడంతో పాటు తగినంత వ్యాయామం చేయడం కూడా చాలా అవసరం. మన భూమి మీద మనిషి తినగలిగే మొక్కల జాతుల సంఖ్య దాదాపు 30వేలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. ప్రపంచ వ్యాప్తంగా 852 మిలియన్ల మంది దీర్ఘకాలంగా అతి పేదరికం కారణంగా ఆకలితో అలమటిస్తున్నారు. ఈ సంఖ్య నిరంతరం పెరుగుతూనే ఉంది. అందుకు కారణాలు అనేకం. విపరీతమైన జనాభా పెరుగుదల, వాతావరణ మార్పు, ఆహార ధాన్యాలను జీవ ఇంధనాల కోసం ఉపయోగించడం, మౌలిక ఆహార ధాన్యాల ఉత్పత్తి తగ్గించి లాభదాయకమైన వాణిజ్య పంటలవైపు మొగ్గు చూపడం... ఇలా ఎన్నో కారణాలు. వీటి పర్యవసానంగా ఆహార ధాన్యాల ధరలు అందుబాటు లోకి లేనంతగా పెరగడం మరో సమస్య. ప్రపంచ జనాభాలో దాదాపు సగం పట్టణాలు, నగరాలలో జీవిస్తున్నారు. అభివృద్ధి చెందుతున్న దేశాలలో 70 శాతం కంటే ఎక్కువ మంది పల్లెల్లో నివసిస్తున్నారు. అయినా అనేక కారణాలవల్ల వ్యవసాయం కుంటుపడింది. ఆఫ్రికాలో కొన్ని దేశాలలో కరువు నిత్యం తాండవిస్తూనే ఉంది. ఆసియాలో దాదాపు 60 శాతం జనాభా పోషకాహార లోపంతో బాధ పడుతున్నారు. అదే ఆఫ్రికాలో ఆ శాతం 75 దాటింది. దాదాపు 22 దేశాలలో (వాటిలో 16 ఆఫ్రికాలోవే) పోషకాహార లోపం 35 శాతం దాటిందని తేలింది. భారతావనిలో విస్తారమైన కోట్లాది ఎకరాల భూములుండి, లక్షలాది ఎకరాల పంట భూములలో పప్పు

## రాయచోటి ఏరియా ఆసుపత్రీ లో అరుదైన సర్జరీ



**రాయచోటి అక్టోబర్ 16 (ప్రజా జ్యోతి అన్నమయ్య జిల్లా బ్యూరో)** రాయచోటి నివాసి అయినా శారదమ్మ చాలా రోజులుగా థైరాయిడ్ గ్రంధి దగ్గర కణితి తో బాధపడుతుండగ, అన్నమయ్య జిల్లా, రాయచోటి ఏరియా ఆసుపత్రి లో వైద్యులు దాదాపు మూడు గంటలు ఆపరేషన్ చేసి కణితి ని తొలగించారు.ఈ సందర్భంగా రాయచోటి ప్రభుత్వాసుపత్రి డాక్టర్ లక్ష్మీ ప్రసాద్ మాట్లాడుతూ ఇటువంటి ఆపరేషన్ చేయడం ప్ర ప్రథమం అని తెలిపారు .ఈ ఆపరేషన్ కు సహకరించిన జనరల్ సర్జరీ డిపార్ట్మెంట్కు చెందిన డాక్టర్ లక్ష్మీప్రసాద్ కి మరియు చెవి ముక్కు గొంతు డాక్టర్ అయిన డాక్టర్ నరసింహారావు కి అనస్థీషియా డాక్టర్లు అయిన డాక్టర్ శివ , డాక్టర్ అనిల్, పీజీ డాక్టర్ వంశీ గారికి ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్ డేవిడ్ అభినందించారు.

# దారిద్ర్య నిర్మూలనలో పాలకుల నిర్లిప్తత

పేదరిక నిర్మూలన పేరిట ప్రత్యేకంగా ఏటా ఓ రోజును కేటాయించి జరుపుకొంటూనే ఉన్నాం. అదే అక్టోబర్ 17 అంతర్జాతీయ పేదరిక నిర్మూలన దినం. 'అంతర్జాతీయ పేదరిక నిర్మూలన దినోత్సవం' ప్రతి ఏటా అక్టోబర్ 17న నిర్వహించ బడుతోంది. ప్రపంచ వ్యాప్తంగా పేదరికంలో మగ్గుతున్న వారి స్థితిగతులను అర్థం చేసుకుని, పేదరిక నిర్మూలన కోసం కృషి చేసేందుకు ఐక్యరాజ్య సమితి 1990 అక్టోబర్ 17న అంతర్జాతీయ పేదరిక నిర్మూలన దినోత్సవం నిర్వహించాలని అధికారికంగా ప్రకటించింది. హింసకు అత్యంత హీనరూపం పేదరికం అనేది మహాత్మాగాంధీ మాట. దారిద్ర్యం ఒక సామాజిక, ఆర్థిక సమస్య. ఇది దీర్ఘకాలిక సామాజిక సమస్యగా ఉంది. సమాజంలో ఒక వర్గం కనీస అవసరాలైన ఆహారం, గృహవసతి, దుస్తులు పొందలేని పరిస్థితిని పేదరికం లేదా దారిద్ర్యం అంటారు. పేదరికంతో బాధపడుతున్న వారిని "పేదలు" అంటారు. పేదలకు ప్రధాన ఆదాయ వనరు ఉపాధి. కాబట్టి, ప్రజలకు ఉపాధి అవకాశాలు కల్పించాలి. సరైన ఉపాధి అవ కాశాలు లేని ప్రాంతాల్లో పేదరిక నిర్మూలన కష్టమైన పని. పేదరిక నిర్మూలన, సామాజిక పురోగతి కోసం చేపడుతున్న కార్యక్రమాలకు, పెరుగుతున్న ఆర్థిక అసమానతలు అతిపెద్ద సవాలుగా మారుతున్నాయి'. ప్రజల చేతుల్లో డబ్బు ఉన్నంత మాత్రాన ఆర్థిక వ్యవస్థ వృద్ధి చెందినట్లు కాదు, వారికి విద్య, వైద్యం, రుణ సదుపాయం, మెరుగైన మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండాలి. అవన్నీ లేవంటే సమగ్ర అభివృద్ధి జరగడం లేదని భావించాలి. ఐక్యరాజ్య సమితి సుస్థిరాభివృద్ధి లక్ష్యాలలో 2030 నాటికి పేదరికాన్ని నిర్మూలించాలన్నది ఒకటి. కానీ, ఆ గడువు పూర్తయ్యే నాటికి కూడా ప్రపంచ జనాభాలో ఆరు శాతం మంది అంతర్జాతీయ దారిద్ర్య రేఖకు దిగువనే ఉంటారని 2019 జూలైలో ఆ సంస్థ విడుదల చేసిన నివేదిక పేర్కొంది. ప్రస్తుత అభివృద్ధి కార్యక్రమాల ప్రయోజనాలు "పేదలకు బాగానే అందు తున్నాయి. కానీ, నిరుపేదలకు అందడం లేదు". కొందరి గుప్పిట్లోనే సంపద 'దారిద్యానికి అంతం పలికి సంపదను సమానంగా పంపిణీ చేద్దాం' పేరిట ప్రపంచ బ్యాంకు ఇటీవల విడుదల చేసిన నివేదిక ఆసక్తికర అంశాలను వెల్లడించింది.101 దేశాల్లో 23.1 శాతం మంది పేదరికంలో ఉన్నట్లు తేలింది. ఇందులో సగం 18 ఏళ్లలోపువారే. అధ్యయనం జరిపిన దేశాల్లో 17.5 శాతం వయోజనులు పేదరికంలో మగ్గుతుండగా, 33.8 శాతం చిన్నారులు ఆ దురవస్థలో కూరుకుపోయి ఉన్నారు. 1990 నుంచి 2015 వరకు ప్రపంచంలో అంతర్జాతీయ ప్రమాణాల ప్రకారం దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న (రోజుకు 1.90 డాలర్లు (దాదాపు రూ.135) లేదా అంతకంటే తక్కువ ఆదాయం) వారి సంఖ్య 190 కోట్ల నుంచి 73.5 కోట్లకు తగ్గింది. అంటే, 1990లో మొత్తం జనాభాలో 36 శాతం మంది పేదరికంలో ఉంటే, 2015 నాటికి అది 10 శాతానికి తగ్గింది. 2015 నాటికి అసమానతల వల్ల వృద్ధిలో వెనకబాటు, దారిద్ర్య నిర్మూలనలో సాను కూలంగా పెరిగేటట్లు చేయడం తొలి లక్ష్యం, వయసు, లింగం వైకల్యం, జాతి, పుట్టుక, మతం, ఆర్థిక వంటి వైరు ద్యాలతో నిమిత్తం లేకుండా 2030 నాటికి ప్రపంచంలోని ప్రతి ఒక్కరికీ ఆదాయం కనీస అవస రానికి అనుగుణంగా ఉండాలనేది భావన. 2012లో అంతర్జాతీయంగా 90 కోట్ల మంది రోజుకు 1.90 డాలర్ల కంటే తక్కువ కోట్లకు పడిపోయింది. ఈ గణాంకాలు ఎలా ఉన్నా, దుర్భర దారిద్యం ప్రపంచ మానవాళిని దారుణంగా వేధిస్తోంది. 'క్రెడిట్ న్యూస్' నివేదిక ప్రకారం కేవలం ఒక శాతం సంపన్నుల చేతిలో ప్రపంచంలోని సగానికిపైగా సంపద కేంద్రీకృతమై ఉంది. శాస్త్ర, సాంకేతిక విజ్ఞాన రంగాల్లో మానవ మేధ గగన సీమలను చుంబిస్తున్నా సర్వకాల సర్వావస్థల్లో విస్తరిస్తున్న పేదరి కానికి అడ్డుకట్ట వేయడంలో దారుణ వైఫల్యం వెక్కిరిస్తోంది. నేటికీ లక్షల మంది చిన్నారుల బాల్యం దోపిడికి గురవుతోంది. పేదరికంలో మగ్గుతున్న చిన్నారులు తమ హక్కుల్ని, ఆరోగ్యాన్ని, పోషకాల్ని, విద్యావకాశాలను కోల్పోతున్నారు. ఇవాళ అంతర్జాతీయ దారిద్ర్య నిర్మూలన దినోత్సవం జరుపు కొంటున్నాం. ప్రపంచం నుంచి పేదరికాన్ని తరిమి కొట్టడం సహస్రాబ్ది, సుస్థిరాభివృద్ధి లక్ష్యాల్లో కీలకంగా చెప్పుకొన్నారు. కానీ, ఆ లక్ష్యాలు సాకారమయ్యే అవకాశం కనుచూపు మేరలో కనిపించక పోవడమే బాధాకరం. అవమానాల నుంచి, వెలివేతల నుంచి బాధా సర్పదష్టులనూ విముక్తి కలిగించి, అందరి భాగస్వామ్యంతో పేదరికాన్ని పునాదుల నుంచి పరిమార్చడమే నినాదంగా పేదరిక నిర్మూలన దినోత్సవం జరుపుతున్నారు. సర్వత్రా పెనువేగంతో విస్తరిస్తున్న అసమానతలు ఇప్పుడు ప్రపంచానికి అతిపెద్ద సవాలుగా నిలుస్తున్నాయి. దేశాల మధ్య యుద్ధం కాదు, పేదరికంపై సమరం చేయాలని ఆ మధ్య భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇచ్చిన పిలుపును ఈ నేపథ్యంలోనే అర్థం చేసుకోవాల్సి ఉంది.అందరికీ ఉపాధి కల్పించినట్లయితే పేదరికం, ఆదాయ అసమానతలను తగ్గించవచ్చు. ప్రభుత్వం, నీతి ఆయోగ్ ప్రధాన మంత్రి ఆర్థిక సలహా మండలి ఈ అంశంపై దృష్టి కేంద్రీకరించాలి. భారత దేశంలో వ్యవసాయం 50 శాతం శ్రామికులకు జీవనాధారం కల్పిస్తోంది. ఈ రంగం అనుబంధ వృత్తి, వ్యాపారాలు, ఉద్యోగాలను పెద్ద సంఖ్యలో అందించగలదు. 2022 కల్లా రైతుల ఆదాయాలను సమయాల్లోనే కాదు, పంటలు విరగ పండిన సంవత్సరాల్లోనూ రైతులకు అరకొర ధరలైనా దక్కడం లేదు. అన్నదాతల ఆదాయాలు పెరగనంత వరకు పేదరికాన్ని నిర్మూలించలేం. ఇక భారతీయ శ్రామికుల్లో 92 శాతం అసంఘటిత రంగాల్లోనే పని చేస్తున్నారు. వారికి వేతనాలు బహు తక్కువ. పింఛన్ల వంటి సామాజిక భద్రత భృతులేవీ లభించవు. పైగా పని పరిస్థితులు దుర్భరం. సాంకేతిక పరిజ్ఞానం వేగంగా


# శ్రీ భద్రకాళి వీరేశ్వరస్వామి దేవాలయ నూతన కమిటీ ప్రమాణ స్వీకారం

**పోలవరం ప్రజా జ్యోతి న్యూస్ అక్టోబర్ 16** పోలవరం మండలం పట్టిసీమలో అతి పురాతనమైన శ్రీ భద్రకాళి వీరేశ్వర దేవాలయం నూతన పాలక మండలి గురువారం ప్రమాణ స్వీకారం చేశారు. పాలకమండలి చైర్మన్‌గా శ్రీ రాజా కొచ్చర్లకోట. వెంకట జగన్నాధరావు, సభ్యులుగా డోకల. నాగేశ్వరరావు, ఎస్. విజయలక్ష్మి, ఎన్. లక్ష్మణ్ ప్రసాద్, పి. నాగభద్రం, ఎన్. హేమలత, ఎం. శ్రీనివాసరావు, ఎం. వెంకటేశ్వరరావు, కే. బుజ్జి, బి.లక్ష్మి, అర్చకులు ఆర్.సూర్య నారాయణ మూర్తిలతో, దేవాదాయ డివిజనల్ ధర్మాదాయ శాఖ ఇన్స్పెక్టర్ చల్లా. ఉదయ బాబు నాయుడు, ఆలయ ఈవో లక్ష్మి, గురువారం ప్రమాణం చేయించారు. ముందుగా చైర్మన్, కమిటీ సభ్యులు పరమశివుని దర్శించుకుని శివుని సన్నిధిలో ప్రమాణస్వీకారం చేశారు. అలాగే పోలవరం మండలంలో ఎంతో పేరుగాంచిన దేవాలయంగా శ్రీ భద్రకాళి వీరేశ్వర దేవాలయం ఉందని భక్తులు స్వామివారి దర్శనానికి అధిక సంఖ్యలో వస్తుంటారు కనుక భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా రూపకల్పన చేయాలని పాలకమండలి సభ్యలకు సూచించారు. దేవాలయ అభివృద్ధికి పాటుపడాలని తెలిపారు. పదవి ఆకాంక్షతో కాకుండా దేవునికి



సేవచేయాలనే దృక్పదంతో ఉండాలని కోరారు. ప్రతి ఏడాదిలాగా శివరాత్రి ఉత్సవాలకు ఎలాంటి ఆటంకం కలగకుండా నిర్వహించాలన్నారు. చైర్మన్ శ్రీ రాజా కొచ్చర్లకోట వెంకట జగన్నాధరావు మాట్లాడుతూ అందరిని కలుపుకొని శివరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తా మన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో లక్ష్మి, పట్టిసీమ గ్రామ సర్పంచ్ శ్రీరామ మూర్తి,పట్టిసీమ సొసైటీ అధ్యక్షులు నునకాని. రాంబాబు, మరియు సభ్యులు, కొత్త పట్టిసీమ సొసైటీ అధ్యక్షులు పూడి. వెంకట్రావు మరియు సభ్యులు, టిడిపి మండల అధ్యక్షులు బొడ్డు కృష్ణ జనసేన, మండల అధ్యక్షుడు గుణపర్తి. చిన్ని, జనసేన మండల వైస్ ప్రెసిడెంట్ తెలగంశెట్టి. రాంప్రసాద్, గూటలా లక్ష్మీ నరసింహ స్వామి





చైర్మన్ ఏ. వెంకటేశ్వరరావు, పాపోలు గణపతి రత్తయ్య, కాకి. అయ్యప్ప, లోవిశెట్టి వీరబాబు, ధర్మేంద్ర, టిడిపి గ్రామ అధ్యక్షులు పూడి. సత్యనారాయణ, జనసేన వీర మహిళ నాయకురాలు స్వాతి, పేర్రి కాంట్రాక్టర్ కె. మణికంఠ, కూటమి నాయకులు, పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాద మృతుల కుటుంబానికి అండగా ఎమ్మెల్యే కాకర్ల సురేష్.

.ప్రమాదంలో తీవ్ర గాయాలైన మేఘన కి అత్యవసర చికిత్స అందించాలని కిమ్స్ వైద్యులకు ఎమ్మెల్యే ఆదేశం..!

మృతి చెందిన వారికి ఇన్సూరెన్స్ క్లైమ్ కోసం, అన్ని ఏర్పాట్లు చేస్తున్న స్థానిక టిడిపి నాయకత్వం..!

మృతుల మట్టి ఖర్చుల నిమిత్తం 20వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేత..!

**కలిగిరి అక్టోబర్ 16(ప్రజా జ్యోతి న్యూస్)** ఉదయగిరి నియోజకవర్గం లోని కలిగిరి మండలం, దూబు గుంట గ్రామం ఎస్సీ కాలనీకి చెందిన, చవలమూడి బాబు, మమత దంపతులు వారి కుమార్తెలు, వైభ, మేఘన, ద్విచక్ర వాహనంపై, కలిగిరికి ఆధార్ నమోదు నిమిత్తం వచ్చి తిరుగు ప్రయాణంలో దూబు గుంట కు వెళుతుండగా, మార్గమధ్యంలోని తెల్లపాడు క్రాస్ రోడ్డు వద్ద, బుధవారం సాయంత్రం బోర్ వెల్స్ లారీ ఢీకొనడంతో ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో చవలమూడీ బాబు, (34)మమత, (27)మరియు వారి కుమార్తె వైభ(8) ప్రమాద సంఘటనలోనే అక్కడికక్కడే మృతి చెందారు. మేఘన కు చేయి నుజ్జు నుజ్జు కావడం తోపాటు తీవ్ర గాయాల పాలయింది. ఈ ప్రమాద విషయాన్ని స్థానిక నాయకులు, పిచ్చ పాటీ చలపతి రెడ్డి ,హాజరత్ రెడ్డి శివరామయ్య,పవన్ కళ్యాణ్, మాలకొండా రెడ్డి, ఎమ్మెల్యే కాకర్ల సురేష్ దృష్టికి తీసుకువెళ్లారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే కాకర్ల సురేష్ మండల నాయకులైన



బిజ్జం వెంకటకృష్ణారెడ్డి, రావులకొల్లు వెంగపనాయుడు,కి మృతుల కుటుంబానికి అండగా నిలవాలని ఎమ్మెల్యే ఆదేశాలు ఇచ్చారు. వెంటనే ఆత్మకూరులో చికిత్స పొందుతున్న మేఘన కు అత్యవసర చికిత్స అందించాలని నెల్లూరులోని కిమ్స్ వైద్యులకు ఎమ్మెల్యే ఫోన్ ద్వారా తెలియజేశారు. హుటాహుటిన ఆత్మకూరు నుండి మేఘనాను నెల్లూరుకు తరలించారు. కిమ్స్ వైద్యులు అత్యవసర చికిత్స అందిస్తున్నారు. అదేవిధంగా మృతుల కుటుంబానికి బోర్



వెల్స్ లారీ ద్వారా ఇన్సూరెన్స్ క్లైమ్ చేసే నిమిత్తం, ఎఫ్ ఐ ఆర్ నమోదు, పోస్టుమార్టం రిపోర్టు తదితర, పనులను స్థానిక నాయకులు దగ్గరుండి చేస్తున్నారు. ఈ కేసు నిమిత్తం అడ్వకేట్ ను నియమించి ఇన్సూరెన్స్ క్లెమ్ పై పర్యవేక్షిస్తున్నారు. అంతేకాకుండా మృతుల కుటుంబానికి మట్టి ఖర్చుల నిమిత్తం 20వేల రూపాయలు కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా స్థానిక నాయకులు అందజేశారు. మృతుల కుటుంబాలకి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ఇచ్చిన అండను, పలువురు ప్రశంసిస్తున్నారు.

# 2.0 సంస్కరణలతో ప్రజల జీవన ప్రమాణాలు మెరుగవుతాయి

**అక్టోబర్ 16 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి )** – జీఎస్టి తగ్గింపుతో ట్రక్కులు, డెలివరీ వ్యాన్లు వంటి వాహనాల కొనుగోలు పై 28 శాతం వున్న జిఎస్టి 18 శాతానికి,తగ్గింది. – ట్రాన్స్ పోర్ట్ వాహనాల ఇన్స్యూరెన్స్ పై గతంలో వున్న 18 శాతం ని 05 శాతానికి తగ్గించారు. – రవాణా ఖర్చులు కూడా తగ్గడంతో నిత్యావసర సరకుల ధరలు కూడా తగ్గుతాయి. – బస్సులు, మినీ బస్సుల కొనుగోలు పై గతంలో 28శాతం వున్న జిఎస్టి 18 శాతానికి తగ్గడంతో ప్యాసింజర్ ట్రాన్స్ పోర్ట్ రంగానికి కూడా ఎంతో మేలు జరిగింది. – జిఎస్టి 2.0 సంస్కరణలతో పేద, మధ్య తరగతి వర్గాలు మరియు రైతులకు ఎంతో ప్రయోజనం. – జీఎస్టీ తగ్గింపుతో ధరలు తగ్గడంతో వ్యాపారస్థులతో పాటు వినియోగదారులు కూడా సంతోషంగా వున్నారు. – ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి. జిఎస్టి 2.0 సంస్కరణలతో వస్తు రవాణాలో కీలక పాత్ర పోషించే వాహనాల కొనుగోలు మరియు మెయింటెనెన్స్ కాస్ట్ తగ్గడంతో సరుకుల రవాణా ఖర్చులు తగ్గి నిత్యావసర సరకుల ధరలు ప్రజలకు అందుబాటులోనికి వస్తాయన్నారు కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి గారు. బుచ్చిరెడ్డి పాళెం పట్టణంలో రవాణా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జిఎస్టి అవగాహన కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొని వినియోగ వస్తువుల ధరలు పెరగడం మరియు తగ్గడంలో రవాణా రంగం పాత్ర గురించి ఈ సందర్భంగా ఆమె గణాంకాలతో సహా వివరించారు. కేవలం గూడ్స్ ట్రాన్ పోర్ట్ రంగమే కాకుండా బస్సులు, మినీ బస్సుల కొనుగోలు పై గతంలో 28శాతం వున్న జిఎస్టి 18 శాతానికి తగ్గడంతో ప్యాసింజర్ ట్రాన్స్ పోర్ట్ రంగానికి కూడా ఎంతో మేలు జరిగిందన్నారు. జిఎస్టి 2.0 సంస్కరణలు లాజిస్టిక్ రంగానికి వరం లాంటివన్నారు జిఎస్టి 2.0 సంస్కరణలతో ట్రాక్టర్ల తగ్గడంతో రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు. గతంలో ఒక ట్రాక్టర్ కొనే రైతు రెండవ ట్రాక్టర్ కొనేందుకు ఆసక్తి చూపుతున్నారన్నారు. ట్రాన్స్ పోర్ట్ వాహనాల ఇన్స్యూరెన్స్ పై గతంలో వున్న 18 శాతం జీఎస్టీని 05 శాతానికి తగ్గించడం శుభ పరిణామమన్నారు. అన్ని రకాల వస్తువులపై ధరలు తగ్గించి ప్రజల కొనుగోలు శక్తి పెంచి దేశ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసే దిశగా కృషి చేస్తున్న ప్రధానమంత్రి చంద్రబాబు నాయుడు, కేంద్రంలోని ప్రభుత్వానికి సంపూర్ణ సహకారం అందిస్తున్న సిఎం చంద్రబాబు నాయుడు గారికి ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి గారు ధన్యవాదాలు తెలియచేసారు. జీఎస్టీ తగ్గింపుతో ధరలు తగ్గి వ్యాపారస్థులతో పాటు వినియోగదారులు కూడా సంతోషంగా వున్నారన్నారు. వివిధ ప్రభుత్వ శాఖలలో జీఎస్టీ తగ్గింపుతో కలిగే ప్రయోజనాలను అధికారులు ప్రజలకు వివరించాలని కోరారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి ఆదేశాలతో గత 22 వ తేదీ నుంచి గ్రామ గ్రామాన అటు వ్యాపారస్థులకు యిటు ప్రజలకు



అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్టు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి గారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రవాణా శాఖ అధికారి కార్తీక్, బుచ్చి మున్సిపల్ ఛైర్ పర్సన్ మోర్ల సుప్రజ, వవ్వేరు బ్యాంక్ ఛైర్మన్ దొడ్ల విజయలక్ష్మి, బుచ్చి అగ్రికల్చర్ కోఆపరేటివ్ బ్యాంక్ ఛైర్మెన్ ఏటూరి శివరామ కృష్ణా రెడ్డి, టిడిపి మండల అధ్యక్షులు గుత్తా శ్రీనివాసరావు, క్లస్టర్ ఇంచార్జ రామానాయుడు, వైస్ ఛైర్మెన్ పఠాన్ నస్రీన్ ఖాన్, జనసేన నాయకులు చప్పిడి శ్రీనివాసులు రెడ్డి, మాధవరావు, బిజెపి నాయకులు కా సా శ్రీనివాసులతో పాటు బుచ్చి పట్టణ కౌన్సిలర్లు పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కొడవలూరు మండలం రాజుపాలెం గ్రామంలోని వెంకటేశ్వర ఇంజనీరింగ్ కాలేజీలో ఉరి వేసుకుని ఉదయ్ కిరణ్ అనే విద్యార్థి ఆత్మహత్య

**అక్టోబర్ 16 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి)** నెల్లూరు జిల్లా..కొడవలూరు మండలం. పోరుమామిళ్ల గ్రామానికి చెందిన ఉదయ్ కిరణ్ వేంకటేశ్వరా కాలేజీ లో డిప్లమా ఫస్టియర్ చదువుతున్నాడు,ఇదే కాలేజీలో ఓ విద్యార్థి ట్యాబ్ పోయిందని ఈ విషయం లో ఉదయ్ కిరణ్ పై అనుమానంతో మహిళా ప్రొఫెసర్ మందలించిందని ఈ కారణంగా మనస్థాపంతో ఉరి వేసుకున్నట్లు సమాచారం.. ఘటనా స్థలానికి చేరుకొని పోలీసులు విచారిస్తున్నారు. .మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తరలించారు,ఉదయ్ కిరణ్ తల్లితండ్రులు, బంధువులు పెద్దఎత్తున కాలేజ్ వద్దకు చేరుకున్నారు,విద్యార్థి సంఘాలు కూడా కాలేజీ ఎదుట బైఠాయించి




## నియోజకవర్గ కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే




**అక్టోబర్ 16 ప్రజా జ్యోతి న్యూస్ డాక్టర్ ప్రతాప్ కడప జిల్లా ప్రతినిధి** ప్రొద్దుటూరు (రూరల్) మండలానికి సంబందించిన (కొత్తపల్లె, సోములవారిపల్లె, దొరసానిపల్లె, గోపవరం) మేజర్ పంచాయితీ నాయకులతో సమావేశం ఏర్పాటు చేసిన వై.యస్.ఆర్.సి.పి రాష్ట్ర అధికార ప్రతినిధి శ్రీ రాచమల్లు శివ ప్రసాద్ రెడ్డి. ఈ సమావేశానికి ప్రొద్దుటూరు నియోజకవర్గానికి నూతనంగా నియమింపబడ్డ పార్టీ పరిశీలకులు పూల శ్రీనివాస రెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వై.యస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు మెడికల్ కాలేజ్ ల ప్రైవేటీకరణను వ్యతిరేకస్తూ కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని ప్రతీ ఒక్కరూ బాధ్యతగా తీసుకొని, మెడికల్ కాలేజీలు ప్రైవేట్ పరం చేస్తే, పేద, మధ్య తరగతి పిల్లలు ఉన్నత విద్యకు దూరం అవుతారన్న విషయాన్ని ప్రతీ ఇంటికీ తెలిసేలా ఈ కార్యక్రమాన్ని నిర్వహించాలని సూచించారు. ఇంకా ఈ కార్యక్రమంలో ప్రొద్దుటూరు మండల అధ్యక్షులు సానబోయిన శేఖర్ యాదవ్, మండల కన్వీనర్ మార్తల ఓబుళరెడ్డి, వై.యస్.ఆర్.సి.పి కడప జిల్లా ఉపాధ్యక్షులు పోరెడ్డి నరసింహారెడ్డి మరియు పలువురు వై.యస్.ఆర్.సి.పి నాయకులు పాల్గొన్నారు.

## పట్టిసీమ దేవాలయాలకు నియమితులైన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేసిన...లోవిశెట్టి వీరబాబు



**పోలవరం ప్రజా జ్యోతి న్యూస్ అక్టోబర్ 16** పోలవరం మండలం పట్టిసీమ భవన నారాయణస్వామి దేవస్థానం సభ్యులుగా నియమితులైన లోవి శెట్టి. రాముకి, శ్రీ భద్రకాళి వీరేశ్వర కమిటీ సభ్యులుగా నియమితులైన నునకాని. లక్ష్మణ ప్రసాద్ కి, లోవిశెట్టి. వీరబాబు, ధర్మేంద్ర పుష్ప గుచ్చం అందించి శుభాకాంక్షలు తెలియచేశారు.

## కూటమి ప్రభుత్వం కుట్రలు తిప్పికొట్టేలా ప్రొద్దుటూరులో కోటి సంతకాల సేకరణ

**అక్టోబర్ 16 ప్రజా జ్యోతి న్యూస్ డాక్టర్ ప్రతాప్ కడప జిల్లా ప్రతినిధి** మెడికల్ కాలేజీ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కూటమి ప్రభత్వం తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ, మాజీ ముఖ్యమంత్రి శ్రీ వై.యస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఇవాళ ప్రొద్దుటూరులోని శివాలయం సర్కిల్ వద్ద ఏర్పాటు చేసిన శిబిరంలో 3వ రోజు అయిన నేడు యువజన విభాగం ఆధ్వర్యంలో సంతకాల సేకరణ. ఈ కార్యక్రమంలో వై.యస్.ఆర్.సి.పి ప్రొద్దుటూరు యువజన విభాగం అధ్యక్షులు ద్వార్శల గురునాథ్ రెడ్డి, కడప జిల్లా యువజన విభాగం ఉపాధ్యక్షులు మోడెమ్ సందీప్, సోషల్ మీడియా విభాగం కడప జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబెర్ మద్దు సురేష్, బాలాజీ నివాస్ ఎం.పీ.టీ.సీ మరియు పలువురు యువజన విభాగం సభ్యులు పాల్గొన్నారు.




## సూపర్ జిఎస్టీ...సూపర్ సేవింగ్స్ పోస్టర్లు ఆవిష్కరించిన కలెక్టర్

**అక్టోబర్ 16 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి)** సూపర్ జిఎస్టి సూపర్ సేవింగ్స్ వలన రవాణా రంగంలో కలిగే ప్రయోజనాలను తెలిపే పోస్టర్లను, బ్యానర్‌ను కలెక్టర్ హిమాన్షు శుక్ల ఆవిష్కరించారు. గురువారం తిక్కన ప్రాంగణంలో జరిగిన కార్యక్రమంలో ఈ పోస్టర్లను కలెక్టర్ ఆవిష్కరించారు. జిఎస్టీ తగ్గింపు వలన ధరలు తగ్గిన బైక్‌లు, కార్లు వివరాలను రవాణాశాఖ ఆధ్వర్యంలో విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. సుమారు పదివేల నుంచి లక్ష రూపాయలకు పైగా ధరలు తగ్గినట్లు రవాణా శాఖ అధికారులు వివరించారు. ఈ కార్యక్రమంలో జిఎస్టి కమిషనర్ కిరణ్‌కుమార్, రవాణాశాఖ డిప్యూటీ కమిషనర్ చందర్, ఆర్టీవో ఎండి మథాని, ఎంవిఐ మహమ్మద్ రఫీ తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ పద్మావతి అమ్మవారి సేవలో హిమాయత్‌నగర్ టీటీడీ ఎల్ ఎ సి చైర్మన్

**తిరుపతి జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి** తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారిని తెలంగాణ హిమాయత్‌నగర్ టీటీడీ ఎల్ ఎ సి చైర్మన్ నేమూరి శంకర్ గౌడ్ కుటుంబ సమేతంగా గురువారం దర్శించుకున్నారు. ఆలయ అధికారులు దర్శన్ ఏర్పాట్లు చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ముందుగా ఆలయం వద్ద చేరుకున్న టీటీడీ ఎల్ ఎ సి చైర్మన్ నేమూరి శంకర్ గౌడ్ కు తిరుపతి జనసేన టౌన్ సెక్రటరీ , 44 వ వార్డు జనసేన అధ్యక్షుడు సాయి దేవ్ యాదవ్ ఘనంగా స్వాగతం పలికారు.నేమూరి శంకర్ గౌడ్ ముందుగా ఆలయ ధ్వజస్తంభానికి మొక్కులు తీర్చుకున్న అనంతరం శ్రీ పద్మావతి అమ్మవారి కుంకుమార్చన సేవలో పాల్గొన్నారు. దర్శన అనంతరం వేద ఆశీర్వచన మండపంలో రుత్వికులు వేద ఆశీర్వచనం అందించగా ఆలయ అధికారులు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయం వెలుపల వేమూరి శంకర్ గౌడ్ మీడియాతో మాట్లాడుతూ హిమాయత్ నగర్ ఎల్ఎసి చైర్మన్గా గా బాధ్యతలు చేపట్టిన అనంతరం మొదటిసారిగా శ్రీ పద్మావతి అమ్మవారిని దర్శించుకోవడం చాలా సంతోషకరంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు.



# జీఎస్టీ 2.0 తో ప్రజల కళ్ళల్లో ఆనందం..

– ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి.....!





**బుచ్చిరెడ్డిపాలెం అక్టోబర్ 16(ప్రజా జ్యోతి న్యూస్ )** జిఎస్టి 2.0 సంస్కరణలతో వస్తు రవాణాలో కీలక పాత్ర పోషించే వాహనాల కొనుగోలు మరియు మెయింటెనెన్స్ కాస్ట్ తగ్గడంతో సరుకుల రవాణా ఖర్చులు తగ్గి నిత్యావసర సరకుల ధరలు ప్రజలకు అందుబాటులోనికి వస్తాయన్నారు. కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అన్నారు. బుచ్చిరెడ్డి పాళెం పట్టణంలో రవాణా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జిఎస్టి అవగాహన కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొని వినియోగ వస్తువుల ధరలు పెరగడం మరియు తగ్గడంలో రవాణా రంగం పాత్ర గురించి వివరించారు. ఈ సందర్భంగా ఆమె గణాంకాలతో సహా వివరించారు. కేవలం గూడ్స్ ట్రాన్ పోర్ట్ రంగమే కాకుండా బస్సులు, మినీ బస్సుల కొనుగోలు పై గతంలో 28శాతం వున్న జిఎస్టి 18 శాతానికి తగ్గడంతో ప్యాసింజర్ ట్రాన్స్ పోర్ట్ రంగానికి కూడా ఎంతో మేలు జరిగిందన్నారు. జిఎస్టి 2.0 సంస్కరణలు లాజిస్టిక్ రంగానికి వరం లాంటివన్నారు జిఎస్టి 2.0 సంస్కరణలతో ట్రాక్టర్ల తగ్గడంతో రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు. గతంలో ఒక ట్రాక్టర్ కొనే రైతు రెండవ ట్రాక్టర్ కొనేందుకు ఆసక్తి చూపుతున్నారన్నారు. ట్రాన్స్ పోర్ట్ వాహనాల ఇన్సూరెన్స్ పై గతంలో వున్న 18 శాతం జీఎస్టీని 05 శాతానికి తగ్గించడం శుభ పరిణామమన్నారు. అన్ని రకాల వస్తువులపై ధరలు తగ్గించి ప్రజల కొనుగోలు శక్తి పెంచి దేశ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసే దిశగా కృషి చేస్తున్న ప్రధానమంత్రి చంద్రబాబు నాయుడు, కేంద్రంలోని ప్రభుత్వానికి సంపూర్ణ సహకారం అందిస్తున్న సిఎం చంద్రబాబు నాయుడు గారికి ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి గారు ధన్యవాదాలు తెలియచేసారు. జీఎస్టీ తగ్గింపుతో ధరలు తగ్గి వ్యాపారస్థులతో పాటు వినియోగదారులు కూడా సంతోషంగా వున్నారన్నారు. వివిధ ప్రభుత్వ శాఖలలో జీఎస్టీ తగ్గింపుతో కలిగే ప్రయోజనాలను అధికారులు ప్రజలకు వివరించాలని కోరారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి ఆదేశాలతో గత 22 వ తేదీ నుంచి గ్రామ గ్రామాన అటు వ్యాపారస్థులకు యిటు ప్రజలకు అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్టు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి గారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రవాణా శాఖ అధికారి కార్తీక్, బుచ్చి మున్సిపల్ ఛైర్ పర్సన్ మోర్ల సుప్రజ, వవ్వేరు బ్యాంక్ ఛైర్మన్ దొడ్ల విజయలక్ష్మి, బుచ్చి అగ్రికల్చర్ కోఆపరేటివ్ బ్యాంక్ ఛైర్మెన్ ఏటూరి శివరామ కృష్ణా రెడ్డి, టిడిపి మండల అధ్యక్షులు గుత్తా శ్రీనివాసరావు, క్లస్టర్ ఇంచార్జ్ రామానాయుడు, వైస్ ఛైర్మెన్ పఠాన్ నస్రీన్ ఖాన్, జనసేన నాయకులు చప్పిడి శ్రీనివాసులు రెడ్డి, మాధవరావు, బిజెపి నాయకులు కా సా శ్రీనివాసులతో పాటు బుచ్చి పట్టణ కౌన్సిలర్లు పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ..ఏఐ గూగుల్ డేటా సెంటర్ వైజాగ్ కు రావటం శుభపరిణామం.

**...సీఎం చంద్రబాబుకు, మంత్రి నారా లోకేష్ కు , ఎమ్మెల్యే కాకర్ల సురేష్ కు, ఎన్డీఏ కూటమి కి కృతజ్ఞతలు తెలుపుతూ.....**

**హర్షం వ్యక్తం చేసిన సీతారామపురం మాజీ జడ్పీటీసీ సభ్యురాలు కలివెల జ్యోతి....!**



**సీతారామపురం అక్టోబర్16(ప్రజా జ్యోతి న్యూస్)** విశాఖపట్నం కేంద్రంగా 1.33 లక్షల కోట్ల పెట్టుబడితో గూగుల్ సంస్థ డేటా సెంటర్ ఏర్పాటు చేయనుండటంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి ,యువనేత మంత్రి నారా లోకేష్ బాబుకి మరియు ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ కి,ఎన్డీఏ కూటమిలో భాగస్వాములకు కృతజ్ఞతలు తెలియజేస్తూ సీతారామపురం మాజీ జడ్పీటీసీ సభ్యురాలు కలివెల జ్యోతి హర్షం వ్యక్తం చేశారు.ఇది రాష్ట్ర అభివృద్ధిలో చిరస్థాయిగా నిలిచిపోతుందని పేర్కొన్నారు. రూ.1.33 లక్షల కోట్ల పెట్టుబడులతో సుమారు 1.88 లక్షల ఉద్యోగాలు రాష్ట్రానికి తీసుకువచ్చిన సీఎం చంద్రబాబుకి, మంత్రి నారా లోకేష్ కి, కూటమి ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్ర సాంకేతిక రంగంలో వినూత్న మార్పులు చోటు చేసుకుంటాయని, సాంకేతికంగా దేశంలో రాష్ట్రం తొలిస్థానంలో నిలుస్తుందన్నారు. ప్రపంచం మొత్తం నేడు సిటీ ఆఫ్ డెస్టినీ గా విశాఖ వైపు చూసేలా సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ చొరవ చూపారన్నారు. దేశంలోనే తొలి ఏఐ హబ్బు గూగుల్ క్లౌడ్ సంస్థ విశాఖలో ఏర్పాటు చేయబోతోందన్నారు. ఈ డేటా సెంటర్ ద్వారా గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం కావడంతో పాటు వ్యవసాయం, వైద్యం, విద్య రంగాలు మెరుగుపడతాయన్నారు.దీంతో అంతర్జాతీయ స్థాయిలో విశాఖపట్నం కనెక్టివిటీ కేంద్రంగా మారనుందన్నారు. ప్రపంచ దేశాలలో అమెరికా తర్వాత అతి పెద్ద గూగుల్ క్లౌడ్ సమస్త విశాఖలో ఏర్పాటు చేయడం శుభపరిణామం అన్నారు. దేశం మొత్తం గర్వించే సమస్త రాష్ట్రానికి వస్తే దేశవ్యాప్తంగా అందరూ ఎన్డీఏ ప్రభుత్వాన్ని ప్రశంసిస్తుంటే వైసీపీ నేతలు స్వాగతించకుండా గూగుల్ సంస్థకు భూములు ఇవ్వకుండా అడ్డుపడి దుష్ప్రచారం చేయడం దుర్మార్గం చర్య అని ఆమె ధ్వజమెత్తారు.

# 2.0 సంస్కరణలతో ప్రజల జీవన ప్రమాణాలు మెరుగవుతాయి...

- జిఎస్టి తగ్గింపుతో ట్రక్కులు, డెలివరీ వ్యాన్లు వంటి వాహనాల కొనుగోలు పై 28 శాతం వున్న జిఎస్టి 18 శాతానికి,తగ్గింది....!
- ట్రాన్స్ పోర్ట్ వాహనాల ఇన్స్యూరెన్స్ పై గతంలో వున్న 18 శాతం జిఎస్టి ని 05 శాతానికి తగ్గించారు....!
- రవాణా ఖర్చులు కూడా తగ్గడంతో నిత్యావసర సరకుల ధరలు కూడా తగ్గుతాయి...!
- బస్సులు, మినీ బస్సుల కొనుగోలు పై గతంలో 28శాతం వున్న జిఎస్టి 18 శాతానికి తగ్గడంతో ప్యాసింజర్ ట్రాన్స్ పోర్ట్ రంగానికి కూడా ఎంతో మేలు జరిగింది...!
- జిఎస్టి 2.0 సంస్కరణలతో పేద, మధ్య తరగతి వర్గాలు మరియు రైతులకు ఎంతో ప్రయోజనం.....!
- జీఎస్టీ తగ్గింపుతో ధరలు తగ్గడంతో వ్యాపారస్థులతో పాటు వినియోగదారులు కూడా సంతోషంగా వున్నారు...!
- ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి.








**నెల్లూరు బ్యూరో అక్టోబర్ 16(ప్రజాజ్యోతి న్యూస్)** జిఎస్టి 2.0 సంస్కరణలతో వస్తు రవాణాలో కీలక పాత్ర పోషించే వాహనాల కొనుగోలు మరియు మెయింటెనెన్స్ కాస్ట్ తగ్గడంతో సరుకుల రవాణా ఖర్చులు తగ్గి నిత్యావసర సరకుల ధరలు ప్రజలకు అందుబాటులోనికి వస్తాయన్నారు కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి గారు. బుచ్చిరెడ్డి పాళెం పట్టణంలో రవాణా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జిఎస్టి అవగాహన కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొని వినియోగ వస్తువుల ధరలు పెరగడం మరియు తగ్గడంలో రవాణా రంగం పాత్ర గురించి ఈ సందర్భంగా ఆమె గణాంకాలతో సహా వివరించారు. కేవలం గూడ్స్ ట్రాన్ పోర్ట్ రంగమే కాకుండా బస్సులు, మినీ బస్సుల కొనుగోలు పై గతంలో 28శాతం వున్న జిఎస్టి 18 శాతానికి తగ్గడంతో ప్యాసింజర్ ట్రాన్స్ పోర్ట్ రంగానికి కూడా ఎంతో మేలు జరిగిందన్నారు. జిఎస్టి 2.0 సంస్కరణలు లాజిస్టిక్ రంగానికి వరం లాంటివన్నారు జిఎస్టి 2.0 సంస్కరణలతో ట్రాక్టర్ల తగ్గడంతో రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు. గతంలో ఒక ట్రాక్టర్ కొనే రైతు రెండవ ట్రాక్టర్ కొనేందుకు ఆసక్తి చూపుతున్నారన్నారు. ట్రాన్స్ పోర్ట్ వాహనాల ఇన్స్యూరెన్స్ పై గతంలో వున్న 18 శాతం జీఎస్టీని 05 శాతానికి తగ్గించడం శుభ పరిణామమన్నారు. అన్ని రకాల వస్తువులపై ధరలు తగ్గించి ప్రజల కొనుగోలు శక్తి పెంచి దేశ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసే దిశగా కృషి చేస్తున్న ప్రధానమంత్రి చంద్రబాబు నాయుడు, కేంద్రంలోని ప్రభుత్వానికి సంపూర్ణ సహకారం అందిస్తున్న సిఎం చంద్రబాబు నాయుడు గారికి ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి గారు ధన్యవాదాలు తెలియచేసారు. జీఎస్టీ తగ్గింపుతో ధరలు తగ్గి వ్యాపారస్థులతో పాటు వినియోగదారులు కూడా సంతోషంగా వున్నారన్నారు. వివిధ ప్రభుత్వ శాఖలలో జీఎస్టీ తగ్గింపుతో కలిగే ప్రయోజనాలను అధికారులు ప్రజలకు వివరించాలని కోరారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి ఆదేశాలతో గత 22 వ తేదీ నుంచి గ్రామ గ్రామాన అటు వ్యాపారస్థులకు యిటు ప్రజలకు అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్టు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి గారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రవాణా శాఖ అధికారి కార్తీక్, బుచ్చి మున్సిపల్ ఛైర్ పర్సన్ మోర్ల సుప్రజ, వవ్వేరు బ్యాంక్ ఛైర్మన్ దొడ్ల విజయలక్ష్మి, బుచ్చి అగ్రికల్చర్ కోఆపరేటివ్ బ్యాంక్ ఛైర్మెన్ ఏటూరి శివరామ కృష్ణా రెడ్డి, టిడిపి మండల అధ్యక్షులు గుత్తా శ్రీనివాసరావు, క్లస్టర్ ఇంచార్జ్ రామానాయుడు, వైస్ ఛైర్మెన్ పఠాన్ నస్రీన్ ఖాన్, జనసేన నాయకులు చప్పిడి శ్రీనివాసులు రెడ్డి, మాధవరావు, బిజెపి నాయకులు కా సా శ్రీనివాసులతో పాటు బుచ్చి పట్టణ కౌన్సిలర్లు పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సర్వేపల్లిలో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్

వెంకటాచలం టోల్ ప్లాజా సమీపంలో స్థల పరిశీలన చేసిన శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి




**అక్టోబర్ 16 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి )** సర్వేపల్లి నియోజకవర్గంలో స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ సెంటర్ అభివృద్ధి చేయడమే నా లక్ష్యం. వైసీపీ ఐదేళ్ల పాలనలో స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ ను మూలన పెట్టేశారు. 2014-19 మధ్య రాష్ట్రంలో 2.29 లక్షల మంది ట్రైన్ అయ్యారు. ఆదిశంకర కళాశాలలో రూ.22 కోట్లతో ఎక్విప్మెంట్ ఏర్పాటు చేయగా 9500 మంది శిక్షణ పొందారు. చంద్రబాబు నాయుడు చేసిన కృషి అంతా జగన్ రెడ్డి పాలనలో మట్టిలో కలిసిపోయింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ కు మళ్లీ మంచిరోజులొచ్చాయి. వివిధ రంగాల్లో శిక్షణ పొందడం ద్వారా యువత ఉపాధి అవకాశాలు పొందే అవకాశం ఉంది. వెంకటాచలం వద్ద 2 ఎకరాల్లో ట్రైనింగ్ సెంటర్ ఏర్పాటు చేసే సన్నాహాల్లో ఉన్నాం. రూ.2.29 కోట్లతో భవనాలు నిర్మించి రూ.43 లక్షలతో ఎక్విప్ మెంట్ తెచ్చేందుకు నా శాయశక్తులా కృషి చేస్తున్నా


## ప్రతిభ చూపించి... బహుమతులు సాధించి...!



**బుచ్చిరెడ్డిపాలెం అక్టోబర్ 16 ( ప్రజా జ్యోతి న్యూస్)** జాతీయస్థాయిలో నిర్వహించిన పద్యాల పోటీలలో తొలి 20 స్థానాలలో బాలికోన్నత పాఠశాల విద్యార్థినిలు నిలవడం గర్వకారణమని బుచ్చిరెడ్డిపాలెం మండల విద్యాశాఖాధికారి యం. దిలీప్ కుమార్ అన్నారు. బుచ్చిరెడ్డిపాలెం నగర పంచాయతీ పెద్దూరు బెజవాడ బుజ్జమ్మ జిల్లాపరిషత్ బాలికోన్నత పాఠశాలలో లవ్ పీపుల్ ఫౌండేషన్ నిర్వహించిన వేమన పద్యాల జాతీయ పోటీలలో 13,16 స్థానాలు పొందిన పి.పావని, ఎం.లక్ష్మీ ప్రసన్నలను అభినందించి గురువారం బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేమన పద్యాలలో విలువలు, జీవన నైపుణ్యాలు,లోకం పోకడ ఉంటాయన్నారు. సామాన్యులకు అర్థమయ్యే రీతిలో సాహిత్యాన్ని పరిచయం చేసిన వేమనలోకం వీడి ఆరు శతాబ్దాలైన అందరి హృదయాలలో చిరస్థాయిగా ఉన్నారన్నారు. తెలుగు సాహిత్యాన్ని అందరికీ అందిస్తూ, మధురిమలను పంచుతూ, విశేష కృషి సల్పుతున్న గండికోట సుధీర్ కుమార్ ను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు ఎం. సుజాత, తెలుగు ఉపాధ్యాయులు రమణమ్మ, రాధిక, విద్యార్థులు పాల్గొన్నారు.

## పశు పోషకులు జాగ్రత్త వహించాలి!

డాక్టర్ “ఎస్వి రాఘవేంద్ర శర్మ”



**సీతారామపురం అక్టోబర్ 16 (ప్రజా జ్యోతి న్యూస్)**వర్షాకాలం లో పశు పోషకులు జాగ్రత్తగా వ్యవహరించాలని సీతారామపురం పశువైద్యాధికారి డాక్టర్ ఎస్వీ రాఘవేంద్ర శర్మ గురువారం పశు పోషకులకు సంబంధించి పలు సూచనలు,సలహాలు అందజేశారు. పశువుల కోసం మంచి నీటిని అందుబాటులో ఉంచాలని పాక లలో చిత్తడి లేకుండా చూసుకోవాలని .బ్లీచింగ్ లేదా సున్నంని చల్లాలని, వేపాకు పొగ వేసుకోవాలని దోమలు, ఈగలు లేకుండా చూసుకోవాలని డాక్టర్ రాఘవేంద్ర శర్మ పేర్కొన్నారు. అలాగే జిల్లేడు ఆకుల పొగ వేయడం ద్వారా కొంత వరకు శ్వాస సంబంధిత వ్యాధులు నయం చేసుకోవచ్చు అన్నారు. గిట్టలు వాచి పోకుండా 5 శాతం ఫార్మాలిన్ లేక మైలు తుత్తం ద్రావణం లో గిట్టలు ముంచితే,కొంతమేర నొప్పుల నుండి ఉపశమనం లభించ వచ్చు అని, గురక వ్యాధి రాకుండా టీకాలు తప్పక వేయించుకోవాలని సూచించారు. పశువులకు ఏదైనా అనారోగ్య సమస్యలు వస్తే, రైతు సేవా కేంద్రం ద్వారా పాస్ వైద్యాధికారి కి తెలియ జేయాలి అని కోరారు. అలాగే గొర్రెలు, మేకల పెంపకం దారులు కొండల్లోకి తోలుకొని పోరాదని శరీర ఉష్ణోగ్రత తగ్గిపోకుండా చూసుకోవాలని, నెలలోపు గొర్రె, మేకపిల్లలను చలిగాలుల నుండి రక్షించుకోవాలని సూచించారు. అవసరాన్ని బట్టి గొర్రెలకు, మేకలకు ముందస్తు జాగ్రత్తగా ప్రభుత్వం ఉచితంగా ఇచ్చే హెచ్ ఎస్,ఈటి నేలమురక, పిల్లి ముసర, నీలి నాలుక వ్యాధులకు టీకాలు వేయించుకోవాలని డా.ఎస్ వి రాఘవేంద్ర శర్మ రైతులకు విజ్ఞప్తి చేశారు.

## పెద్ద కార్యంలో పచ్చని మొక్కలు పంపిణీ



**పోడూరు /ఆచంట, ప్రజాజ్యోతి న్యూస్ (రిపోర్టర్ కేకే ఆర్ వెంకట్ ).**పశ్చిమ గోదావరి జిల్లా ఆచంట మండలం వల్లూరు గ్రామంలోని కాసాని వారి పాలెంలో ఇటీవల మరణించిన మట్టా విజయలక్ష్మి పెద్ద కార్యంకు హాజరైన బంధుమిత్రులకు విజయలక్ష్మి గుర్తుగా కుటుంబ సభ్యులు గులాబీ మొక్కలను గురువారం అందజేశారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు మాట్లాడుతూ పర్యావరణంకి హాని కలిగించే వస్తువులను పంపిణీ చేసే కన్నా పర్యావరణ పరిరక్షణ కు మొక్కలు పంపిణీ చేయడం సమాజానికి శ్రేయస్కరం అని గులాబీ మొక్కలను అందజేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో మట్టా శ్రీమన్నారాయణ, మణికంఠ, ఉదయభాను, రుత్విక, మిద్దే దుర్గా రమేష్, లావణ్య, బత్తిన శివ కుమార్, లీలా కుమారి తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

# ఘనంగా అంతర్జాతీయ బాలిక దినోత్సవ వేడుకలు.

**పోడూరు /ఆచంట.అక్టోబర్ 16,ప్రజాజ్యోతి న్యూస్ (రిపోర్టర్ కేకే ఆర్ వెంకట్ ).** బాలికలపై జరుగుతున్న అత్యాచారాలు అనర్థాలను నివారించి హక్కులను తెలియజేసేందుకు ఐక్యరాజ్యసమితి అంతర్జాతీయ బాలికల దినోత్సవాన్ని ప్రకటించిందని ఎంపీడీవో బిఎస్ఎస్ కృష్ణమోహన్ అన్నారు. గురువారం అంతర్జాతీయ బాలిక దినోత్సవాన్ని పురస్కరించుకొని పెనుమంట్ర ఐసిడిఎస్ ఆధ్వర్యంలో సిడిపిఓ ఏ కృష్ణకుమారి అధ్యక్షతన స్థానిక రామేశ్వర స్వామి సత్రంలో సమావేశం నిర్వహించారు . ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళ ఆత్మగౌరవాన్ని కాపాడడం కోసం పోరాటం చేసిన ఎలానార్ రోజ్ వైల్డ్ పుట్టినరోజు నాడు అంతర్జాతీయ బాలికల దినోత్సవం గా ఐక్యరాజ్యసమితి గుర్తించిందన్నారు. బాలికలు ఎదుర్కొంటున్న లింగ, అసమానతలు, విద్య, పోషణ, చట్టపరమైన హక్కులు, వైద్య సంరక్షణ, రక్షణ, హింస బలవంతపు బాల్య వివాహాలు, వివక్షత పై అవగాహన పెంచడం ఈ దినోత్సవం యొక్క ముఖ్య ఉద్దేశం అన్నారు. బాలికలు యువతులు వారి వారి రంగాల్లో ప్రసారం పరిశోధనలకు సంబంధించి సాధించిన అభివృద్ధిని ప్రతిబింబించేలా ఈ దినోత్సవ వేడుకలు జరుపుకోవడం గర్వకారణం అన్నారు. అభివృద్ధి చెందుతున్న దేశాల్లో బాలికలను సంరక్షించే ప్రాముఖ్యతపై అవగాహన పెంచుతుందన్నారు. ముఖ్యంగా బాల్య వివాహాలను రూపుమాపడం, బాలికల విద్య కోసం నూతనత్వం, కౌమర బాలికలను సాధికార పరచడం, హింసను రూపుమాపడం, లింగ బేధం లేకుండా బాల్య వివాహాలు వల్ల జరిగే అనర్థాలను ప్రజలకు తెలియజేసేందుకు బాలికల దినోత్సవం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఈ సందర్భంగా బాలికలకు పోటీలు నిర్వహించే బహుమతుల ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దిగమర్తి సూర్యకుమారి, వైస్ ఎంపీపీ తాళం శ్రీనివాసరావు, ఎంపీటీసీ దాసిరెడ్డి అంతర్జాతీయ బాలిక దినోత్సవ వేడుకలు..ప్రజాశక్తి ఆచంట. బాలికలపై జరుగుతున్న అత్యాచారాలు అనర్థాలను నివారించి హక్కులను తెలియజేసేందుకు ఐక్యరాజ్యసమితి అంతర్జాతీయ బాలికల దినోత్సవాన్ని ప్రకటించిందని ఎంపీడీవో బిఎస్ఎస్ కృష్ణమోహన్ అన్నారు. అంతర్జాతీయ బాలిక దినోత్సవాన్ని పురస్కరించుకొని పెనుమంట్ర ఐసిడిఎస్ ఆధ్వర్యంలో



సిడిపిఓ ఏ కృష్ణకుమారి అధ్యక్షతన గురువారం స్థానిక రామేశ్వర స్వామి సత్రంలో జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ మహిళ ఆత్మగౌరవాన్ని కాపాడడం కోసం పోరాటం చేసిన ఎలానార్ రోజ్ వైల్డ్ పుట్టినరోజు నాడు అంతర్జాతీయ బాలికల దినోత్సవం గా ఐక్యరాజ్యసమితి గుర్తించిందన్నారు. బాలికలు ఎదుర్కొంటున్న లింగ, అసమానతలు, విద్య, పోషణ, చట్టపరమైన హక్కులు, వైద్య సంరక్షణ, రక్షణ, హింస బలవంతపు బాల్య వివాహాలు, వివక్షత పై అవగాహన పెంచడం ఈ దినోత్సవం యొక్క ముఖ్య ఉద్దేశం అన్నారు. బాలికలు యువతులు వారి వారి రంగాల్లో ప్రసారం పరిశోధనలకు సంబంధించి సాధించిన అభివృద్ధిని ప్రతిబింబించేలా ఈ దినోత్సవ వేడుకలు జరుపుకోవడం గర్వకారణం అన్నారు. అభివృద్ధి చెందుతున్న దేశాల్లో బాలికలను సంరక్షించే ప్రాముఖ్యతపై అవగాహన పెంచుతుందన్నారు. ముఖ్యంగా బాల్య వివాహాలను రూపుమాపడం, బాలికల విద్య కోసం నూతనత్వం, కౌమర బాలికలను సాధికార పరచడం, హింసను రూపుమాపడం, లింగ బేధం లేకుండా బాల్య వివాహాలు వల్ల జరిగే అనర్థాలను ప్రజలకు తెలియజేసేందుకు బాలికల దినోత్సవం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఈ సందర్భంగా బాలికలకు పోటీలు నిర్వహించే బహుమతుల ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దిగమర్తి సూర్యకుమారి, వైస్ ఎంపీపీ తాళం శ్రీనివాసరావు, ఎంపీటీసీ దాసిరెడ్డి పుణ్యావతి, తాసిల్దార్ జి కనకరాజు, ఎంఈఓ పి రాజేంద్రప్రసాద్, ఐసిడిఎస్ సూపర్వైజర్లు శ్యామలాంబ పోచమ్మ తదితరులు పాల్గొన్నారు.

# కల్తీ మద్యం తయారీ తప్పు అని చెప్పినందుకు జోగి రమేష్ పైనే కుట్రలా

ఎంపీపీ వేములకొండ తిరుపతమ్మ

**జి.కొండూరు:( అక్టోబర్ 16 ప్రజా జ్యోతి ఎన్టీఆర్ జిల్లా బ్యూరో బి.నాగేశ్వరరావు):** మండల కేంద్రమైన జి. కొండూరు లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వేములకొండ సాంబశివరావు ఇంటి ప్రాంగణంలో గురువారం మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో.... విలేకరుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు వేములకొండ లక్ష్మీ తిరుపతమ్మ, విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.... గత పది రోజుల నుండి కల్తీ మద్యం తయారీ గురించి ప్రతి ఒక్కరు మాట్లాడుతున్నారన్నారు. అసలు మొదట ఎక్సైజ్ శాఖ వారికి విషయం తెలియడంతో వారు విచారణ చేస్తుండగా,ప్రతిపక్షనేతగా ఉన్న జోగి రమేష్ ప్రజా సమస్యల మీద స్పందించి కల్తీ మద్యం గురించి ప్రభుత్వాన్ని నిలదీసి, ప్రజలకు న్యాయం చేయాలని తలంపుతో.... ఎక్సైజ్ శాఖ అధికారులు ఎంక్వయిరీ చేస్తున్న గోడెన్ కు, జోగి రమేష్ వెళ్లి పరిశీలించడం జరిగిందని,ఎక్సైజ్ శాఖ అధికారులు గోడెన్ లో తయారు చేసిన కల్తీ మద్యం ను పట్టుకోవడంతో... ఆ సమయంలో జోగి రమేష్ కల్తీ మద్యం తయారు చేయడం తప్పని... చెప్పడంతో పాలక పార్టీ నేతలు వెంటనే ఎదురు దాడి చేయడం కోసం, తప్పు అని చెప్పిన జోగి రమేష్ పైనే ఆరోపణ చేస్తూ కల్తీ మద్యం జోగి రమేష్ ద్వారానే తయారయిందని తప్పుడు మాటలు చెబుతూ,కుట్ర చేయడం పాలక పార్టీకి తగదన్నారు. ప్రజా సమస్యల పై మాట్లాడే జోగి రమేష్ పైనే, తప్పుడు కేసులు వేయడం తగదన్నారు. ఇంకా 16 నెలలుగా ఈ కల్తీ మద్యం తయారవుతుందని చెప్పే పాలక పార్టీ జరుగుతున్న ఘోరాన్ని చూసి కళ్ళు మూసుకుందా అని ప్రశ్నించారు. అధికార పార్టీ ప్రతిపక్ష పార్టీ నాయకులపై తప్పుడు కేసులు పెడుతున్నారని, ఇది కరెక్టేనా అని ప్రశ్నించారు.రాష్ట్రంలో గత వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ హయాంలో... నవరత్నాలు ద్వారా జగన్మోహన్ రెడ్డి అనేక సంక్షేమ పథకాలు అందించారన్నారు. ఈ సందర్భంగా నే మండల జడ్పిటిసి మెంబర్ మందా జక్రధరావు(జక్రి) మాట్లాడుతూ.... జోగి రమేష్ అనే నాయకుడు బడుగు.. బలహీన వర్గాల నాయకుడు అన్నారు. గతంలో ఈ తెలుగుదేశం పార్టీ నేతలే... వసంత వెంకట కృష్ణ ప్రసాద్ ని కూడా విమర్శించారని, ఆ విషయం మీడియాకు తెలియదా?ఇలాంటి వారి మాటలు పరిగణ లోకి తీసుకోవాల్సిన అవసరం లేదన్నారు. నేడు రాష్ట్రంలో అక్రమ మద్యం...నారా వారి సారా ఏరులై పారుతుందన్నారు. పాలక పార్టీ ఇప్పుడైనా నారా వారి సారా ఎందుకు పారుతుందో.... రాష్ట్ర ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. ఈ సందర్భంగానే మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు రాజప్ప-మాధవి మాట్లాడుతూ.... ఇందిరా ప్రియదర్శిని పత్రికా ముఖంగా మాట్లాడుతూ... జోగి రమేష్ గురించి చులకనగా మాట్లాడడం ఎంతవరకు సబబు అన్నారు. గత ప్రభుత్వంలో ఇదే వసంత వెంకట కృష్ణ ప్రసాద్ ను తిట్లు తిట్టి ఆరపోసిన మీరు, నేడు వసంత కృష్ణ ప్రసాద్ దేవుడు అయ్యాడా? మీరు ఒక మహిళ నాయకురాలుగా ఉండి, ఎదుటివారిని ఎలా గౌరవించాలో...మీకు తెలియదా? ఇప్పటికైనా ఇందిరా ప్రియదర్శిని పద్ధతి మార్చుకోవాలని మాధవి కోరారు. ఈరోజు ఇబ్రహీంపట్నం బూడిద వలన ఎంత కాలుష్యం అవుతుందో?ఎంతమందికి ప్రాణాలు పోతున్నాయో?అధికార పార్టీ నాయకులకు తెలియదా?అని సూటిగా ప్రశ్నించారు మాధవి. ఈ కల్తీ మద్యం వలన ఎంతమంది అనారోగ్యాలకు గురవుతున్నారో.. అధికార పార్టీ నాయకులకు తెలియదా?కల్తీ మద్యం తయారుచేసిన వారిపై



కఠిన చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వాన్ని జోగి రమేష్ కోరినందుకు ఒక బీసీ నాయకుడు పై అక్రమంగా నింద ఆరోపణలు వేస్తారా?ఇది పాలక పార్టీకి తగునా?అని ప్రశ్నించారు. ఇప్పటికైనా ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే నిజమేనా దొంగలు దొరకాలంటే...సిబిఐ ఎంక్వయిరీ వేయాలని మాధవి కోరారు. ఈ కార్యక్రమంలో వేములకొండ రాంబాబు, వేములకొండ సాంబయ్య, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షులు జడ రాంబాబు, గ్రామ పార్టీ అధ్యక్షులు వేములకొండ విష్ణు, సర్పంచు వుమ్మడి ప్రసాదు,పిల్లి రామారావు, ధారావత్ సాయి, రమణారెడ్డి, ప్రచార కమిటీ అధ్యక్షులు మందా నోవా, చెన్నూరు సుబ్బారావు, తమటం నాగరాజు, అభిదిన్,ఈతాకుల జగదీష్, పిల్లి రామయ్య, కాగితాల అజయ్ కుమార్, పలు గ్రామాల సర్పంచులు, తదితరులు పాల్గొన్నారు.

# పులివెందులలో ఘనంగా జరిగిన ప్రపంచ ఆహార దినోత్సవం

**అక్టోబర్ 16 ప్రజా జ్యోతి న్యూస్ డాక్టర్ ప్రతాప్ కడప జిల్లా ప్రతినిధి** పులివెందులలోనున్న ఆహార విజ్ఞాన శాస్త్ర మరియు సాంకేతిక కళాశాలలో "ప్రపంచ ఆహార దినోత్సవం" కార్యక్రమం 16 అక్టోబర్ గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బెంగుళూరు గ్లోబల్ గ్రీన్ కంపెనీ కి చెందిన డిప్యూటీ జనరల్ మేనేజర్ చంద్రమోహన్, విశిష్ట అతిథులుగా ప్రొద్దుటూరు శ్రీనిధి డైరీ కి చెందిన క్వాలిటీ డిపార్ట్మెంట్ హెడ్ జె. చంద్రశేఖర్ మరియు పులివెందుల వ్యవసాయ కళాశాల ఇంచార్జ్ అసోసియేట్ డీన్ డాక్టర్. లక్ష్మీపతి విచ్చేశారు. ఈ కార్యక్రమం పులివెందుల ఆహార విజ్ఞాన శాస్త్ర మరియు సాంకేతిక కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ఎమ్. మాధవ అధ్యక్షతన ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ఎమ్. మాధవ మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో కూడా పోషకాహార లోపం మరియు ఊబకాయం వంటి సమస్యలతో జనాలు ఉన్నారని తెలిపి, ఇటువంటి సమస్యలను అధిగమించడానికి ప్రతి ఒక్కరూ రోజు సమతుల్య ఆహారం తీసుకోవాలని చెప్పారు. పోషకాహారం తీసుకోవడం వలన ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ ఆహార వృధా అరికట్టాలని సూచించారు. "మెరుగైన ఆహార ఉత్పత్తులను తయారు చేయడం, మెరుగైన పౌష్టికాహారం అందించడం తద్వారా మెరుగైన వాతావరణాన్ని సృష్టించి మెరుగైన జీవితాన్ని అందించడానికి ఫుడ్ టెక్నాలజిస్టులు ప్రయత్నించాలన్నారు". ముఖ్య అతిథిగా వచ్చిన డిప్యూటీ జనరల్ మేనేజర్ చంద్రమోహన్ ఆహార భద్రత గురించి వ్యాఖ్యానించారు. విశిష్ట అతిథిలుగా వచ్చిన చంద్రశేఖర్ మరియు డాక్టర్ లక్ష్మీపతి ఆహార పదార్థాలను నిల్వ ఉంచడానికి కొత్త పద్ధతులను




కనుగొనాలని, పరిశోధనా దృక్పథంతో ఆలోచించాలని విద్యార్థులను ఉద్దేశిస్తూ మాట్లాడారు. ఈ కార్యక్రమం సందర్భంగా ఫుడ్ టెక్నాలజీ నాలుగవ సంవత్సర విద్యార్థులు తమ ఎక్స్పిరియన్షియల్ లెర్నింగ్ ప్రోగ్రామ్ లో తయారు చేసిన వివిధ ఆహార ఉత్పత్తుల ప్రదర్శన చేశారు. పసుపు, కారం, ఉప్పు, మిరియాలు, కాఫీ పౌడర్, వంటనూనె, పాలు, పెరుగు, పనీర్ వంటి ఆహార పదార్థాలలో కల్తీని అతి సులువుగా కనుగొనే పద్ధతులను ఫుడ్ టెక్నాలజీ మూడవ సంవత్సర విద్యార్థినులు స్వయంగా ప్రదర్శన చేసి వచ్చిన అతిథులకు చూపించారు. ప్రపంచ ఆహార దినోత్సవం సందర్భంగా నిర్వహించిన సాహిత్య పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు కళాశాల అసోసియేట్ డీన్ మరియు అతిథుల చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమం చివరిలో గత నెల ఎన్.ఎస్.ఎస్ వ్యవస్థాపక దినోత్సవంలో రక్తదానం చేసిన విద్యార్థులకు కళాశాల అసోసియేట్ డీన్ మరియు అతిథుల చేతుల మీదుగా సర్టిఫికెట్లను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ఎమ్. మాధవ, స్టూడెంట్ యాక్టివిటి అధికారి డాక్టర్ కీర్తి రెడ్డి, అధ్యాపకులు డాక్టర్ శ్రీకాంత్, డాక్టర్ జయమ్మ, డాక్టర్ రాజేష్, ఇంజినీర్ నజ్మా, డాక్టర్ సాయి శ్రీనివాస్, డాక్టర్ జాకీర్ భాషా, బి. మాధవి, డాక్టర్ ప్రదీప్, యన్.వి. సుబ్బారెడ్డి, కె. సుబ్బారెడ్డి, పీడి. డాక్టర్ రాజశేఖర్, స్నేహిత అమృత హస్తం అధ్యక్షులు రాజు, కళాశాల సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రమాదకరంగా విద్యుత్ స్తంభం..?

పొంచి ఉన్న ప్రమాదం...?

నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న విద్యుత్ శాఖ అధికారులు...?



**వరికుంటపాడు అక్టోబర్ 16(ప్రజా జ్యోతి న్యూస్)** నెల్లూరు జిల్లా వరికుంటపాడు మండలం జి కొండరెడ్డిపల్లి పంచాయతీ లోని, జి కొత్తపల్లి గ్రామం పరిధిలోని, గండిపాలెం టు ఉదయగిరి మెయిన్ రోడ్డు నుండి గ్రామంలోకి విద్యుత్తు సరఫరా అవుతున్న విద్యుత్ స్తంభాలు కూలిపోవడానికి సిద్ధంగా ఉన్నాయి. ఏ క్షణములో ఏమి జరుగుతుందో అనే ఆలోచనలో బిక్కు బిక్కు మంటున్న గ్రామస్తులు...? వచ్చేది వర్షాకాలం... విద్యుత్ స్తంభాలు నేలకొరిగి ఏ క్షణంలో కూలిపోతాయని తెలియకుండా ఉన్నాయి. ఎంతోమంది అధికారులు నాయకులు ఆ గ్రామం నుంచి వెళుతూ ఉంటారు కానీ పట్టీ పట్టనట్టు చూసి చూడనట్టు వ్యవహరిస్తున్న వైనం. మరమ్మతులకు గురైన ఈ స్తంభాలను చూసి స్థానికులు, బయోందనలకు గురవుతున్నారు. ఇప్పటికైనా అధికారులు మా గ్రామానికి, శిథిలావస్థలో ఉన్నటువంటి స్తంభాలను తీసివేసి నూతన స్తంభాలను ఏర్పాటు చేయమని స్థానికులు కోరుతున్నారు. పాత స్తంభాలను తొలగించకపోతే ఏ క్షణమైన ప్రమాదం జరిగే అవకాశం ఉందని గ్రామ ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## విద్యార్థికి రక్తం వచ్చేలాగా కొట్టిన ఉపాధ్యాయుడిని సస్పెండ్ చేయాలి.

– సిపిఎం మండల కార్యదర్శి గండి సునీల్ డిమాండ్



**అక్టోబర్ 16 ప్రజా జ్యోతి న్యూస్ డాక్టర్ ప్రతాప్ కడప జిల్లా ప్రతినిధి** బ్రహ్మంగారిమఠం మండలంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఏడవ తరగతి చదువుతున్న సుశాంత్ విద్యార్థిని తెలుగు ఉపాధ్యాయులు నారాయణస్వామి ఎలక్ట్రిక్ వైర్ తో విద్యార్థిని బొబ్బలు వచ్చేలా కొట్టడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులతో స్కూల్ ఎదుట ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి గండి సునీల్ కుమార్ మాట్లాడుతూ.. విద్యాబుద్ధులు నేర్పేటువంటి ఉపాధ్యాయులే విద్యార్థులను చితక బాదటం రక్తం వచ్చేలాగా కొట్టడం అనేది చాలా బాధాకరమైన విషయం, చదువు చెప్పే క్రమంలో ఉపాధ్యాయులు కొట్టడం పరిపాటే కానీ ఆపేరుతో రక్తగాయాలయ్యే విధంగా కొట్టడం ఎంత వరకు కరెక్ట్ అని వారు ప్రశ్నించారు. ఎక్కడో గేటుదగ్గర వున్న బాలుడుని లాక్కుంటూ కొట్టుకుంటూ రావటం అనాగరికమని వారన్నారు. సంఘటనను తోటి ఉపాధ్యాయులు తప్పుని ఒప్పుకుంటే ఒకరిద్దరు ఉపాధ్యాయులు బెదిరించే ధోరణిలో మాట్లాడటం వారికీ తగదని వారు పేర్కొన్నారు. ఈ మధ్యకాలంలో రోజువారీగా అనేక ప్రాంతాల్లో ఇలాంటివి సంఘటనలు జరుగుతున్నప్పటికీ ఉపాధ్యాయులలో చలనం రాకపోవడం దారుణమని వారన్నారు. విద్యార్థులు క్లాస్ రూమ్ లో తినుబండారాలు తింటూ కనిపిస్తే వాళ్ళను చితకబడటం, నోటికి వచ్చినట్లు తిట్టడం వంటివి ఆయన చేస్తారని విద్యార్థులు మా దృష్టికి తెచ్చారని వారు అన్నారు. విద్యార్థులతో ఆందోళన చేసినప్పటికీ విద్యార్థులు ఎందుకు వెళ్లారని వాళ్ళని బెదిరించడం, వచ్చిన నాయకులను కూడా మాట్లాడడం వంటిది చేయడం జరిగిందని వారు అన్నారు. కావున ఏదైతే విద్యార్థి పై రక్తం వచ్చేలాగా కొట్టినటువంటి నారాయణస్వామిని సస్పెండ్ చేయాలని వారు డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆందోళన చేస్తామని వారన్నారు. భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు జరగకుండా చూడాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షులు సోమిరెడ్డిపల్లి అరవింద్, దేవ తదితరులు పాల్గొన్నారు.

## రాణి తిరుమల దేవి డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంప్




**అక్టోబర్ 16 ప్రజా జ్యోతి న్యూస్ డాక్టర్ ప్రతాప్ కడప జిల్లా ప్రతినిధి** రాణి తిరుమల దేవి డిగ్రీ కాలేజ్ ఆధ్వర్యంలో తాళ్లమాపురం గ్రామంలో ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంపు స్థానిక ప్రొద్దుటూరులోని రాణి తిరుమల దేవి డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో వైవి యూనివర్సిటీ ఆదేశాల మేరకు ఎన్ ఎస్ ఎస్ ప్రత్యేక శిబిరాన్ని ఈరోజు అనగా 16/10/2025 తాళమాపురం గ్రామములో ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గ్రామ సర్పంచ్ ఎం కొండారెడ్డి పాల్గొని ప్రారంభ ఉపన్యాసం గావిస్తూ ప్రతి ఒక్కరూ సేవా దృక్పథాన్ని అలవర్చుకోవాలని కొనియాడారు. అలాగే కరస్పాండెంట్ ఎల్ తరుణేంద్ర శేఖర్, ప్రిన్సిపల్ చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ఈ ఎన్ ఎస్ ఎస్ స్పెషల్ క్యాంపు గ్రామంలో ఏడు రోజులపాటు వివిధ సేవా కార్యక్రమాలతో గ్రామాభివృద్ధికి ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ వారి సేవలు అందిస్తారని, మొదటి రోజు సేవా కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని గ్రామంలో నిర్వహిస్తారని తెలియజేశారు. అలాగే ఈ కార్యక్రమంలో స్థానిక జడ్పీ స్కూల్ హెడ్మాస్టర్ విజయ్ కుమారి తెలుగు ఉపాధ్యాయులు అంకాలు కొండయ్య, ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ కు సేవా దృక్పథాన్ని దాని ప్రాముఖ్యతను తెలియజేశారు. అలాగే ఈ కార్యక్రమంలో గ్రామ సచివాలయ డిజిటల్ అసిస్టెంట్ విజయ రాజు, కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఎస్ వెంకటేశ్వర్ రెడ్డి అధ్యాపకులు అధ్యాపకేతర బృందం ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ పాల్గొని గ్రామంలో లోని జడ్పీ జడ్పీ హైస్కూల్లో పిచ్చి మొక్కలను చెత్తాచెదారాన్ని తొలగించి పాఠశాల ప్రాంగణాన్ని శుభ్రపరిచి స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ప్రధాని నరేంద్ర మోడీ కర్నూలు సభకు హాజరైన ప్రొద్దుటూరు ఎమ్మెల్యే




**అక్టోబర్ 16 ప్రజా జ్యోతి న్యూస్ డాక్టర్ ప్రతాప్ కడప జిల్లా ప్రతినిధి** కర్నూలు రాగమయూరి గ్రీన్ హిల్స్ వెంచర్ నన్నూరులో జరిగే సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ భారీ బహిరంగ సభకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ,రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పాల్గొన్న సభలో సహచర ఎమ్మెల్యేలతో కలిసి హాజరైన ప్రొద్దుటూరు ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి.

# పర్యాటక అభివృద్ధికి పటిష్ట చర్యలు






**సూర్యలంక బీచ్‌లో సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ శాండ్ ఆర్ట్ పరిశీలన**

**బాపట్ల అక్టోబర్ 16 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** జిల్లాలో పర్యాటక రంగాన్ని మరింత అభివృద్ధి చేయడానికి కృషి చేస్తున్నామని జిల్లా కలెక్టర్ డా. వి. వినోద్ కుమార్ తెలిపారు. గురువారం బాపట్ల సూర్యలంక బీచ్‌లో సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ అవగాహన కార్యక్రమం కోసం ఏర్పాటు చేసిన శాండ్ ఆర్ట్‌ను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ శాండ్ ఆర్ట్ ప్రదర్శన ఈ నెల 19వ తేదీ వరకు కొనసాగుతుందని, పర్యాటకులు తప్పకుండా వీక్షించాలని సూచించారు. జిల్లాలో పర్యాటక అభివృద్ధి కోసం ప్రభుత్వం రూ. 97.52 కోట్లు మంజూరు చేసిందని, సూర్యలంక బీచ్‌లో టాయిలెట్లు, స్నానపు షవర్లు, టూరిస్టు ఇన్ఫర్మేషన్ సెంటర్, డ్రెస్సింగ్ రూములు, పార్కింగ్ సౌకర్యాలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ కార్యక్రమంలో భాగంగా వారం రోజుల పాటు షాప్ ఫెస్టివల్ నిర్వహించనున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. ఈ ఫెస్టివల్‌లో ప్రభుత్వం అందించే జీఎస్టీ సేవింగ్స్‌తో పాటు షాపు యజమానులు అదనపు రాయితీలు ఇవ్వనున్నారని తెలిపారు. ప్రజలందరూ ఈ అవకాశాన్ని వినియోగించు కోవాలని ఆయన కోరారు. ఇటీవల రామాపురం బీచ్‌లో జరిగిన దుర్ఘటన బాధాకరమని, ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా సూర్యలంక బీచ్ వద్ద 15 మంది స్విమ్మర్లను నియమించామని తెలిపారు. సముద్రంలో ప్రమాదాలు సంభవించినపుడు వెంటనే స్పందించేందుకు నాలుగు రక్షణ బోట్లను ఏర్పాటు చేశామని వివరించారు. పర్యాటకులు సముద్ర స్నానానికి వెళ్ళేటప్పుడు మద్యం సేవించకూడదని, లోతైన ప్రాంతాలకు వెళ్లకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి ప్రభాకర్, మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ ఆనంద్, జీఎస్టీ స్టేట్ టాక్స్ డిప్యూటీ కమిషనర్ మురళీకృష్ణ, అసిస్టెంట్ కమిషనర్ గ్లోరియా కుమారి, బాపట్ల ఆర్‌డిఓ పి. గ్లోరియా, తహసిల్దార్ సలీమా తదితరులు పాల్గొన్నారు.

# అవకాశం ఉన్నా తాగటానికి నీళ్లు ఇవ్వలేని మునిసిపల్ అధికారులు

**సంవత్సర కాలంగా నిరుపయోగంగా పడి ఉన్న మున్సిపాలిటీ బోరు**
**తక్షణమే మున్సిపాలిటీ అధికారులు లక్ష్మిపాలెం వాసులకు నీటి సౌకర్యం కల్పించాలి – సిపిఐ డిమాండ్**




**బద్వేల్ అక్టోబర్ 16 (ప్రజా జ్యోతి న్యూస్)** గురువారం నాడు భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ బద్వేల్ పట్టణ సమితి లక్ష్మీ పాలెం గ్రామాన్ని సందర్శించడం జరిగింది అక్కడి ప్రజలు అనేక సంవత్సరాలుగా నీటి సౌకర్యం లేక ఇబ్బంది పడుతున్నారనీ తెలిసి అక్కడ ప్రాంతం పరిశీలన చేయడం జరిగింది ఈ సమస్యలు త్వరగా పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఫోన్ ద్వారా తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ బద్వేల్ పట్టణ కార్యదర్శి పెద్దులపల్లి బాలు మాట్లాడుతూ బద్వేల్ మున్సిపాలిటీ లోని వివిధ వార్డులలో అనేక సమస్యలు దీర్ఘకాలికంగా కొనసాగుతున్నాయని దీనికి కారణం మున్సిపాలిటీ అధికారులు పర్యవేక్షణ లేకపోవడమే కారణమని ఆయన అన్నారు నీటి పన్ను ఇంటి పన్ను మీద ఉన్న శ్రద్ధ ప్రజలకు సౌకర్యాలు కల్పించాలని అటువంటి ఆలోచన అధికారులకు లేదని దానికి నిదర్శనం సంవత్సర కాలంగా లక్ష్మం పాలెం లో ఉన్నటువంటి ప్రజలకు నీళ్లు అందించాలని వేసినటువంటి బోరు నేటికీ కనీసం కనెక్షన్ లేకుండా నిరుపయోగంగా పెట్టడం మున్సిపాలిటీ అధికారులు నిర్లక్ష్యం ఏంటో తేటతెల్లంగా అర్థమవుతుందని ఆయన అన్నారు కనీసం ఆ బోరుకు స్టార్టర్ కనెక్షన్ ఇస్తే అక్కడ ఉన్నటువంటి కుటుంబాలకు నీటి సౌకర్యం కల్పించవచ్చని ఆయన అన్నారు దీన్ని మున్సిపాలిటీ అధికారులు నిర్లక్ష్యం చేయడం వల్ల దాదాపు ఆఫ్ కిలోమీటర్ పోయి పంచాయతీలో వాటర్ తెచ్చుకోవాల్సినటువంటి పరిస్థితి అక్కడ ఉన్నటువంటి సమస్య అని సిపిఐ బృందం అక్కడికి వెళ్ళగానే అక్కడున్నటువంటి మహిళలు పెద్ద ఎత్తున సిపిఐ బృందం దగ్గరికి వచ్చి మీరైనా మా సమస్యను పరిష్కరించండి అని చెప్పి వేడుకోవడం జరిగింది అక్కడికక్కడ సంబంధిత అధికారులకు ఫోన్లో మాట్లాడి రెండు రోజుల లోపల ఈ సమస్యను పరిష్కారం చేసి ఇక్కడున్నటువంటి ప్రజలకు నీరు అందించాలని లేనిపక్షంలో మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సమితి సభ్యులు పడిగ వెంకటరమణ పట్టణ నాయకులు మునిరత్నం వరికుంట్ల శీను రమణా తదితరులు పాల్గొన్నారు.

# బాహుబలి సినిమాలో.. కట్టప్పలా చేసింది ఎవరో ప్రజలు అందరికి తెలుసు!

**ఎమ్మెల్యే వసంత పెట్టిన బిక్ష తో పదవులు అనుభవిస్తూ ఈరోజు మాట్లాడుతున్నారు!**
**అంకెం ఇందిరా ప్రియాదర్శిని!**



**జి.కొండూరు:( అక్టోబర్ 16 ప్రజా జ్యోతి ఎన్టీఆర్ జిల్లా బ్యూరో బి.నాగేశ్వరరావు):** ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజకవర్గం జి. కొండూరు గ్రామానికి తెలుగుదేశం పార్టీ నాయకులు మైలవరం నియోజకవర్గం రైతు ప్రధాన కార్యదర్శి అంకెం సురేష్ సతీమణి, ఇరిగేషన్ కార్పొరేషన్ డైరెక్టర్ అంకెం ఇందిరా ప్రియదర్శిని బుధవారం పత్రికా ప్రకటన ద్వారా తెలియజేస్తూ..నేను మాట్లాడిన మాటలు అసభ్యకరంగా ఉన్నాయా...???అవి మాట్లాడుతున్న తమరు ఏనాడైనా మీ ఇంచార్జ్ జోగి రమేష్ మాటలు విన్నారా?ముఖ్యమంత్రి గా ఉన్న చంద్రబాబు నాయుడు ని 74 సంవత్సరాల ముసలోడు, వాడు, వీడు అని జోగి రమేష్ మాట్లాడొచ్చా?మా నాయకుడిని రెండుసార్లు ఎమ్మెల్యేగా చేసిన మీ నాయకుడు ఇష్టం వచ్చినట్టు మాట్లాడవచ్చా?, మేం మాట్లాడితే తప్పా? అసలు జి.కొండూరు మండల వైకాపా నాయకులు ప్రెస్ మీట్ పెట్టే ముందు, మీ నాయకుడు జోగి రమేష్ మాట్లాడిన మాటలు చూడండి, కులాల గురించి ప్రస్తావించింది మెదట ఆయనే... మెదట కులాలు గురించి మాట్లాది మీ జోగి రమేష్ ని తెలుసుకోండి మండల వైసిపి నాయకులారా?మహిళలను కించపరిచేలా మాట్లాడని అంటున్నారు,అసలు మహిళలను కించపరిచేది మీ పార్టీ, పవన్ కళ్యాణ్ భార్యల గురించి, చంద్రబాబు నాయుడు కుటుంబం గురించి రోజా ఎలా మాట్లాడారనేది రాష్ట్ర ప్రజలందరూ చూసారు కదా!ఎంపిటిసి గా గెలవలేదని ఎద్దేవా చేశారు,నేను పోటీ చేస్తే నాకు భయపడి జి.కొండూరు లో కాకుండా వేరే గ్రామం వెళ్ళి పోటీ చేసిన వారు ఎవరో మండల ప్రజలందరికీ తెలుసు కదా! ఆనాడు మీ పార్టీ అధికారంలో ఉంది,మీ ప్రక్కన నేడు కూర్చున్నవారు ఆనాడు ఓట్ల కోసం ఎవరెవరి కాళ్ళు పట్టుకున్నారో...ఏం చేశారో...అందరూ చూసారు కదా! నన్ను ఎంపిపి గా గెలిపించకపోతే, పార్టీకి ఓట్లు వేయకపోతే మీకు ఇళ్ళ స్థలాలు, సంక్షేమ పథకాలు ఏవి రావు అని ఏవిధంగా బెదిరించి, భయపెట్టి గెలిచారు. అలాగే వైసిపి ప్రభుత్వం చేసిన అరాచకాలు చూసి మా నాయకుడు చంద్రబాబు నాయుడు బాయికాట్ చేయమని చెబితే నాయకుడు ఆదేశానుసారం ప్రచారం చేయలేదని, ఆనాడు ఎన్నికల ముందు రెండు రోజులు నేను ప్రచారం చేయలేదు, ఎవరికి రుపాయి ఇవ్వలేదు అయినా కానీ ప్రజలు నాకు ఓటు వేశారు, కేవలం 50 ఓట్లతో ఓడిపోయాను, అది అంకెం సురేష్ అంటే నమ్మకం, మండల ప్రజల విశ్వాసం అని అంకెం ఇందిరా ప్రియదర్శిని తెలిపారు.సబ్జెక్టు తెలియకుండా మాట్లాడకు తల్లి, మీ పార్టీ జిల్లా అధ్యక్షుడు దేవినేని అవినాష్ కనీసం కార్పొరేటర్ గా కుడా గెలవలేదు,మీ పార్టీ నాయకుల సంగతి చూడు తల్లి మాట్లాడే ముందు...గత మీ ప్రభుత్వ హయాంలో మి పార్టీ నాయకులు ఎన్నిసార్లు పార్టీ లోకి రమ్మని మా గడప తొక్కారు ప్రక్కన ఉన్నవారిని అడిగి తెలుసుకో...మాది ఎప్పుడూ ఒకటే పార్టీ, ఒకరే నాయకుడు చంద్రబాబు నాయుడు ఆయన ఎవరికి పనిచేయాలని చెబితే వారికి చేస్తాం! ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ మీ పార్టీ నుంచి ఎందుకు బయటకు వచ్చారు, అన్యాయాలు, అక్రమాలు, రాజధాని నిర్మాణం, పోలవరం ప్రాజెక్టు నిర్మాణం లేదు, యువతకు ఉద్యోగాలు లేవని ఆయన మా పార్టీ లోకి వచ్చారని, తెలుసు కదా!ఎమ్మెల్యే వసంత మీ పార్టీ లో ఉన్నప్పుడు తర్వాత బయటకు వచ్చినప్పుడు ఎందుకు మాట్లాడలేదు నిజంగా జరిగి ఉంటే మీ జోగి రమేష్ వ్యవహారాలు బయటకు వస్తాయనా?ప్రజలు ఎన్నికల్లో బుద్ధి చెప్పి 11 సీట్లు ఇచ్చిన మీ బుద్ధి ఇంకా మారలేదు, తొందరలోనే మీ పార్టీ నీ బంగాళా ఖాతంలో కలుపుతారు కొంచెం ఓపిక పట్టండి .ఎమ్మెల్యే వసంత దయతో ఈరోజు సర్పంచ్లు, ఎంపిపి లు, జెడ్పీటీసీ లు అయ్యారు.నిజంగా మీకు చిత్తశుద్ధి ఉంటే ఆ పదవులకు రాజీనామా ఎందుకు చేయలేదు?ఆయన పెట్టిన బిక్ష కదా!ఈ పదవులు మీకు?ఆయన పదవీ బిక్ష పెట్టినందుకు కృతజ్ఞత లేకుండా ఆయన మీద విమర్శలు చేస్తున్నారు, మా ఎమ్మెల్యే వసంత ని విమర్శిస్తే ఊరుకోం ని అంకెం ఇందిరా ప్రియదర్శిని తెలిపారు.మీ ప్రక్కన ఉన్న వారే మీ నాయకుడు బాయికాట్ చేశారు కాబట్టి మేం ఎంపిపి గెలిచాం, ఎంపిటిసి గెలిచాం, లేకపోతే ఎంపిపి మాకు వచ్చేది కాదని గతంలో అన్నారు, అది స్థాయి, మా గురించి నియోజకవర్గం లో అందరికి తెలుసు, మీరు చెప్పాల్సిన అవసరం లేదన్నారు.మీరు నా స్థాయి కాకపోయినా మీకు ఓపికగా సమాధానం చెబుతున్నాను, మీకు సబ్జెక్టు తెలియదు, తెలుసుకుని మాట్లాడితే మంచిది,సబ్జెక్టు తెలిసిన వారు, లేదా మీ జోగి రమేష్ వస్తే ఏ చర్చకు అయిన సిద్ధమే అంకెం ఇందిరా ప్రియదర్శిని తెలిపారు.

## రైతులకు ఇబ్బంది లేకుండా వరి సేకరణ



**బాపట్ల అక్టోబర్ 16 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** వరి సేకరణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డా. వి. వినోద్ కుమార్ అధికారులను ఆదేశించారు. గురువారం అమృతలూరు మండలం కూచిపూడి గ్రామంలో రైస్ మిల్, రైతు సేవా కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. కలెక్టర్ మాట్లాడుతూ డిసెంబర్ నుంచి వరి కోతలు మొదలవుతాయని, రైతులు పండించిన ధాన్యం నిల్వ చేసేందుకు రైస్ మిల్లులు, రైతు సేవా కేంద్రాలు సిద్ధంగా ఉండాలని సూచించారు. ధాన్యం సేకరణకు అవసరమైన కాళీ గోతాలు, తేమ కొలిచే యంత్రాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డిఓ రామలక్ష్మి, వ్యవసాయ శాఖ అధికారి సుబ్రహ్మణ్యేశ్వరరావు, తహసిల్దార్ నెహ్రూ బాబు తదితరులు పాల్గొన్నారు.

## యోగి వేమన విశ్వవిద్యాలయం నూతన వైస్ ఛాన్సలర్ ని కలిసిన ఎస్ఎఫ్ఐ నాయకులు




**బద్వేల్ అక్టోబర్ 16 (ప్రజా జ్యోతి న్యూస్)** కడప జిల్లాలోని యోగి వేమన విశ్వవిద్యాలయం కి నూతనంగా వచ్చిన వైస్ ఛాన్సలర్ బెల్లంకొండ రాజశేఖర్ గారిని గురువారం ఎస్ఎఫ్ఐ నాయకులు కలవడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..యూనివర్సిటీ పరిధిలో ఉన్న కళాశాలలను అభివృద్ధి చేయాలని అదేవిధంగా యూనివర్సిటీలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని మౌలిక సదుపాయాలు కల్పించే విధంగా చూడాలని వారు అన్నారు. రాష్ట్రంలోనే అభివృద్ధి చెందిన యూనివర్సిటీ స్థానాలలో యోగి వేమన విశ్వవిద్యాలయాన్ని అభివృద్ధి చేసే విధంగా కృషి చేయాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నగర అధ్యక్షులు, నగర నాయకులు అఖిలేష్,నవీన్, దిలీప్, నాని తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఎస్పీని కలిసిన జాయింట్ కలెక్టర్ భావన



**బాపట్ల అక్టోబర్ 16 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** బాపట్ల జిల్లా నూతన అదనపు కలెక్టర్ వి.భావన ఐఏఎస్ గురువారం జిల్లా పోలీస్ అధికారి బి.ఉమామహేశ్వర్ ఐపీఎస్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎస్పీ క్యాంప్ కార్యాలయంలో పూలమొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.జిల్లా అభివృద్ధి, ప్రజా సేవలలో కలెక్టర్ కార్యాలయం మరియు పోలీస్ శాఖ మధ్య సమన్వయంతో ముందుకు సాగాలని ఈ సందర్భంగా ఇరువురు అధికారు లు అభిప్రాయపడ్డారు. జిల్లా శాంతిభద్రతలు, ప్రజా సంక్షేమ కార్యక్రమాలపై చర్చలు కూడా జరిపినట్లు సమాచారం.

## అనారోగ్యంతో వైసిపి నాయకుడు మబ్బు నరసింహుడు మృతి.



**రుద్రవరం అక్టోబర్ 16 ప్రజా జ్యోతి న్యూస్** రుద్రవరం మండల కేంద్రంలోని దళిత కాలనీకి చెందిన వైసిపి నాయకుడుమబ్బు నరసింహుడు ( 63) అనారోగ్యంతో మృతి చెందినట్లు కాలనీవాసులు తెలిపారు.గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ నిన్నటి దినం తుది శ్వాస విడిచారు. కార్యకర్తల ద్వారా విషయం తెలుసుకున్న ఆళ్లగడ్డ మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ గంధం రాఘవ రెడ్డి మృతుని నీవాసం వద్దకు చేరుకొని భౌతికాయానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ నరసింహుని కుటుంబానికి అన్ని విధాలుగా వైఎస్ఆర్సిపి పార్టీ అండగా నిలుస్తుందని. మనో ధైర్యాన్ని ఇవ్వడం జరిగింది. అదేవిధంగా పలువురు వైఎస్ఆర్సిపి నాయకులు ఎంపీపీ మబ్బు బాలస్వామి కొల్లం కేసి నరసింహులు తెలుగు చిన్న నాగన్న నెంబర్ వన్ హుసేని బండారు పెద్దన్న వైసీపీ సోషల్ మీడియా నల్లవాగుపల్లి ఖాదర్ వార్డు నెంబర్ పగిడి శివరామయ్య. వారి స్నేహితుల బృందం లింగం శ్రీనివాసులు ఎస్ఎం రజాక్ మియా పూలమాలవేసి సంతాపం తెలిపారు.

# కడప నగరం లో టీడీపీ మైనార్టీ కార్యకర్తలకు నిరాశ



**అక్టోబర్ 16 ప్రజా జ్యోతి న్యూస్ డాక్టర్ ప్రతాప్ కడప జిల్లా ప్రతినిధి** కడప నగర పబ్లిక్ టాక్ ప్రతినిధి గురువారం స్థానిక కడప నగరం నుండి మైనార్టీ టీడీపీ నాయకులు మరియు కార్యకర్తలు భారీ ఎత్తున కడప పెద్దదర్గ(అమీన్ పీర్ దర్గా) లో ప్రార్ధనలు జరిపి ప్రార్ధనల్లో మా కడప నగరం లోనీ మైనార్టీ నాయకులకు కార్యకర్తలకు చాలా అన్యాయం జరుగుచున్నది ఇప్పటికైనా మా జిల్లా నాయకుడు మరియు మా నగర నాయకురాలికి ఇప్పటికైనా టీడీపీ కార్యకర్తల పైన మరియు నాయకుల పైన మంచి బుద్ధి మరియు మంచి ్ఞనం ప్రసాదించు స్వామి అని ప్రార్థించి పెద్దదర్గ నుండి టీడీపీ మైనార్టీ సీనియర్ నాయకుడు మబుల్లా ఆధ్వర్యంలో రాష్ట్ర తెలుగు దేశం పార్టీ ఉప అధ్యక్షుడు పుత్త నరసింహా రెడ్డిని కలిసి మైనార్టీల సమస్యలు చెప్పుకున్నారు. కడప నగరంలో తెలుగుదేశం పార్టీకి ఎన్నో యేండ్లనుచి సేవలు చేసి పార్టీ కోసం ప్రాణాలు కోల్పోయిన వారు ఆస్తులు కోల్పోయిన వారు కేసుల పాలైన వారు ఎంతో మంది మైనార్టీలు ఉన్నారు. గతంలో మైనార్టీల్లో తెలుగుదేశం పార్టీకి మద్దతు గా సోషియల్ మీడియా ద్వారా 2024 ఎలక్షన్ లో పనిచేశాం కడప ఎమ్మెల్యే మాధవి రెడ్డి విజయానికి తీవ్రంగా కృషి చేశాం ఆరోజు శ్రీనివాస్ రెడ్డి కచ్చితంగా మీకు న్యాయం చేస్తా అనిచెప్పారు. అధికారంలోకి వచ్చి ఒక్కటిన్నర సంవత్సరం అయినా ఇంతవరకు మైనార్టీలకు కీలకమైన పదవులు రాలేదు. మా అందరికీ ఒకే బాధ రాబోయే కార్పొరేషన్ ఎన్నికల్లో మైనార్టీలకు 20 సీట్లు ఇవ్వాలని కార్పొరేట్ టికెట్లు మేయర్ పదవి మరియు నామిటెడ్ పదవులు ఇవ్వాలని మేము శ్రీనివాస్ రెడ్డి కి ఎన్నోసార్లు చెప్పాం. కానీ ఇంతవరకు ఆచరణ లేదు మైనార్టీలు అందరూ మా ఆఫీసులో సమావేశమై మాట్లాడడం జరిగింది ఇంతవరకు మనకు జరిగిన అన్యాయానికి న్యాయం చేయగలిగే వ్యక్తి మన పెద్దాయన నరసింహారెడ్డి అని సభలో కొంతమందిపెద్దలు నిర్ణయించడం జరిగింది అందుచేత మైనార్టీ సీనియర్ నాయకులు పెద్దదర్గలో ప్రార్ధన చేసి అచటినుండి ఎన్ టి ఆర్ విగ్రహం వద్ద ఎన్టీఆర్ చేతిలో మా వినతి పత్రం పెట్టీ కమలాపురం వెళ్ళి మా పెద్దాయన నరసింహారెడ్డి వద్దకువెళ్ళి మా బాధలను తెలియజేయడం జరిగింది. పెద్దయన చంద్రబాబు లోకేష్ ల అపాయింట్మెంట్ ఇపిస్తారని మేమందరము కోరుకుంటున్నాము అని మైనార్టీ సీనియర్ నాయకుడు మబుల్లా తెలియ జేశాడు.

# బాట్లింగ్ ప్లాంట్ ఏర్పాటుతో గ్యాస్ సేవలు వేగవంతంగా.., ప్రజలకు మరింతగా చేరువ కానున్నాయి

**చిత్తూరు జిల్లాలో నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు**



**తిరుపతి జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి** చిత్తూరు పార్లమెంటు పరిధిలో ఎల్పిజి గ్యాస్ సేవలను వేగవంతం చేయడంతో పాటు గ్యాస్ సిలిండర్లను సకాలంలో ప్రజలకు చేరువ చేసేందుకు చిత్తూరు జిల్లా, పూతలపట్టు నియోజకవర్గం, పూతలపట్టు మండలంలో 200 కోట్లతో ఇండియన్ ఆయిల్ ఎల్పీజీ బాట్లింగ్ ప్లాంట్ ను ఏర్పాటు చేయడం కూటమి ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనం అన్నారు చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు. అదే సమయంలో నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు వీలవుతుందన్నారు. ఆంధ్రప్రదేశ్లోని అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేసేందుకు దేశ ప్రధాని నరేంద్ర మోడీ సహాయ సహకారాలు అందిస్తుండగా.., రాష్ట్ర ప్రగతే ధ్యేయంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అహర్నిశలు శ్రమిస్తున్నారని తెలిపారు. చిత్తూరు జిల్లా, పూతలపట్టు నియోజకవర్గం, పూతలపట్టు మండలం, ఎర్ర చెరువు పల్లెలో 200కోట్ల రూపాయలతో నూతనంగా ఏర్పాటు చేసిన ఇండియన్ ఆయిల్ ఎల్పిజి బాట్లింగ్ ప్లాంట్ ను కర్నూలు నుంచి దేశ ప్రధాని నరేంద్ర మోడీ.., గవర్నర్ అబ్దుల్ నజీర్,రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, రాష్ట్ర మంత్రి నారా లోకేష్ తో కలిసి వర్చువల్ విధానంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రారంభించారు. అదేవిధంగా పూతలపట్టు మండలం, ఎర్ర చెరువు పల్లెలో నూతనంగా ఏర్పాటుచేసిన బాట్లింగ్ ప్లాంట్ కూడా చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు, చిత్తూరు కలెక్టర్ సుమిత్ కుమార్, పూతలపట్టు ఎమ్మెల్యే డాక్టర్ మురళి మోహన్ , ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పియూష్ మిట్టల్ .. ఫిజికల్ గా ప్రారంభించారు. అంతేకాకుండా ఎల్పిజి ఫిల్లింగ్ స్టేషన్ పనితీరును వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పరిశీలించారు. ఉన్నత లక్ష్యంతో కూటమి ప్రభుత్వం తీసుకొచ్చిన బాట్లింగ్ ప్లాంట్ సేవలను ప్రజలకు చేరువచేసి, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశయాన్ని నెరవేర్చాలని చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు ప్లాంట్ అధికారులు, సిబ్బందికి సూచించారు. అనంతరం ఎంపీ దగ్గుమళ్ళ మీడియాతో మాట్లాడారు. 200 కోట్ల రూపాయలతో విలువైన అత్యాధునిక హంగులతో ఏర్పాటు చేసిన ఈ ప్లాంట్ 60 వేల మెట్రిక్ టన్నుల బాట్లింగ్ సామర్థ్యాన్ని కలిగి ఉందన్నారు. ఆంధ్రప్రదేశ్లో నాలుగు జిల్లాలు, తమిళనాడులో రెండు జిల్లాలు మరియు కర్ణాటకలో ఒక జిల్లాతో విస్తరించి ఉందని ఎంపీ తెలియజేశారు. 80 మంది పంపిణీ దారులు కలిగి ఉన్న ఈ ప్లాంట్..,7.2 లక్షలకు పైగా వినియోగదారులకు సేవలు అందించగలరని వివరించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ప్లాంట్ మేనేజర్ రామారావు ,చిత్తూరు పార్లమెంటు జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్, సీనియర్ ఇండియన్ ఆయిల్ అధికారులు, ఎల్పీజీ పంపిణీదారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కొల్లివలసలో భూమిభాగవతం

- కొనసాగుతున్న భూ ఆక్రమణల పర్వం
- ఓ మహిళకు చెందిన 20 సెంట్ల భూమిపై స్కెచ్
- భూమిని కొనుగోలు చేసిన మహిళపై వేధింపులకు పాల్పడుతున్న వైన
- తనకు న్యాయం చేయాలంటూ వేడుకుంటున్న బాధిత మహిళ



**ఆమదాలవలస, ప్రజా జ్యోతి న్యూస్:** బూర్జ మండలం కొల్లివలసలో కొనుగోలు చేసిన భూమి విషయంలో ఒక మహిళకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. స్థానికురాలు చింతు విజయ తెలిపిన వివరాల ప్రకారం, తాను పార్వతమ్మ అనే మహిళ నుంచి పక్కా డాక్యుమెంట్లతో 20 సెంట్ల స్థలం కొనుగోలు చేసినట్లు తెలిపారు. అయితే, అదే భూమిపై హక్కులు కల్పించుకోవాలన్న ఉద్దేశంతో జనసేన ఎంపీటీసీ అంపిలి విక్రమ్ మరియు వాళ్ళ బావ పాంద్రంకి తారక్ అనే వ్యక్తులు గత నాలుగేళ్లుగా తనను,తన కుటుంబాన్ని వేధిస్తున్నారని ఆరోపించారు.జనసేన పార్టీలో కీలకంగా ఉన్న వీరు ఇరువురు, కూటమి ప్రభుత్వం అధికారంలో ఉండగా,తమను ఎవ్వరు ఏమి చేయలేరాని,ఆక్రమిత స్థలం లోకి అడుగు పెడితే అంతు చూస్తామని, బెదిరింపులకు పాల్పడుతున్నారంటూ ఆవేదన వ్యక్తం చేశారు.

**విజయ వివరాల ప్రకార వివరాలు ఇలా ఉన్నాయి..**

విక్రమ్,తారక్లు తప్పుడు పత్రాలు సృష్టించి,మహిళ అని అణగదొక్కి, భూమిపైకి రానివ్వకుండా రౌడీ మూకలతో బెదిరింపులు చేస్తున్నారని తెలిపారు.ఒకసారి తహసీల్దార్ రమణారావు భూమి కొలతలకు వచ్చినప్పుడు కూడా వారిద్దరూ పెట్రోలు పోసి సైట్ ఖాళీ చేయమని బెదిరించారని పేర్కొన్నారు పలు సార్లు 100 కి ఫోన్ చేసి ఫిర్యాదు చేసినా,పోలీస్ లు వచ్చినప్పుడు విక్రమ్, తారక్లు పారిపోయేవారని ఆమె తెలిపింది.రాత్రిపూట ఇంటి వద్ద రాళు వేయడం, తలుపులు కొట్టించడం, కారుతో వెంబడించడం వంటి చర్యలతో మానసికంగా హింసించారని ఆవేదన వ్యక్తం చేశారు.తాను కోర్టును ఆశ్రయించగా,కోర్టు తనకు అనుకూలంగా ఇంజక్షన్ ఆర్డర్ ఇచ్చిందని,ఆ ఆర్డర్ను తహసీల్దార్ కార్యాలయానికి, పోలీస్ స్టేషన్కి సమర్పించినట్లు తెలిపారు. అయితే ఇంకా తనపై వేధింపులు కొనసాగుతున్నాయని, తన భూమి హక్కులను రక్షించాలంటూ జిల్లా అధికారులను కోరారు.చింతు విజయ మాట్లాడుతూ, తనకు రక్షించాలిని, తన కుటుంబం భయాందోళనలో ఉందన్నారు. తాను చట్టబద్ధంగా కొన్న భూమిపై రక్షణ కల్పించి,న్యాయం చేయాలని విన్నవించారు సంబంధిత అధికారులు ఈ వ్యవహారంపై విచారణ జరిపి తగిన చర్యలు తీసుకొని, తనకు న్యాయం చేయాలంటూ చింతు విజయ కోరుతున్నారు.

## ఆహార వృధాని అరికట్టాలి.



**పోడూరు, అక్టోబర్ 16,ప్రజాజ్యోతి న్యూస్(రిపోర్టర్ కేకే ఆర్ వెంకట్).** జీవులు బ్రతకడానికి ఎంతో అవసరమైన ఆహారాన్ని వృధా చేయడం ద్వారా భావితరాలకు భయంకరమైన ఆహార కొరత ఏర్పడుతుందని కొల్లాబత్తుల సూర్య కుమార్ అన్నారు. ప్రపంచ ఆహార దినోత్సవం సందర్భంగా చింతలగరువు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొల్లాబత్తుల సూర్య కుమార్ 'ప్రపంచ ఆహార దినోత్సవం సందర్భంగా గురువారం విద్యార్థులచే వండితినే ఆహార పదార్థాలు, వండకుండా తినే ఆహారపదార్థాలను పాఠశాలలో ప్రదర్శింపచేశారు.ఈ సందర్భంగా సూర్య కుమార్ మాట్లాడుతూ మానవులకు ప్రాణాధారమైన ఆహారం వినియోగంపై శ్రద్ధ వహించి ఆహార వృధాను అరికట్టకపోతే ఆహారకొరత ఏర్పడి, మానవజాతి అంతరించిపోయే ప్రమాదం ఉందని, గ్లోబల్ హంగర్ ఇండెక్స్(ప్రపంచ ఆకలి సూచిక) - 2022 సూచించిన నివేదిక ప్రకారం 121 దేశాలలో101 నుండి 107 ర్యాంకుకు దిగిపోయిందని ప్రకటించిందని, కాబట్టి మనం ఇంట్లోను, విందులు, వినోదాలలలోను సరిపడు ఆహారాన్ని మాత్రమే తీసుకుంటూ ఆహారపదార్థాలను సద్వినియోగం చేస్తేనే భావితరాలకు ఆహారాన్ని అందించి, దేశ అభివృద్ధికి బాటలు వేసిన వారమౌతామని అన్నారు. ఈ కార్యక్రమంలో టీచర్ మట్టా నాగరాజు, యం.యల్.హెచ్.పి మేడిది అనిత, ఆశావర్కర్ మందా నిర్మల కుమారి మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## బస్సులు లేక ప్రయాణికులు ఇక్కట్లు..!




**సీతారామపురం అక్టోబర్ 16(ప్రజా జ్యోతి న్యూస్)** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కర్నూల్ పర్యటన సందర్భంగా ఉదయగిరితో సహా అనేక ఆర్టీసీ డిపోలకు చెందిన బస్సులను కర్నూల్ కు తరలించారు. దీంతో ఉదయగిరి డిపోలో గురువారం బస్సులు సీతారామపురం మండలం వైపు అరకొరగా కనిపించాయి. రోజువారీ పనులు, చదువుల నిమిత్తం ప్రయాణించే ప్రయాణికులు బస్సులు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. బస్సులు సమయానికి అందుబాటులో లేకపోవడంతో, మరో వైపు వాతావరణంలో మార్పుతో వర్షం పడుతుండటంతో ప్రయాణికులు, అసహనం వ్యక్తం చేశారు.సీతారామపురంలో ప్రయాణికుల రద్దీ కనిపించింది. ప్రయాణికులకు సరిపడా ఆర్టీసీ బస్సులు లేనందువలన, ఆటోల వద్ద ప్రయాణికుల రద్దీ అధికంగా ఉన్నది.బస్సులు లేకపోవడంతో ప్రయాణికులు కూడా చేసేదేం లేక ఆటోలలోనే ప్రయాణం కొనసాగిస్తున్నారు. ఆటో ప్రయాణం ప్రమాదకరమని తెలిసినప్పటికీ చేసేది ఏమీలేక వెళ్తున్నారు.

## సూరా రామ ఉల్లి బ్రదర్స్ భారీ జన సమీకరణ



**శిరివెళ్ల అక్టోబర్ 16 ప్రజా జ్యోతి న్యూస్** జన జాతరను తలపించిన పీఎం సమావేశం సిరివెళ్ల మండల కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ నేతలు ప్రముఖ ప్రతినిధులు అయినటువంటి సురా రామ మరియు ఉల్లి వెంకటసుబ్బయ్య, ఉల్లి ప్రసాద్ మరియు కొత్తపేట బ్రదర్స్ భారత దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారి బహిరంగ సభకు భారీ జన సమీకరణ చేసినట్లు టిడిపి కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు. ఆళ్లగడ్డ శాసన సభ్యురాలు భూమా అఖిలప్రియ ఆమె భర్త భార్గవ్ రామ్ మరియు టిడిపి యువనేత భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి ఆదేశాల మేరకు గత వారం రోజుల ముందు నుండే టిడిపి సీనియర్ నేత నీటి సంఘం అధ్యక్షులు సూర రామ, ఉల్లి వెంకటసుబ్బయ్య,కొత్తపేట జి క్రియ అండ్ బ్రదర్స్ జన సమీకరణకు కూటమి కార్యకర్తల సమీక్ష సమావేశాలు నిర్వహించారు. సిరివెళ్ల మండల కేంద్రానికి ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ గారు 16 బస్సులు కేటాయించగా ప్రతి బస్సు జనాలతో పోయిందని అన్నారు. కార్యకర్తలకు వాహన సౌకర్యంతో పాటు అల్పాహారము మధ్యాహ్నం ఆహారం ఇచ్చి మహిళలకు కార్యకర్తలకు అండగా నిలిచారని తెలియజేశారు ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ గారి ఆదేశాల మేరకు నరేంద్ర మోడీ బహిరంగ సభను దిగ్విజయం చేసిన అక్కా చెల్లెమ్మలకు కార్యకర్తలకు నాయకులకు ప్రతి ఒక్కరికి సూర రామ ఉల్లి వెంకటసుబ్బయ్య ఉల్లి ప్రసాద్ కొత్తపేట జిక్రియా మరియు బ్రదర్స్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## పీఎంకు వీడ్కోలు పలికిన ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు..



**తిరుపతి జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి** కర్నూలు జిల్లాలో గురువారం జరిగిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పర్యటనలో ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు పాల్గొన్నారు. జనసేన పార్టీ ఎమ్మెల్యేలు, మంత్రులు ప్రధానమంత్రి పర్యటనలో భాగస్వాము లైయ్యారు. ఇందులో భాగంగా కర్నూలు హెలిపాడ్ వద్ద ప్రధాని మోదీ తిరుగు ప్రయాణం లో జనసేన అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తో కలిసి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు వీడ్కోలు పలికారు. అనంతరం తమ పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ అమరావతికి బయలుదేరడంతో.. ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు పవన్ కళ్యాణ్ కు వీడ్కోలు పలికారు.

# చెకుముకి సైన్స్ సంబరాలు 2025 విద్యార్థుల్లో శాస్త్రీయ ఆలోచనా శక్తిని పెంపొందించేందుకు జన విజ్ఞాన వేదిక ప్రోత్సాహం



**బద్వేల్ అక్టోబర్ 16 (ప్రజా జ్యోతి న్యూస్)** జన విజ్ఞాన వేదిక (జెవివి) ఆధ్వర్యంలో 2025 సంవత్సరానికి 'చెకుముకి సైన్స్ సంబరాలు' రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభమవుతున్నాయి. ఈ కార్యక్రమం ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో చదువుతున్న 8, 9, 10 తరగతుల విద్యార్థులకు శాస్త్రీయ అవగాహనను పెంచడానికి, మేధోశక్తిని ప్రోత్సహించడానికి రూపొందించబడింది. తెలుగు, ఇంగ్లీష్ మాధ్యమాల్లో ఈ పరీక్షలు నిర్వహించబడతాయి. ఈరోజు అట్లూరు మండలంలో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్ ఆవిష్కరణ ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా అట్లూరు హై స్కూల్ ఇన్చార్జి హెడ్మాస్టర్ శ్రీదేవి డివైఎఫ్ఐ కడప జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని జె వి వి మండల కార్యదర్శి గౌరీ శంకర్ లు మాట్లాడుతూ,..... "జన విజ్ఞాన వేదిక నిర్వహించే ఈ చెకుముకి పరీక్షలు విద్యార్థులకు శాస్త్రీయ ఆలోచనా విధానాన్ని అభివృద్ధి చేయడంలో, మేధాశక్తిని పెంచడంలో అపారమైన ఉపయోగం కలిగిస్తాయి. అక్టోబర్ 18న పాఠశాల స్థాయిలో జరిగే పరీక్షలలో అందరూ తప్పకుండా పాల్గొని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి" అని విద్యార్థులకు పిలుపు నిచ్చారు. మండల స్థాయి (నవంబర్ 1), జిల్లా స్థాయి (నవంబర్ 23), రాష్ట్ర స్థాయి (డిసెంబర్ 12-14) పరీక్షలు ఈ క్రమంలో జరగనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపకులు పాల్గొని, విద్యార్థుల్లో శాస్త్రీయ ఆసక్తిని పెంచేందుకు అధ్యాపక బృందం చురుకుగా పనిచేయాలని సూచించారు. జన విజ్ఞాన వేదిక 1988లో స్థాపించబడిన ప్రజా సైన్స్ ఉద్యమ సంస్థగా, విద్యార్థులకు శాస్త్రీయ పరిశోధనలు, అవగాహనా కార్యక్రమాలు చేపట్టి, పిల్లల భవిష్యత్తును ఆకారం ఇస్తోంది. ఈ చెకుముకి సంబరాలు ద్వారా విద్యార్థులు తమ సృజనాత్మకతను ప్రదర్శించుకుని, ఉన్నత స్థాయిలకు ముందుకు సాగవచ్చని సంస్థ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యాధర్ ఐవారప్ప పాలకొండయ్య చంద్రకళ లక్ష్మీదేవి వెంకట లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఆనాడు....ఈనాడు కల్తీ మద్యం తయారు చేస్తుంది..

. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యే!
మండల టిడిపి నేతలు ఆరోపణ!



**జి.కొండూరు:( అక్టోబర్ 16 ప్రజా జ్యోతి ఎన్టీఆర్ జిల్లా బ్యూరో బి.నాగేశ్వరరావు):** మండల కేంద్రమైన జి.కొండూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో... గురువారం తెలుగుదేశం మండల పార్టీ ఆధ్వర్యంలో... విలేకరుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షులు "వేములకొండ వెంకటేశ్వరరావు" మాట్లాడుతూ, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల స్థాయి నాయకులు పత్రికా ముఖంగా ఏవేవో మాట్లాడుతున్నారన్నారు. మేము అడిగే దానికి వారి దగ్గర సమాధానం లేదన్నారు.నేడు శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్ గతంలో శాసనసభ్యులుగా ఉన్నప్పుడు ఎంతోమందికి ఎన్నో రకాలుగా ఉపయోగపడ్డారన్నారు. జడ్పిటిసిలు.. ఎంపీటీసీలు, ఎంపీల గెలుపు కోసం ఎంతో ఖర్చు పెట్టి గెలిపించారన్న సంగతి! నేడు వైకాపా పార్టీ నేతలకు తెలియదా? అని ప్రశ్నించారు! నిన్నకాక మొన్న వైకాపా ఎంపీటీసీ కందుల ఏసు బాబుకి ఎల్ఓసి కింద 7 లక్షలు ఇప్పించారన్నారు. అలాగే వసంత కృష్ణ ప్రసాద్ కి కులాలు, మతాలు తెలియవన్నారు. ఆ పార్టీ....ఈ పార్టీ అనే తేడా లేకుండా... అందరికీ తోడ్పాటు అందిస్తున్నారన్నారు. జోగి రమేష్ విటిపిఎస్ లో ఉద్యోగాలు ఇప్పిస్తానని ఒక్కొక్కరి దగ్గర 7 లక్షలు తీసుకున్న మాట నిజం కాదా అన్నారు. జోగి రమేష్ కల్తీ మద్యం లో సూత్రధారుడని రాష్ట్ర ప్రజలకు తెలిసిందన్నారు.ఈ సందర్భంగా నే మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ ఉయ్యూరు నరసింహారావు మాట్లాడుతూ.... జి.కొండూరులో విలేకరుల సమావేశంలో వైకాపా నేతలు మాట్లాడిన మాటలు చాలా విడ్డూరంగా ఉన్నాయన్నారు. ఎందుకంటే ఇబ్రహీంపట్నంలో ఎక్సైజ్ పోలీసులు పలాన గూడెన్ లో కల్తీమద్యం ఉందంట అని తనిఖీ చేస్తున్న సమయంలో... ఆ విషయం ఇతరులకు తెలియని పరిస్థితిలో....ఐదు నిమిషాల్లోనే జోగి రమేష్ తన కార్యకర్తలతో... రోడ్డు పైకి వచ్చి కల్తీ మద్యం తయారు కావడానికి ప్రధాన సూత్రధారి నారా చంద్రబాబు నాయుడు, నారా లోకేష్, పోసాని కోటేశ్వరరావు అంటూ తెలుగుదేశం పై తప్పుడు ప్రచారం మొదలు పెట్టాడన్నారు. కల్తీ మద్యం తయారులో ఆనాడు...ఈనాడు ముందుండి నడిపించింది వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అన్నారు. ఆనాడు ప్రతి పోలీస్ స్టేషన్ లో వందలాది వాహనాలు, బైకులు మద్యం ను రవాణా చేస్తే ఆ వాహనాలను... పోలీసులు పట్టుకొని ఇప్పటికి ఆ వాహనాలు స్టేషన్లోనే ఉన్నాయన్నారు.ఈ సందర్భంగా నే మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్, లాయర్ మాదు ఆంజనేయులు మాట్లాడుతూ... నేడు కల్తీ మద్యం గురించి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతలు మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. పదే..పదే వైకాపా నేతలు నారావారి సారా అంటూ... బోర్డింగులు పెట్టి టిడిపి ప్రభుత్వం పై తప్పుడు ప్రచారాలు చేస్తున్నారన్నారు. గతంలో ఎవరు కల్తీ మద్యం ను అమ్మారు.... ఎవరు నాసిరకం మద్యం అమ్మి... అధికంగా బెల్ట్ షాపులు పెట్టి ఇస్తారాజ్యంగా కల్తీ మద్యం ను ఇస్తారాజ్యంగా విక్రయించారో.... రాష్ట్ర ప్రజలకు తెలుసు అన్నారు. గత ప్రభుత్వంలో కల్తీ మద్యం ను కుటీర పరిశ్రమల ద్వారా పెట్టి విచ్చలవిడిగా మద్యంను అమ్మి కోట్ల రూపాయలను అద్దించింది ఈ వైకాపా నేతల కాదా! అని సూటిగా ప్రశ్నించారు. ఈ కల్తీ మద్య విషయంలో నారా చంద్రబాబుకు గాని, నారా లోకేష్ కి గాని, తెలుగుదేశం పార్టీకి ఎలాంటి సంబంధం లేదన్నారు.ఈ సందర్భంగానే బీసీ సంఘ నేత పటాపంచలు నరసింహారావు, గంగినేని గ్రామ సర్పంచ్ మంగళంపాటి వెంకటేశ్వరరావు తదితరులు కల్తీ మద్యం గురించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు పజ్జురు విజయ్,పజ్జురు వెంకయ్య,లంక నాగేశ్వరరావు, బొర్రా అశోక్,లంక రామకృష్ణ,పటా పంచల నరసింహారావు,రేపాని శ్రీనివాసరావు, మంగళంపాటి వెంకటేశ్వరరావు రామీశెట్టి శ్రీనివాసరావు ,కందుల విశ్వకుమార్, జి. కొండూరు సొసైటీ చైర్ పర్సన్ పజ్జురు శ్రీనివాసరావు, వెంకటస్వామి,తదితరులు పాల్గొన్నారు.

# గుంతకల్లు టిడిపి కార్యాలయంలో ఘనంగా ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం పుట్టినరోజు వేడుకలు



**గుంతకల్లు అక్టోబర్ 16 (ప్రజా జ్యోతి):** గురువారం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం పుట్టినరోజు సందర్భంగా గుంతకల్లు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టిడిపి గుంతకల్లు పట్టణ మండల సీనియర్ నాయకులు మరియు పట్టణ అధ్యక్షుడు ముక్కన్నగారి గుణశేఖర్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసిసంబరాలు జరుపుకు న్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గుమ్మనూరు జయరాం ఈ పేరు అంటేనే ఒక ప్రభంజనం గుంతకల్లు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ అభ్యర్థి గా టికెట్ తెచ్చుకుని నియోజక వర్గం లోకి అడుగుపెట్టిన 45రోజుల్లోనే కేవలం తన సత్తా ఏంటో రాష్ట్రం మొత్తం చూపించిన ధీరుడు,తనదైన రాజకీయంతో నియోజకవర్గా న్ని అభివృద్ధి బాటలో నడుపు తున్న నాయకుడు గుంతకల్లు అభివృద్ధి ప్రదాత గుంతకల్లు అంటే గుమ్మనూరు అనేలా పరిపాలన సాగిస్తున్న గుంతకల్లు శాసన సభ్యులు, మాజీ మంత్రి వర్యులు 15సంవత్సరాలుగా మాజీ కానీ ఏకైక ఎమ్మెల్యే మన బీసీ ముద్దుబిడ్డ గుమ్మనూరు జయరాం కి హృదయపూర్వక పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ అన్నా మీరు మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని మనస్ఫూ ర్తిగా కోరుకుంటూ హృదయ పూర్వక జన్మదిన శుభాకాం క్షలు తెలిపారు.


## శ్రీ కన్యకా పరమేశ్వరి డిగ్రీ కళాశాలలో వ్యాపార నైపుణ్యం మరియు వ్యవస్థాపకత పై అవగాహన కార్యక్రమం




**గుంతకల్లు అక్టోబర్ 16 (ప్రజా జ్యోతి):** స్థానిక ఎస్కేపి ప్రభుత్వ డిగ్రీ కళాశాల (స్వయం ప్రతిపత్తి) లో ఈరోజు కళాశాల వాణిజ్య విభాగం ఇన్చార్జ్ డాక్టర్ రాఘవేంద్ర ప్రసాద్ ఆధ్వర్యంలో, ప్రిన్సిపల్ డా. ఎ. లక్ష్మయ్య అధ్యక్షతన, స్థానిక మున్సిపల్ మెప్మా సౌజన్యంతో విద్యార్థులకు పారిశ్రామిక ఔత్సాహికత అనే అంశంపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన డి. మద్దయ్య, ఏపీ టిట్కో గుంతకల్ మున్సిపాలిటీ, మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు ప్రస్తుతం మార్కెట్లో సంచలం సృష్టిస్తున్న ఏఐ టూల్స్ ద్వారా స్కిల్స్ ని అప్డేట్ చేసుకొని వ్యాపార నైపుణ్యాలను మెరుగుపరచు కొని, రాబోవు రోజుల్లో మంచి వ్యాపారవేత్తలుగా ఎదగాలని తెలియజేశారు.అలాగే ఈ కార్యక్రమానికి మరొక విశిష్ట అతిథిగా విచ్చేసిన కిరణ్మయి మేడం,మాట్లాడుతూ విద్యార్థు లు నూతన ఆలోచనలు ఆవిష్కరణ ద్వారా ముందుకు వచ్చినట్లయితే వారికి తగిన సలహాలు సూచనలు చేస్తూ ఆర్థిక వనరులను ఏ విధంగా సమకూర్చుకోవాలో సవివరంగా తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కళాశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ ఈ కార్యక్రమం లో భాగస్వాములు అవ్వడం చాలా సంతోషకరంగా ఉందని, విద్యార్థులు వక్తలు చెప్పిన విషయాల్ని అవగాహన చేసుకుని,వాళ్ల సూచనలు సలహాలు ప్రకారం రాబోవు రోజుల్లో నూతన ఆవిష్కరణ గాలించి వ్యాపారవేత్తలుగా ఎదగాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాప కులు డా. కే గోపి నాయక్,డా. ఆర్ నాగరాజు, జమీల బిబి, ఎన్. ఎ .అల్తాఫ్, కే రాజశేఖర్, బి శివ ప్రసాద్, జహారుల్ల పాల్గొనడం జరిగింది.

## నిరంతరం ప్రజా సేవలో పిన్నింటి

– ఇచ్చిన మాట ప్రకారం ఎస్సీ కాలనీలో సీసీ రోడ్డు పనులు ప్రారంభం



**రణస్థలం ,ప్రజాజ్యోతి న్యూస్ :** నిరంతరం ప్రజా సేవలో ముందుంటూ గ్రామాల అభివృద్ధికి ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా అధ్యక్షులు , స్థానిక సర్పంచ్ పిన్నింటి వెంకట భానోజీ నాయుడు కృషి చేస్తున్నారు. ఇందులో భాగంగా రణస్థలం మండల కేంద్రంలో ఎస్ సి కాలనీ అభివృద్ధి చేసి తీరుతానని ఇచ్చిన మాట ప్రకారం సీసీ రోడ్డు పనులను గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన నాటి నుండి గ్రామాల అభివృద్దే ధ్యేయంగా కృషి చేస్తుందన్నారు. అన్ని గ్రామాలలో సీసీ రోడ్లు ,కాలువల నిర్మాణాలు చేపట్టి గ్రామాల రూప రేఖలు మార్చిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుందన్నారు . ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు లంక శ్యామల రావు , ఎంపీటీసీ ప్రతినిధి మజ్జి వెంకటరమణ , జనసేన యువ నాయకుడు సువ్వాడ రామారావు దుర్గాసి శ్రీను , గొర్ల రమణ పిన్నింటి రమణ పిన్నింటి పైడితల్లి అప్పారావు , గోవిందు ప్రేమ కేశ్వరరావు , సీతారాం , గొర్లే గోవింద , రమణ యువత పాల్గొన్నారు.

## తూర్పు సత్రం ఆక్రమణపై కమిషనర్‌ను కలిసిన తులసి కుమారి



**బాపట్ల అక్టోబర్ 16 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** బాపట్ల మునిసిపల్ కమిషనర్ జి. రఘునాథ్ రెడ్డిని జనసేన పార్టీ గుంటూరు జిల్లా కార్యదర్శి, తూర్పు సత్రం చైర్మన్ గుంటుపల్లి తులసి కుమారి గురువారం మర్యాదపూర్వకంగా కలిసి తూర్పు సత్రం పరిధిలో ఉన్న ప్రభుత్వ భూముల పరిరక్షణపై ప్రతిపాదనలు సమర్పించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తూర్పు సత్రం పరిధిలోని కొంత భూభాగం ఇటీవల ఆక్రమణకు గురైందని, ఆ ప్రాంతాన్ని మునిసిపల్ అధికారులు గుర్తించి తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు. సత్రం పరిధిలో ఉన్న ఆస్తులు ప్రజల ప్రయోజనార్థం కాబట్టి వాటిని రక్షించాల్సిన బాధ్యత స్థానిక పరిపాలనకు ఉందని ఆమె స్పష్టం చేశారు.కమిషనర్ రఘునాథ్ రెడ్డి ఈ అంశంపై పూర్తి వివరాలు సేకరించి అవసరమైన చర్యలు తీసుకుంటామని తులసి కుమారి కి హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కారుమూరి ఆంజనేయకుమార్ జనసేన పార్టీ స్థానిక నాయకులు, సత్రం సభ్యులు పాల్గొన్నారు.

## జనణ ధృవీకరణ పత్రం నందు పేరు మార్చుకొనుటకు దరఖాస్తు

**అనంతపురం జిల్లా ప్రజా జ్యోతి ప్రతినిధి అక్టోబర్ 16** అనంతపురం జిల్లా నార్పల మండలం కేసేపల్లి గ్రామం డోర్ నెంబర్ 1/588 ఎస్సీ కాలనీ నివాసి అయినటువంటి నేను అనగా మీసాల రవి మీడియా ముఖంగా మాట్లాడుతూ తన కుమారుడు మీసాల అయాన్ 17-12-2020 తేదీన జన్మించగా జనన ధ్రువీకరణ పత్రం నందు మీసాల అయాన్ పేరుకి బదులుగా మీసాల జితేంద్ర అని తప్పుగా నమోదవ్వడం జరిగినది కావున తప్పుగా నమోదయినటు వంటి పేరును సరి చేసుకొనుట కొరకై ఈ రోజున అనగా 15-10-2025 తేదీన దరఖాస్తు పొందుపరిచడం జరిగినది.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం



**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్ :** ఆర్.డి.ఎస్.ఎస్ పనులు చేయుటకు గాను నేడు పొందూరు మండలం తాడివలస సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని మండల విద్యుత్ శాఖ ఏ. ఈ సుధీర్ తెలిపారు. తాడివలస సబ్ స్టేషన్ పరిధిలో గల దల్లవలస , పిల్లల వలస , ధర్మపురం తదితర గ్రామాలకు నేడు గురువారం నాడు విద్యుత్ అంతరాయం ఏర్పడుతుందన్నారు. ఈ మేరకు ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలివేయడం జరుగుతుందని వినియోగదారులు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని కోరారు

## సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న అర్బన్ సిఐ లింగప్ప




**బద్వేల్ అక్టోబర్ 16 (ప్రజా జ్యోతి న్యూస్)** గురువారం నాడు బద్వేల్ పట్టణంలోని మైదుకూరు రోడ్డు నందు శ్రీ చైతన్య జూనియర్ డిగ్రీ కళాశాల నందు కరస్పాండెంట్ మన్యం గౌతమ్ రెడ్డి ఆధ్వర్యంలో సైబర్ నేరాలపై అవగాహన సదస్సు నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన పట్టణ సి ఐ లింగప్ప గారు విద్యార్థినీ విద్యారుల నుద్దేశించి ప్రసంగిస్తూ నేరగాళ్ళు తెలియని కాల్స్, సందేశాలద్వారా వ్యక్తులను బెదిరించడం, సోషియల్ మీడియాలో నకిలీ వెబ్ సైట్లను ఉపయోగించి అను సరించడం, బెదిరించడం, నకిలీ ఉద్యోగ అవకాశాలు కల్పించి జనాలను దోచుకోవడం, వ్యక్తి గత డేటాను సేకరించుకోని ప్రజలను అనేక ఇబ్బందులకు గురి చేయడం వంటి పలురకాలైన సైబర్ నేరాలకు పాల్పడు తుంటారని తెలిపారు ప్రతిఒక్కరు 1930 టోల్ ఫ్రీ నెంబర్ను ఉపయోగించి ఇలాంటి నేరాలనుండి బయట పడవచ్చన్నారు.ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులతోపాటు జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ జి. ఈశ్వరయ్య, యన్. యస్. యస్ అధికారి యం. నరసింహులు, మహిళ పోలీస్ కళ్యాణి, అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# మజ్జిలపేట గ్రామంలో రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన



- ఎన్నో ఏళ్లుగా నిర్మాణానికి నోచుకొని రహదారులు
- ఎమ్మెల్యే చొరవ తో గ్రామంలో రోడ్లకు మోక్షం
- ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కూన రవికుమార్ సతీమణి , మాజీ ఎంపీపీ కూన ప్రమీల







**పొందూరు ,ప్రజాజ్యోతి న్యూస్:** పొందూరు మండలం కోటిపల్లి పంచాయతీ మజ్జిల పేట గ్రామానికి మహర్దశ పట్టింది. ఎన్నో ఏళ్లుగా సరిగా రహదారి మార్గం లేక ఆ ప్రాంత గ్రామస్తులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఎట్టకేలకు ఆమదాలవలస ఎమ్మెల్యే , రాష్ట్ర పి.యూ.సి చైర్మన్ కూన రవికుమార్ చొరవతో గ్రామంలో రక్షదారుల నిర్మాణానికి మోక్షం లభించింది. గురువారం నాడు గ్రామంలో నిర్వహించిన రోడ్డు నిర్మాణ ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే రవికుమార్ సతీమణి ,పొందూరు మండల మాజీ ఎంపీపీ కూన ప్రమీల పాల్గొని శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ జనక చక్రవర్తి ,గ్రామస్తులు ఆమెకు పుష్పగుచ్చం అందజేసి ,శాలువా తో సత్కరించి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఆమె మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టాక గ్రామాల రూపురేఖలు పూర్తిస్థాయిలో మారాయన్నారు. ఆమదాలవలస నియోజక వర్గంలో ప్రతీ ఒక్క గ్రామాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దడానికి ఎమ్మెల్యే అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమం ద్వారా గ్రామ అభివృద్ధి పట్ల ఐక్యతా భావాన్ని , నాయకత్వ గుణాలను , కలిసికట్టు గా పనిచేసే తత్వాన్ని ప్రతిబింబించిందన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కూన రవికుమార్ ,మాజీ సర్పంచ్ గురుగుబెల్లి జనక చక్రవర్తి , ఆదర్శనీయ నాయకత్వాన్ని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో కోటిపల్లి మాజీ సర్పంచ్ గురుగుబెల్లి జనక చక్రవర్తి, గురుగుబెల్లి భవానీ , ఎన్ని ప్రభాకర్ , సువ్వారి చంద్ర రావు , గురుగుబెల్లి భగవతి రావు , పైడి రమణ మూర్తి ( సన్యాసి రావు ) ,గురుగుబెల్లి సాంబ మూర్తి , గురుగుబెల్లి ప్రసాద రావు ,,గురుగుబెల్లి సన్యాసి రావు , వావిల పల్లి సత్యం , పూతి మల్లేశ్వర రావు , లొట్టి రాము , లొట్టి సూరి ( అప్పయ్య ) , జాక భోగి రాజు ,పోలాకి వెంకట రావు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాద మృతుల కుటుంబానికి అండగా ఎమ్మెల్యే కాకర్ల సురేష్.

ప్రమాదంలో తీవ్ర గాయాలైన మేఘన కి అత్యవసర చికిత్స అందించాలని కిమ్స్ వైద్యులకు ఎమ్మెల్యే ఆదేశం..!

మృతి చెందిన వారికి ఇన్సూరెన్స్ క్లైమ్ కోసం, అన్ని ఏర్పాట్లు చేస్తున్న స్థానిక టిడిపి నాయకత్వం..!

మృతుల మట్టి ఖర్చుల నిమిత్తం 20వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేత..!



**కలిగిరి అక్టోబర్ 16 (ప్రజాజ్యోతి న్యూస్)** ఉదయగిరి నియోజకవర్గం లోని కలిగిరి మండలం, దూబు గుంట గ్రామం ఎస్సీ కాలనీకి చెందిన, చవలమూడి బాబు, మమత దంపతులు వారి కుమార్తెలు, వైభ, మేఘన, ద్విచక్ర వాహనంపై, కలిగిరికి ఆధార్ నమోదు నిమిత్తం వచ్చి తిరుగు ప్రయాణంలో దూబు గుంట కు వెళుతుండగా, మార్గమధ్యంలోని తెల్లపాడు క్రాస్ రోడ్డు వద్ద, బుధవారం సాయంత్రం బోర్ వెల్స్ లారీ ఢీకొనడంతో ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో చవలమూడీ బాబు, (34)మమత ,(27)మరియు వారి కుమార్తె వైభ(8) ప్రమాద సంఘటనలోనే అక్కడికక్కడే మృతి చెందారు. మేఘన కు చేయి నుజ్జు నుజ్జు కావడం తోపాటు తీవ్ర గాయాల పాలయింది. ఈ ప్రమాద విషయాన్ని స్థానిక నాయకులు, పిచ్చు పాటీ చలపతి రెడ్డి ,హాజరత్ రెడ్డి శివరామయ్య,పవన్ కళ్యాణ్, మాలకొండా రెడ్డి, ఎమ్మెల్యే కాకర్ల సురేష్ దృష్టికి తీసుకువెళ్లారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే శ్రీ కాకర్ల సురేష్ మండల నాయకులైన బిజ్జం వెంకటకృష్ణారెడ్డి, రావులకొల్లు వెంగపనాయుడు తదితర నాయకులకు, మృతుల కుటుంబానికి అండగా నిలవాలని ఎమ్మెల్యే ఆదేశాలు ఇచ్చారు. వెంటనే ఆత్మకూరులో చికిత్స పొందుతున్న మేఘన కు అత్యవసర చికిత్స అందించాలని నెల్లూరులోని కిమ్స్ వైద్యులకు ఎమ్మెల్యే ఫోన్ ద్వారా తెలియజేశారు. హుటాహుటిన ఆత్మకూరు నుండి మేఘనాను నెల్లూరుకు తరలించారు. కిమ్స్ వైద్యులు అత్యవసర చికిత్స అందిస్తున్నారు. అదేవిధంగా మృతుల కుటుంబానికి బోర్ వెల్స్ లారీ ద్వారా ఇన్సూరెన్స్ క్లైమ్ చేసే నిమిత్తం, ఎఫ్ ఐ ఆర్ నమోదు, పోస్టుమార్టం రిపోర్టు తదితర, పనులను స్థానిక నాయకులు దగ్గరుండి చేస్తున్నారు. ఈ కేసు నిమిత్తం అడ్వకేట్ ను నియమించి ఇన్సూరెన్స్ క్లెమ్ పై పర్యవేక్షిస్తున్నారు. అంతేకాకుండా మృతుల కుటుంబానికి మట్టి ఖర్చుల నిమిత్తం 20వేల రూపాయలు కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా స్థానిక నాయకులు అందజేశారు. మృతుల కుటుంబాలకి ఎమ్మెల్యే శ్రీ కాకర్ల సురేష్ ఇచ్చిన అండను, పలువురు ప్రశంసిస్తున్నారు.

# కల్తీ మద్యం వ్యవహారంపై సిబిఐ విచారణ నిర్వహించాలి

- రాష్ట్రంలో ఏరులై పారుతున్న కల్తీ మద్యం
- చంద్రబాబు నాయకత్వంలో టీడీపీ పాలనలో బలపడిన అవినీతి
- రాష్ట్రాన్ని అవినీతి ,కల్తీ మద్యం కుంభకోణాల అడ్డగా మార్చిన ఘనత కూటమిది
- మద్యం కుంభకోణంపై ప్రజలకు వాస్తవాలను తెలియజేయాలి
- వైసీపీ యువ నాయకులు తమ్మినేని చిరంజీవి నాగ్




**ఆముదాలవలస, ప్రజా జ్యోతి న్యూస్:** రాష్ట్రంలో కల్తీ మద్యం వ్యాపారం వ్యవస్థీకృత నేరంగా మారిందని వైసీపీ యువ నాయకులు తమ్మినేని చిరంజీవి నాగ్ ఆరోపించారు. గురువారం ఆముదాలవలసలోని తన స్వగృహంలో మీడియా సమావేశం నిర్వహించిన ఆయన మాట్లాడుతూ తంబళ్లపల్లె నుంచి మొలకలచెరువు వరకు వ్యాపించిన కల్తీ మద్యం నెట్‌వర్క్ ఐదు జిల్లాలకు విస్తరించి ప్రజారోగ్యాన్ని ప్రమాదంలోకి నెట్టిందన్నారు. కల్తీ మద్యం ఉత్పత్తి, పంపిణీ వ్యవస్థకు కొంతమంది రాజకీయ నాయకుల ప్రమేయం ఉందని ఆయన తీవ్ర విమర్శలు చేశారు.తూర్పు రాయలసీమ నుండి ఉత్తరాంధ్ర వరకు ఆరు కేంద్రాలుగా ముఠా ఏర్పడి బార్‌లు, బెల్ట్ షాపులు, పర్మిట్ రూములు వరకు నకిలీ మద్యం సరఫరా అవుతోందని తెలిపారు.చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని టీడీపీ పాలనలో ఈ అవినీతి బలపడి ఉందని ఆయన అన్నారు.తంబళ్లపల్లె టీడీపీ మాజీ అభ్యర్థి జై చంద్ర రెడ్డి, సురేంద్ర నాయుడు, జనార్ధన్ వంటి వ్యక్తులు ఈ నేర వ్యవస్థ వెనుక ఉన్నారు. వీరిని కాపాడినది ఇప్పటి నాయకత్వమేనని విమర్శించారు.చంద్రబాబు నాయుడు పాలనలో అమరావతి భూకుంభకోణం, సింగపూర్ కంపెనీలకు ఉచిత భూసమర్పణ, మనీ ల్యాండరింగ్ వంటి అంశాలు కూడా ఆయన ప్రస్తావించారు.రాష్ట్రాన్ని అవినీతి, కల్తీ మద్యం కుంభకోణాల అడ్డాగా మార్చిన చంద్రబాబు అంతర్జాతీయ స్థాయి అవినీతి నేతగా గుర్తింపు పొందారని వ్యాఖ్యానించారు.తెలుగుదేశం పార్టీ అనుకూల మీడియా వాస్తవాలను వక్రీకరిస్తూ ప్రజల దృష్టి మరల్చే ప్రయత్నం చేస్తోంది. కానీ ప్రజలు ఇప్పుడు అన్ని వాస్తవాలను గ్రహిస్తున్నారన్నారు..

## 36,37 వ వార్డులో ఘనంగా ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం పుట్టినరోజు వేడుకలు



**గుంతకల్లు అక్టోబర్ 16 (ప్రజా జ్యోతి):** పట్టణంలోని 36వ వార్డు ఓ చంద్రయ్య, 37 వ వార్డు చికెన్ జగన్ ఆధ్వర్యంలో గుంతకల్లు పట్టణ కూటమి ప్రభుత్వ నాయకుల సమక్షంలో ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం పుట్టినరోజు వేడుకలకు టిడిపి పట్టణ అధ్యక్షులు ముక్కన్న గారి గుణశేఖర్ ముఖ్య అతిథిగా హాజరై కేక్ కట్ చేసి ఘనంగా వేడుకలు నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా 37 వార్డు నిరుపేద పెద్దాయనకు ఎమ్మెల్యే పేరు మీద ఇస్త్రీ పెట్టెను బహుమతిగా ఇచ్చిన చికెన్ జగన్ అందించారు.

## ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం పుట్టినరోజు సందర్భంగా ముస్లిం మైనార్టీల ఆధ్వర్యంలో మానసిక వికలాంగులకు అన్నదానం



**గుంతకల్లు అక్టోబర్ 16 (ప్రజా జ్యోతి):** గుంతకల్లు పట్టణ ముస్లిం మైనారిటీ సోదరులు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించి,మానసిక వికలాంగులకు మరియు నిరుపేదలకు అన్నదానం కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

## గుంతకల్లు పట్టణ అభివృద్ధి కోసం సిపిఐ చేస్తున్న దీక్షకు మద్దతు తెలిపిన కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు



**గుంతకల్లు అక్టోబర్ 16 (ప్రజా జ్యోతి):** గుంతకల్లు పట్టణ అభివృద్ధి పట్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న వివక్షతకు నిరసనగా మూడవరోజు సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన దీక్షలకు కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు అలామ్ నవాజ్, ఫిరోజ్ అలీ ఖాన్ కాంగ్రెస్ నాయకులతో కలిసి వచ్చి తమ మద్దతును తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు ఆలం నమాజ్, ఫిరోజ్ అలీ ఖాన్ మాట్లాడుతూ పట్టణంలో స్థానిక సమస్యలను మైనార్టీ స్కూలును వెంటనే పరిష్కరిం చాలని,బళ్ళారి రోడ్డు ఫ్లైఓవర్ బ్రిడ్జి,కసాపురం రోడ్లో ఫ్లైఓవర్ బ్రిడ్జి,గుత్తి గుంతకల్లు జాతీయ రహదారి రోడ్లను ఉరవకొండ ఆలూరు రోడ్లను రిపేర్ చేయాలని కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేస్తామని చెప్పుకుం టున్నారు తప్ప ఏమీ చేయడం లేదని అన్నారు.పట్టణంలో బీరప్ప సర్కిల్ నుంచి బళ్లారి రోడ్లు మోకాలి లోతు వరకు రోడ్లు గుంతలుగా మారాయిని అన్నారు.వీటిని వెంటనే ప్రజా ప్రతినిధులు అధికారులు వీటి పై చర్యలు తీసుకోని పరిష్కరించాలని ప్రభుత్వం నీ డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఖాజా గరీబ్ నవాజ్ కమిటీ చైర్మన్ అబ్దుల్ మాలిక్ సబ్,కాంగ్రెస్ డిసిస్ జనరల్ సెక్రెటరీ నబి రసూల్, తదితరు నాయకులు పాల్గొన్నారు.

## నూతన టీవీఎస్ బైక్ ప్రారంభించిన మురళీకృష్ణం రాజు



**కాకినాడ అక్టోబర్ 16 ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్** ప్రత్తిపాడు నియోజకవర్గం ధర్మవరం గ్రామంలో ఉర్లంకల చందర్రావు స్వామి గారి కొత్త టీవీఎస్ బైక్‌ను వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, నరసాపురం పార్లమెంటు పరిశీలకులు, ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ముదునూరి మురళీకృష్ణం రాజు గారు గురువారం రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలతో మురళీకృష్ణం రాజు స్నేహపూర్వకంగా మమేకమై వారి అభ్యర్థనలు విన్నారు. స్థానిక అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజలతో చర్చించారు.

## కర్నూలుకు ప్రధాని మోదీ సభకు తరలివెళ్లిన తుగ్గలి నాగేంద్ర ఆధ్వర్యంలోటిడిపి శ్రేణులు



**ప్రజా జ్యోతి తుగ్గలి** కర్నూలులో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సభకు తుగ్గలి నుంచి రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి తుగ్గలి నాగేంద్ర మాజీ జెడ్పిటిసి వరలక్ష్మి ఆధ్వర్యంలో గురువారం తెలుగు తమ్ముళ్లు తరలివెళ్లారు. టీడీపీ నాయకులు సర్పంచ్ రవి ప్రసాద్, మాజీ ఎంపీటీసీ వెంకటేశ్, కృష్ణయ్య, హయత్ భాషా,, తదితరులు సభకు హాజరయ్యారు .సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ జీఎస్టీ సంస్కరణలతో సామాన్యులకు ఊరట కలిగించారని,మోడీ నాయకత్వం చంద్రబాబు స్ఫూర్తితో ముందుకెళ్తుందన్నారు.ప్రజలకు ఇచ్చిన హామీలు లో భాగంగా సూపర్ సిక్స్ పథకాలు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూపర్ హిట్ గా అమలు చేశాడని వారు పేర్కొన్నారు.

# ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను మళ్లించిన ఘనుడు జగన్

: ఎమ్మెల్యే పితాని

ఓట్లేసి గెలిపించిన దళిత సోదరులకే వెన్నుపోటు

నిధులు మళ్లించి కాలనీలో అభివృద్ధిని అడ్డుకున్న ప్రశ్నించింది లేదు.

పోడూరు మండలం అతి చిన్న గ్రామమైన జగన్నాధపురంలో దళిత వాడల్లో అభివృద్ధికి రూ. 20 లక్షల నిధులు మంజూరు

**ప్రజాజ్యోతి (స్టాఫ్ రిపోర్టర్) న్యూస్, పోడూరు, అక్టోబర్ – 16** : గత వైసీపీ ప్రభుత్వంలో ఎస్సీ ఎస్టీ సప్లై నిధులను మళ్ళీ ఇచ్చిన ఘనుడు జగన్మోహన్ రెడ్డి అని,ఎస్సీ సోదరుల అత్యధిక ఓట్లతో గద్దెనెక్కిన జగన్మోహన్ రెడ్డి వైసిపి ఐదేళ్ల పాలనలో ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను మళ్లీస్తే, తద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఎస్సీ కాలనీల్లో అభివృద్ధి కుంటిపడినా ఏ ఒక్క సోదరుడు ప్రశ్నించింది లేదని మాజీ మంత్రి, టిడిపి పోలీస్ బ్యూరో సభ్యుడు, శాసనసభ హక్కుల పరిరక్షణ కమిటీ చైర్మన్, ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ విమర్శించారు. పల్లె పల్లెకు పితాని కార్యక్రమంలో భాగంగా గురువారం పోడూరు మండలం జగన్నాధపురంలో బహిరంగ సభ నిర్వహించారు. అధికారులతో కలసి ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజల అండదండలతో అధికారం చేపట్టిన కూటమి ప్రభుత్వం ఏడాది దాటిన క్రమంలో సంక్షేమం అభివృద్ధి పథకాలు నేరుగా ప్రజలకు అందుతున్నాయా ప్రజా వేదిక ద్వారా తెలుసుకునేందుకే గ్రామంలో ప్రజల ముందుకు వచ్చానని అన్నారు. డీఎస్సీ ద్వారా ఉద్యోగాలను భర్తీ, ఉచిత బస్సు, ప్రయాణం ఉచిత గ్యాస్, రైతులకు అన్నదాత సుఖీభవ



పథకం, ఆటో సోదరులకు ఏడాదికి రూ. పదిహేను వేలు, నేతన్నలకు ఏడాదికీ రూ. 25 వేలు, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు, పింఛన్ రెట్టింపు వంటి సంక్షేమ పథకాలు రాష్ట్రం ఆర్థిక లోటు ఉన్నప్పటికీ ఎన్నికల సూపర్ సిక్స్ హామీలను అమలు చేస్తున్నామనడానికి ధైర్యంగా ఉందన్నారు. గ్రామంలో అల్ప విద్యుత్తు సమస్యను పరిష్కరించాలని ఇప్పటికే నియోజకవర్గంలో 75కు పైగా ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు చేశామన్నారు. హిందూ స్మశాన వాటిక ఇబ్బంది పడుతున్నామని టిడిపి సీనియర్ నాయకులు దేశిక రామ్మోహన్రావును రూ.ఐదు లక్షలు అందించడం పట్ల ఆయనను ఎమ్మెల్యే అభినందించారు.అంగన్వాడి అసంపూర్తి భవనాలకు గత ప్రభుత్వంలో పట్టించుకున్నదే లేదన్నారు. ఎస్సీ సప్లై నిధుల ద్వారా గ్రామానికి రూ 20 లక్షల లకు గాను రాజేంద్రనగర్ లో రూ. ఐదు లక్షలు, మంగళగుంటలో రూ.25 లక్షలు పప్పుగుంటలో రూ.పది లక్షలు చొప్పున 20



లక్షల నిధులు నిధులు మంజూరయ్యాయని అన్నారు. కార్యక్రమంలో సర్పంచి గుడాల శిరీష చంటి, పోడూరు కవిటం సొసైటీ చైర్మన్లు దొమ్మేటి పురుషోత్తం ఊడిగ శ్రీనివాసరావు, టిడిపి మండల అధ్యక్షుడు రుద్రరాజు రమేష్ రాజు, జనసేన మండల అధ్యక్షుడు హరీష్ బాబు, టిడిపి జిల్లా ఉపాధ్యక్షుడు రుద్రరాజు రవిరాజు, పోడూరు మండల టిడిపి ఇన్చార్జ్, శ్రీ రామేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్, నీటి సంఘం డైరెక్టర్ దశిక రామమోహన్ రావు, జిల్లా లీగల్ సెల్ ఉపాధ్యక్షులు మేడపాటి గంగాధర్ రెడ్డి, ఎంపీడీవో మంగ కుమారి, టిడిపి గ్రామ అధ్యక్షుడు గుడాల సూర్యనారాయణ (సూరి పండు), టిడిపి మూడు గ్రామాల ఇంచార్జ్ జుత్తుగ వెంకటేశ్వరరావు, టిడిపి గ్రామ కార్యదర్శి, మండల ఎస్సీ సెల్ సభ్యుడు కొడమంచిలి సాగర్, రామాలయం చైర్మన్ బొంతు శ్రీనివాస్, జగన్నాధపురం టిడిపి బూత్ ఇన్చార్జిలు బండి ఆంజనేయులు, జిత్తుగ వెంకటస్వామి, జనసేన పార్టీ గ్రామ అధ్యక్షుడు కలిగినీడి నాగేంద్ర, గ్రామ మండల వివిధ శాఖ అధికారులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.


## జీఎస్టీ పై అవగాహన ర్యాలీ...!




**ఉదయగిరి అక్టోబర్ 16(ప్రజా జ్యోతి న్యూస్)** ఉదయగిరి పట్టణంలోనే శివాలయం నుంచి మెయిన్ బజార్ మీదుగా స్థానిక పంచాయతీ బస్టాండ్ వరకు అధికారులు, కూటమి నాయకులు జిఎస్టిపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు జీఎస్టీ తగ్గిస్తూ తీసుకున్న నిర్ణయంతో 99 రకాల వస్తువుల ధరలు తగ్గాయన్నారు. ప్రతి వస్తువుపై 18% ఉన్న జీఎస్టీ నీ 12% మరియు 5% గా తగ్గించి ప్రజలపై భారాన్ని తగ్గించిన కేంద్ర ప్రభుత్వానికి ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రతి వస్తువుపై అధిక భారం నుండి ఉపశమనం కలిగించిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి ప్రత్యేక ధన్యవాదములు తెలియజేసేరు.ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అధికారులు కూటమి నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీవారికి విశేష పూజలు

**ఆలయ అభివృద్ధికి కృషి చేస్తాం – కల్లూరు వెంకట సుబ్బారెడ్డి**



**బద్వేల్ అక్టోబర్ 16 (ప్రజా జ్యోతి న్యూస్)** బద్వేలు పట్టణంలోని సిద్ధవటం రోడ్డులో వెలసిన శ్రీ మహాలక్ష్మి గోదాదేవి సహిత శ్రీ వేంకటేశ్వర స్వామి, అభయ ఆంజనేయ స్వామి దేవాలయంలో గురువారం ఆలయ పూజారి వీరేశ చార్యులు ఆధ్వర్యంలో స్వామివారికి తెల్లవారుజామునండి వివిధ రకాల ప్రత్యేక పూజలను అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది. పలువురు భక్తులు స్వామివారిని దర్శించుకుని కాయ కర్పూరం సమర్పించుకొని తమ భక్తిని చాటుకున్నారు,అలాగే సాయంత్రం ఉగాది హోటల్ యజమాని కల్లూరు వెంకటసుబ్బారెడ్డి సతీమణి అనసూయ పెళ్లిరోజు సందర్భంగా స్వామివారికి పంచామృత అభిషేకం, కుంకుమార్చనతోపాటు పలు రకాల విశేష పూజలను వారి కుటుంబ సభ్యుల చేతుల మీదుగా నిర్వహించారు, వారికి ఆలయ నిర్వాహకులు వల్లంకొండు వెంకటరమణ మరియు కమిటీ సభ్యులు స్వామివారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలను అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో గాండ్ల విజిత కుమారి, మాదాపూర్ రమణ పలువురు భక్తులు కమిటీ సభ్యులు పాల్గొన్నారు

# ప్రజా సంక్షేమ అభివృద్ధి లక్ష్యంగా తెదేపా ప్రభుత్వం పనిచేస్తుంది.

**పోడూరు, అక్టోబర్ 16,ప్రజాజ్యోతి న్యూస్(రిపోర్టర్ కేకే ఆర్ వెంకట్ ).** సంక్షేమ అభివృద్ధి పథకాలను అందించడంలో కుల,మత, ప్రాంత, పార్టీల భేదాలు లేకుండా అర్హులందరికీ అందించటమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని అని మాజీ మంత్రి, ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ అన్నారు. పశ్చిమగోదావరి జిల్లా పోడూరు మండలంలో పల్లె పల్లెకు పితాని కార్యక్రమంలో భాగంగా గురువారం పోడూరు మండలం మినిమించిలిపాడు జగన్నాధపురం లో నిర్వహించిన బహిరంగ సభలో అధికారులతో కలసి ఆయన ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. నాయకులు, గ్రామస్తులు ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ దృష్టికి తీసుకువచ్చిన సమస్యలపై ఆయన మాట్లాడారు. తొలిత టిడిపి సీనియర్ నాయకులు మాజీ సర్పంచి కొండేటి చల్లారావు మృతి పట్ల రెండు నిమిషాలు మౌనం పాటించారు.ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కొండేటి చల్లారావు ఉన్నత విలువలు కలిగిన పేద కుటుంబం నుంచి వచ్చిన టిడిపి సీనియర్ నాయకుడని, నేటి నాయకులకు ఆయన ఆదర్శం అని కొనియాడారు. ప్రజల అండదండలతో అధికారం చేపట్టిన కూటమి ప్రభుత్వం ఏడాది దాటిన క్రమంలో సంక్షేమం అభివృద్ధి పథకాలు నేరుగా ప్రజలకు అందుతున్నాయా అని ప్రజా వేదిక ద్వారా తెలుసుకునేందుకే గ్రామంలో ప్రజల ముందుకు వచ్చానని అన్నారు. డీఎస్సీ ద్వారా ఉద్యోగాలను



భర్తీ చేయడం ద్వారా యువతకు ఉద్యోగ అవకాశాలు, పూర్తిస్థాయిలో ఉపాధ్యాయులను ద్వారా విద్యాభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలియజేశారు. ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత గ్యాస్, రైతులకు అన్నదాత సుఖీభవ పథకం, ఆటో సోదరులకు ఏడాదికి రూ. పదిహేను వేలు, పింఛన్ రెట్టింపు వంటి సంక్షేమ పథకాలు రాష్ట్రం ఆర్థిక లోటు ఉన్నప్పటికీ ఎన్నికల సూపర్ సిక్స్ హామీలను అమలు చేస్తున్నామనడానికి ధైర్యంగా ఉందన్నారు. గ్రామంలో అల్ప విద్యుత్తు సమస్యను పరిష్కరించాలని ఇప్పటికే నియోజకవర్గంలో 75కు పైగా ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు చేశామన్నారు. హిందూ స్మశాన వాటిక ఇబ్బంది పడుతున్నామని టిడిపి సీనియర్ నాయకులు దశిక



రామ్మోహన్రావు రూ.ఐదు లక్షలు అందించడం పట్ల ఆయనను ఎమ్మెల్యే అభినందించారు. జగన్నాధపురం లో వెంటనే నిర్మాణం చేపట్టాలన్న ప్రజలు నాయకుల విన్నపాన్ని స్పందించి తగిన చర్యలు చేపడతామన్నారు. వీధి దీపాలు, తాగునీరు, కుక్కలు సమస్యలను పంచాయతీ సర్పంచి కార్యదర్శి అధికారులతో సమన్వయంతో పరిష్కరించాలన్నారు. అంగన్వాడి అసంపూర్తి భవనాలకు గత ప్రభుత్వంలో పట్టించుకున్నదే లేదన్నారు. ఎస్సీ సబ్ ప్లాన్ నిధుల ద్వారా మినిమించిలిపాడు, జగన్నాధపురం గ్రామాలకి రూ 20 లక్షల చొప్పున నిధులు మంజూరు చేశామన్నారు.ఈ కార్యక్రమం లో కూటమి నాయకులు , వివిధ శాఖ అధికారులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మూల గంగమ్మ తల్లినీ దర్శించుకున్న రాష్ట్ర పాలఏకరి చైర్మన్ కందూరి నాగేశ్వర నాయుడు



**రాయచోటి అక్టోబర్ 16 (ప్రజా జ్యోతి అన్నమయ్య జిల్లా బ్యూరో)** గురువారం రోజున మాధవరం గ్రామం పర్యటనలో భాగంగా గ్రామానికి విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పాలఎకిరి చైర్మన్ కందూరి నాగేశ్వర నాయుడు గారికి స్వాగతం పలికి,మూల గంగమ్మ తల్లి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వచించిన కసినేని వీరమల్లు నాయుడు కసినేని మహేంద్ర నాయుడు ఈ కార్యక్రమంలో కలకడ సర్పంచ్ విశ్వనాథ నాయుడు, ముడి మనోహర్ నాయుడు, పేయల జై శేఖర్ నాయుడు, పేయల జయ ,కసినేని నాగేందర్ నాయుడు,వేణు గోపాల్ నాయుడు, ముడి శ్రీనివాసులు నాయుడు, ముడి రఘుపతి నాయుడు, ముడి రామజులు నాయుడు, పాల్గొన్నారు.

# నేటి యువత ముక్కే హారికను స్ఫూర్తిగా తీసుకోవాలి

: ఆచంట ఎమ్మెల్యే పితాని

ముక్కే హారిక అందరికీ ఆదర్శం

ముక్కే హారికను అభినందించిన ఆచంట ఎమ్మెల్యే పితాని

**ప్రజాజ్యోతి (స్టాఫ్ రిపోర్టర్) న్యూస్ , పోడూరు, అక్టోబర్ – 16** : నేటి యువత ముక్కే హారికను స్ఫూర్తిగా తీసుకోవాలని, సమాజానికి యువత ఆదర్శంగా నిలవాలని, నేటి పౌరులు దేశ భవిష్యత్తుకు దిక్సూచి అని మాజీ మంత్రి, పొలిట్ బ్యూరో సభ్యుడు, ఏపీ శాసనసభ హక్కుల పరిరక్షణ కమిటీ చైర్మన్, ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ అన్నారు. పోడూరు మండలం మినిమించిలిపాడులో నిర్వహించిన పల్లి పల్లెకు పితాని కార్యక్రమానికి హాజరైన ఆయన ముక్కే హారికను ప్రతిభ పట్ల ఆయన అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచంలోనే భారతదేశం అత్యధిక యువతను కలిగిన దేశమని, చెడు నడత పోకుండా, దురాలవాట్లకు లోను కాకుండా చిరంజీవి ముక్కే హారికను స్ఫూర్తిగా తీసుకుని మీకు నచ్చిన అంశం (వృత్తి) ప్రావీణ్యత సాధించాలని కోరారు. ముక్కే హారిక తల్లిదండ్రులైన ముక్కే ఏసుబాబు దంపతులకు, బంధువులకు, గ్రామానికి, మండలానికి, జిల్లాకు పేరు తీసుకురావడం అభినందనీయమని కొనియాడారు. హారిక తల్లిదండ్రులను ప్రశంసించారు. హారికాకు సాలువాను కప్పి జ్ఞాపిక అందజేసి చిరంజీవిని ఆయన ఆశీర్వదించారు.చిన్నయ సూరి బాలవ్యాకరణంలోని 465 సూత్రాలను ఏకకంఠంతో అప్పగించిన ఏకైక బాలికగా చి. ముక్కే హారిక ఉభయ తెలుగు రాష్ట్రాలలో గురుసహస్రావధాని డా. కడిమిళ్ల వర ప్రసాద్ గారి ఆధ్వర్యంలో పెనుగొండ ఎస్వీకేపీ కళాశాలలో తెలుగుపండితుల సభలో హారిక రికార్డు నెలకొల్పింది. ఈ నెలలోనే హారిక పేరాల పురస్కారం రూ.30,000 నగదు గెలుచుకొంది. ఏలూరు శ్రీశ్రీ కళావేదిక ప్రతిభా పురస్కారం



కైవసం చేసుకుంది. ఈ బాలికతో పాటు మరొక 6 గురు సహ విద్యార్థులు కూడా సుమారుగా అదే స్థాయిలో నైపుణ్యం సాధించారు. వారికి కూడా ప్రత్యేక అభినందన జ్ఞాపికలు అందజేశారు. శిక్షణ ఇచ్చిన ఉపాధ్యాయులు చల్లా అన్నపూర్ణేశ్వరరావు ప్రస్తుతం మినిమించిలిపాడు ప్రధానోపాధ్యాయులు పనిచేస్తున్న ఆయనను ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ ప్రశంసించారు.

## వాణిజ్య పన్నుల శాఖ ఆధ్వర్యంలో సూపర్ జిఎస్టి - సూపర్ సేవింగ్స్ పై జరిగిన అవగాహన


**ర్యాలీని ప్రారంభించిన జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్, టీడీపీ నియోజకవర్గ నాయకుడు డా.మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి**

**రాయచోటి అక్టోబర్ 16 (ప్రజా జ్యోతి అన్నమయ్య జిల్లా బ్యూరో)** అన్నమయ్య జిల్లా రాయచోటి జిల్లా కేంద్రంలో గురువారం వాణిజ్య పన్నుల శాఖ ఆధ్వర్యంలో సూపర్ జిఎస్టి సూపర్ సేవింగ్స్ అవగాహన కార్యక్రమంలో భాగంగా శివాలయం సెంటర్ నుండి నేతాజీ సర్కిల్ వరకు సాగిన ర్యాలీని ప్రారంభించిన జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్, రాయచోటి నియోజకవర్గ టిడిపి నాయకులు డాక్టర్ మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి ర్యాలీ అనంతరం జూనియర్ కాలేజ్ గ్రౌండ్ నందు జరిగిన సమావేశంలో పాల్గొని సూపర్ జిఎస్టి సూపర్ సేవింగ్స్ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రసంగించిన రాయచోటి టిడిపి నియోజకవర్గ నాయకులు డాక్టర్ మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి




# భూ సమస్యను పరిష్కరించిన పాల ఎకిరి కుల పెద్దలు

**రాయచోటి అక్టోబర్ 16 (ప్రజా జ్యోతి అన్నమయ్య జిల్లా బ్యూరో)** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రవాణా మరియు క్రీడ శాఖ మంత్రివర్యులు మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి గారి సూచన మేరకు మేరకు మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పాల ఏకరి చైర్మన్ కందురి నాగేశ్వర నాయుడుఆధ్వర్యంలో భూ సమస్యను పరిష్కరించిన పాల ఎకిరి కుల పెద్దలు బుధవారం రోజున మాధవరం గ్రామం, మద్యం వాండ్లపల్లి లో పేయల మనోహర్ మరియు మధ్య కుమార్ లకు గత కొన్ని సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న భూ సమస్యను పరిష్కరించడం జరిగినది. గత 10 రోజుల ముందు ఇరువర్గాల మధ్య మధ్య దాడి జరిగిన విషయం తెలుసుకున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మంత్రివర్యులు మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి గారు, సంఘటన స్థలానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పాల ఎకిరి చైర్మన్ కందూరి నాగేశ్వరరావు నాయుడు తొ కూడిన ఒక కమిటీని ఏర్పాటు చేసి సమస్యను పరిష్కరించవలసిందిగా ఆదేశించడం తో వారు మాజీ సర్పంచ్ పేయాల రెడ్డయ్య నాయుడు, మాజీ సర్పంచ్ భద్రప్ప నాయుడు, నగిరి ప్రభాకర్ నాయుడు, సర్పంచ్ కలకడ విశ్వనాథ నాయుడు, తూముకుంట టిడిపి లీడర్ రామ్మోహన్ నాయుడు, పాలెం నాగయ్య నాయుడు, టిడిపి లీడర్ ముడి రఘుపతి రాయచోటి మండల కో కన్వీనర్ కసినేని మహేందర్ నాయుడు మరియు కుల పెద్దలతో కలిసి విచారించి ఇరు వర్గాలకు సద్ది చెప్పి సమస్యను పరిష్కరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో కసినేని వీరమల్లు నాయుడు, ముడి మనోహర్, మాజీ సర్పంచ్ పేయల రెడ్డయ్య నాయుడు, పేయాల జైశేఖర్ నాయుడు, పేయల జయ నాయుడు, ప్రభాకర్ నాయుడు, లక్ష్మీ నరసింహ నాయుడు,బూత్ ఇంచార్జీ మల్లికార్జున నాయుడు, ముడి శ్రీనివాసులు నాయుడు, కసినేని జ్యోతి నాయుడు,ఎర్రి



విశ్వనాథ్ నాయుడు,ఎర్రి మల్లేష్ నాయుడు, ఎర్రి మల్లయ్య నాయుడు,సాంబ నాయుడు, జగన్నాథ్ నాయుడు మరియు పాల ఎకిరి కుల పెద్దలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు సమస్య పరిష్కారం అవడంతో పాల ఏకరి కుల పెద్దలు లిమంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారికి మరియు రాష్ట్ర పాల ఎకిరి చైర్మన్ నాగేశ్వరరావు నాయుడు గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com